# చైతన్య రథం

ప్రత్యేక సంచిక

ఆదివారం 20 ఏప్రిల్ 2025




# చంద్రోదయం

20-4-1950

సామాన్య పల్లెలో అతి సామాన్య చంద్రుడు.
అక్షరాన్ని వెతుక్కుంటూ అప్పుడు...
అభివృద్ధిని కాంక్షిస్తూ ఇప్పుడు...
నిత్యాన్వేషిలా నిరంతరం జ్వలించే సూర్యుడు.
ప్రత్యర్థులను గెలిచినపుడు శిఖరంపైనా...
ప్రజలను గెలిచినపుడు స్థితప్రజ్ఞత కిందా..
ఏకకాలంలో పసుపు జెండాను భుజానమోసే జ్యోతిస్వరూపుడు..
తెలుగు రాజకీయానికి కొత్త నడక నేర్పిన చాణక్యుడు..
తెలుగు ప్రాభవానికి కొంగొత్త వెలుగిచ్చిన రాజనీతిజ్ఞుడు...
అభివృద్ధికి ట్రేడ్ మార్క్
సంక్షేమానికి అగ్మార్క్
నవ్యాంధ్ర పాలకుడు.. స్వర్ణాంధ్ర స్వాప్నికుడు
తెలుగునేల ఉన్నతిని కోరే రాజర్షి..
తెలుగు జాతిని ముందుకు నడిపే మహర్షి..
ప్రత్యర్థులకు సింహస్వప్నం..
పేదవాడి గుండెల్లో ప్రతిధ్వనించే శంఖారావం..

**నారా చంద్రబాబు నాయుడు**

నిత్యకృషీవలుడు.. నిరంతర చైతన్య శీలికి
హార్థిక జన్మదిన శుభాకాంక్షలు.
**శతమానం భవతి!**





చంద్రబాబు బహుముఖ ప్రజ్ఞాశాలి. తెలుగువారిని అగ్రస్థానంలో నిలపాలన్న తన సంకల్ప సాధన కోసం అకుంఠిత దీక్షతో, అవిశ్రాంత కృషితో, స్మార్ట్ పని విధానంతో, అడుగడుగునా మాఫియా వేసే నిందలు భరిస్తూ, అపాయాల్ని ఎదుర్కొంటూ తన జీవితాన్ని ప్రజలకు అంకితం చేశారు చంద్రన్న. సాధించిన విజయాలకన్నా ఆయనపై దుష్ప్రచారమే ఎక్కువగా జరిగింది. మాఫియాలు వారి అవలక్షణాల్ని చంద్రబాబుకు అంటగట్టి చెప్పిన అబద్ధమే వందసార్లు చెబుతూ వారి బురదను పూసే ప్రయత్నం చేశారు, చేస్తున్నారు.

# పేదల పెన్నిధి.. అభివృద్ధి ప్రదాత చంద్రన్న

చంద్రబాబు అంటే ఉమ్మడి ఏపీలోని 294 నియోజకవర్గాలలోని 30 లక్షలమందికి ఉద్యోగాలు, ఉపాధి కల్పించిన సైబరాబాద్‌తో పాటు ఇంకా అనేకం వున్నాయి. అయితే వాటిపై తగు ప్రచారం జరగలేదు. ఈరోజు రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వగలుగుతున్నామన్నా, కోతలులేని కరెంట్ సరఫరా చేయగలుగుతున్నామన్నా అందుకు కారణం చంద్రబాబు 15వేల మెగావాట్ల సామర్థ్యంగల విద్యుత్ ప్లాంట్లు స్థాపించడమే. ముచ్చుమర్రి, వెలుగొండ, గొండికోట, పట్టిసీమ, పురుషోత్తంపట్నం, పోలవరంతోపాటు నేడు రాష్ట్రంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులలో అధిక భాగం నిర్మించింది రైతు బాంధవుడు చంద్రబాబు. రహదారులు, గృహనిర్మాణాలకు పెట్టిన పేరు చంద్రన్న. విద్య, వైద్య రంగాలలో విశేష కృషి చేశారు. 1.8 లక్షల ఉపాధ్యాయ నియామకాలు చేశారు. 22 మెడికల్ కాలేజీలతోపాటు ఐఐటీ, ఐఐఎస్ఈఆర్, ఐఎస్‌బి, ఎన్‌ఐటి, ఐఐఎం, ఏఐఐఎంఎస్ లాంటి ప్రతిష్టాత్మక విద్యా సంస్థలు 20కి పైగా స్థాపించారు. నాడు, నేడు 10 లక్షల కోట్లకుపైగా పెట్టుబడులు ఆకర్షించి కియాలాంటి పరిశ్రమలు స్థాపించి లక్షలాది ఉద్యోగాలు కల్పించారు. సైబరాబాద్‌కు ధీటుగా ప్రజా రాజధాని అమరావతిని నిర్మిస్తూ 175 నియోజకవర్గాల యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు కఠోర కృషి చేస్తున్నారు. ప్రపంచంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా టెక్నాలజీని అందిపుచ్చుకొని అనేక పాలనా సంస్కరణలు చేసి ప్రజల వద్దకు పాలనను చేర్చారు. పంచాయతీలకు రాజ్యాంగంలోని 17 అంశాలకు సంబంధించిన విధులు, నిధులు బదిలీ చేశారు. స్థానిక సంస్థలకు కేంద్రం విడుదల చేసిన నిధుల్ని దారి మళ్లించకుండా బదిలీ చేసి నిజమైన వికేంద్రీకరణకు పట్టంగట్టారు. లోటు బడ్జెట్ ఉన్నా ఉద్యోగులు, పెన్షనర్లకు 43 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చారు. గత ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు రూ.1500 కోట్లను ఉద్యోగులకు చెల్లించారు. ఒక కోటి 30 లక్షల మందికి చంద్రన్న బీమా అందించారు. 2003లో ఆఫ్రో ఆసియా క్రీడలకు ఆతిథ్యమిచ్చి క్రీడాభివృద్ధికి కృషి చేశారు. నేడు ప్రతిభగల క్రీడాకారులకు ఉద్యోగాల్లో 3 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నారు.


పేదల్ని సొంత కాళ్ళపై నిలబెట్టే నిజమైన సంక్షేమాన్ని చంద్రన్న అందించారు. నిధులు దారి మళ్లించకుండా ఆ నిధులతో పెద్ద ఎత్తున స్వయం ఉపాధి కల్పించారు. బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేశారు. ఆదరణ పథకం ద్వారా వివిధ వృత్తులవారికి ఆధునిక పరికరాలు అందించారు. వందలాది రెసిడెన్షియల్ స్కూళ్లను స్థాపించారు. పారిశ్రామిక వ్యాపార రాయితీలు భారీగా ఇచ్చారు. ఇన్నోవా కార్లు ఇచ్చి డ్రైవర్లను ఓనర్లు చేశారు. అంబేద్కర్ విదేశీ విద్యకు రూ.10 లక్షల నుండి రూ.15 లక్షల వరకు ఇస్తున్నారు.


డ్రగ్స్, గంజాయిపై ఉక్కుపాదం మోపి యువశక్తి నిర్వీర్యం కాకుండా కాపాడుతున్నారు.

## పేదల పెన్నిధి చంద్రన్న

పేదల్ని సొంత కాళ్ళపై నిలబెట్టే నిజమైన సంక్షేమాన్ని చంద్రన్న అందించారు. నిధులు దారి మళ్లించకుండా ఆ నిధులతో పెద్ద ఎత్తున స్వయం ఉపాధి కల్పించారు. బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేశారు. ఆదరణ పథకం ద్వారా వివిధ వృత్తులవారికి ఆధునిక పరికరాలు అందించారు. వందలాది రెసిడెన్షియల్ స్కూళ్లను స్థాపించారు. పారిశ్రామిక వ్యాపార రాయితీలు భారీగా ఇచ్చారు. ఇన్నోవా కార్లు ఇచ్చి డ్రైవర్లను ఓనర్లు చేశారు. అంబేద్కర్ విదేశీ విద్యకు రూ.10 లక్షల నుండి రూ.15 లక్షల వరకు ఇస్తున్నారు. భూమి కొనుగోలు పథకం పెట్టి భూములు ఇచ్చారు. గృహ నిర్మాణాలలో 50శాతం ఎస్సీ, ఎస్టీలకు ఇస్తున్నారు. 2 నుండి 3 సెంట్లు ఇంటి పట్టా మంజూరు చేశారు. ఆదిమవాసులకు కాఫీ తోటల పెంపుదలకు వందల కోట్లు ఖర్చు చేశారు. అరకు కాఫీని పార్లమెంట్ స్థాయికి తీసుకెళ్లారు. ఉర్దూ యూనివర్సిటీని కర్నూలులో స్థాపించారు. ఇలా పేదల్ని సొంత కాళ్లపై నిలబెట్టే పథకాలు చంద్రన్న అమలు చేశారు. ఇలాంటి పథకాలను జగన్ రద్దు చేశారు. మొదటి ఏడాది జగన్ పింఛన్ రూ.250 మాత్రమే పెంచారు. చంద్రన్న ఒకే దఫా రూ.1,000 పెంచారు. ఒక్క పింఛన్లకే రూ 1.60 లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నారు. 204 అన్న క్యాంటీన్లు పెట్టి లక్షలాది పేదల ఆకలి తీరుస్తున్నారు. కోటిమందికి ఉచిత గ్యాస్ ఇస్తున్నారు. జులై నెలలోపు తల్లికి వందనం ద్వారా ఇద్దరు పిల్లలుంటే రూ.30వేలు ఇవ్వబోతున్నారు. ఇలా పేదలు సొంత కాళ్లపై నిలబడేలా పథకాల్ని ఇచ్చిన పేదల పెన్నిధి చంద్రన్న. ఇలాంటి పథకాల్ని రద్దుచేసి పేదల్ని బిచ్చగాళ్ళుగా చేసే మోసకారి పథకాలు పెట్టారు జగన్. రూ.10 ఇచ్చి రూ.100 కొట్టేశారు. 5 లక్షల ఎకరాల అసైన్మెంట్ భూములు జగన్ ముఠా కబ్జా చేసింది. లక్ష కోట్లు సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించి పేదలని సొంత కాళ్లపై నిలబడకుండా చేశాడు జగన్.

## సామాజిక న్యాయ సంస్కర్త చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమంతోపాటు సామాజిక న్యాయం చేయడంలో చంద్రబాబు.. ఆయనకు ఆయనే సాటి. డ్వాక్రా వ్యవస్థపై ప్రత్యేక శ్రద్ధపెట్టి అభివృద్ధి చేసి కోటిమంది మహిళలని సొంత కాళ్లపై నిలబెట్టారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్ 9శాతం నుండి 33శాతానికి పెంచారు. బీసీ రిజర్వేషన్లు 20శాతం నుండి 34 శాతానికి పెంచారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ వేసి, వారు సిఫారసు చేసిన 42 అంశాల అమలుకు 18 జీవోలు ఇచ్చారు. ఇందులో భాగంగా జీవో 110 ద్వారా ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసుల విచారణకు 22 మొబైల్, 23 స్పెషల్ కోర్టులను ఏర్పాటు చేశారు.

సమన్యాయం కోసం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం వర్గీకరణ అమలు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో భూములు కబ్జా కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ నియామకాల్లో సామాజిక న్యాయం పాటించారు. ఇలా ఎన్నో చేశారు ఆపద్బాంధవుడు చంద్రన్న. 2013లో ఉత్తరాఖండ్ వరదల్లో చిక్కుకున్న తెలుగు యాత్రికులను చంద్రన్న ప్రతిపక్ష నేతగా ఉన్నా వారిని ప్రత్యేక విమానాల్లో రాష్ట్రానికి తీసుకొచ్చారు. 2009లో కర్నూలులో తుంగభద్ర వరద బాధితులు 30వేల మందికి సాయం అందించారు. అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయి అందులో గల్లంతై ప్రాణాలు కోల్పోయిన వారికి లక్ష రూపాయల సహాయం అందించారు. హుద్ హుద్ తుఫాన్ సమయంలో తొమ్మిది రోజులు అక్కడే ఉండి చివరి బాధితుడి వరకు సాయం చేశారు. బుడమేరు వరద బాధితులని ఆదుకోవడానికి పది రోజులు అక్కడే ఉండి రెట్టింపు సాయం చేశారు. ఇలా ఎన్నో చేశారు. అందుకే ఆపద్బాంధవుడిగా ప్రజలు భావిస్తారు.




-గురజాల మాల్యాద్రి
ఛైర్మన్, నాలెడ్జ్ సెంటర్


## నిరాధార నిందలు మోపబడిన చంద్రన్న

వ్యవసాయం దండగ అన్నాడని చంద్రబాబుపై నిందలు మోపారు. చంద్రబాబు రైతు బిడ్డల్ని సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు చేశారు. వైయస్ పాలనలో 14,500 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. జగన్ పాలనలో 1,300 మంది ఆత్మహత్య చేసుకున్నారు. వైయస్ రైతు రుణమాఫీని వ్యతిరేకించారు. జగన్ రైతు రుణమాఫీ రద్దు చేశారు. చంద్రబాబు పాలనలో రైతు ఆత్మహత్యలు చాలావరకు తగ్గిపోయాయి. పింక్ డైమండ్ చంద్రబాబు ఇంట్లో ఉందని, వివేకానంద రెడ్డి హత్య నారాసుర రక్తచరిత్ర అని.. ఇలా ఎన్నో విధాలుగా నిందలు మోపారు. నిండు శాసనసభలో భువనమ్మ వ్యక్తిత్వహననం చేశారు. చివరకు అక్రమ కేసులతో 53 రోజులు జైల్లో పెట్టారు. జగన్‌ను 16 నెలలు జైల్లో పెడితే ఎవ్వరూ నిరసన తెలుపలేదు. చంద్రన్నను జైల్లో పెడితే 100కు పైగా దేశాల్లో 53 రోజులు నిరసనలు మిన్నుముట్టాయి. అబద్దాలతో, నిందలతో సూర్యకాంతిని ఆపలేరని రుజువైంది. చంద్రబాబుపై జరిగే దుష్ప్రచారాన్ని తిప్పకొట్టకపోతే ప్రజల ధన, మాన, ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ ఉండదు.









ఏపీ ప్రజలు 2024 ఎన్నికల్లో తేలికపాటి మార్పు కోసం ఓటు వేయలేదు. వారు ఎన్నుకున్నది సంపూర్ణ దిశామార్పు. గత ప్రభుత్వ ఐదేళ్ళ పాలనలో అధికంగా అవినీతి, సంక్షేమ నామక వస్త్రంలో ఓటు బ్యాంకు రాజకీయాలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీలను మభ్యపెట్టే ప్రచార పథకాలు ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి కారణమయ్యాయి. సంక్షేమ పథకాలన్నీ పరిమిత వర్గాలకు, పరిమిత కాలానికి మేళం కొట్టినట్లు అమలయ్యాయి. గ్రామాల అభివృద్ధి కేవలం హారతి ప్రమాణంలో మిగిలిపోయింది. నిరుద్యోగ యువతకు అవకాశాలు దొరకలేదు. రైతుల భవితకు భరోసా లేకపోయింది. ఈ పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీలతో ఏర్పడిన కూటమి, ప్రజల నమ్మకంతో అధికారాన్ని చేపట్టింది. వారి ప్రధాన లక్ష్యం, సంక్షేమాన్ని కేవలం ఓటు బ్యాంకుగా కాకుండా, సమగ్ర ప్రజా అభివృద్ధి సాధనంగా మలచడం. సంక్షేమ పథకాలు ఇప్పుడు ప్రజల హక్కుగా, జీవితాలను నిర్మించేవిగా మారుతున్నాయి.

# జ(గ)నవంచక పాలన నుంచి
# చంద్రన్న సంక్షేమ మార్గంవైపు..

ఏపీలో సామాజిక భద్రతా పించన్లను ప్రవేశపెట్టింది టీడీపీ ప్రభుత్వమే. ఎన్టీఆర్ హయాంలో నెలకు రూ.35 చొప్పున అందించగా తరువాత చంద్రబాబు సీఎం కాగానే దానిని రూ.75కు పెంచారు. 2004 ఎన్నికల ప్రచారంలో పెన్షన్లను రూ.200 చేస్తామని హామీ ఇచ్చిన వైఎస్ఆర్ అధికారంలోకి రాగానే.. రూ.25మాత్రమే పెంచారు. ఒకేదఫా చేస్తామని చెప్పలేదని దబాయిస్తూ.. ఏడాదికి రూ.25చొప్పున పెంచుతామని అప్పటి ఆర్థిక మంత్రి రోశయ్య వివరణ ఇచ్చుకున్నారు. 2014 జూన్ 8న చంద్రబాబు సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన రోజే పెన్షన్లను రూ.1,000కి పెంచారు. తరువాత రూ.2వేలు చేశారు. అంటే ఐదేళ్లలో 10రెట్లు పెంచిన ఘనత టీడీపీదే. జగన్మోహన్‌రెడ్డి పెన్షన్లను రూ.3000లకు పెంచుతానని ఎన్నికల ప్రచార సమయంలో, వైసీపీ మేనిఫెస్టోలో, పాదయాత్రలో ప్రకటించి అధికారంలోకి వచ్చాక కేవలం రూ.250 మాత్రమే పెంచి రూ.2000 నుంచి రూ.2250 చేశారు. ఫలితంగా పెన్షన్‌దారులు మొదటి సంవత్సరం నెలకు రూ.750 చొప్పున ఏడాదికి రూ.9000, రెండో ఏడాది రూ.500 చొప్పున రూ.6000, మూడో ఏడాది రూ.250 చొప్పున రూ.3000 మొత్తంగా రూ.18,000 నష్టం. ఎన్నికల సమయంలో రూ.3000లకు పెంచుతామని అప్పటి టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన హామీకి సవాలుగా తాము అధికారంలోకి వస్తే పెన్షన్లు పెంచుతామని హామీ ఇచ్చి.. అధికారంలోకి వచ్చాక తొలి సంతకంతోనే పెన్షన్‌దారుల ఆశలపై నీళ్లు చల్లారు. పెన్షన్ పేరుతో వృద్ధులను జగన్‌రెడ్డి వంచిస్తే సీఎం చంద్రబాబు మాత్రం పేదలను అక్కున చేర్చుకున్నారు. కూటమి పాలనలో 1నే వాలంటీర్లు లేకుండానే ఇంటింటికీ పెన్షన్లు అందడం చెంపపెట్టు అయ్యింది. రూ.2 వేలు ఉన్న సామాజిక పెన్షన్‌ను రూ.3 వేలుకు పెంచడానికి జగన్ రెడ్డికి ఐదేళ్లు పట్టింది. గత ప్రభుత్వం ఆనర్హులకు భారీగా పింఛన్లు ఇచ్చిందని, శాస్త్రీయంగా విచారణ చేసి ఇప్పటివరకు 14,967 మందిని మాత్రమే తొలగించారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తొలి ఏడాదిలోనే సిక్స్ స్టెప్ వ్యాలిడేషన్ పేరిట 10 లక్షల మంది ఆర్హుల పెన్షన్లు రాజకీయ కారణాలతో తొలగించారు. కానీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన మొదటి నెలనుంచే రూ.3 వేలు ఉన్న పెన్షన్‌ను రూ.4 వేలుకు పెంచడంతో పాటు, ఇచ్చిన హామీ మేరకు మొదటి నెలలో రూ.7 వేలును పెన్షనర్లకు అందించి సీఎం చంద్రబాబు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. సామాజిక పెన్షన్ రూ.4 వేలుతో పాటు దివ్యాంగులకు రూ.6 వేలు, దీర్ఘకాలిక కిడ్నీ, తల సేమియా వ్యాధి బాధితులకు రూ.10,000 చొప్పున పెన్షన్ అందిస్తున్నాం. 100 శాతం వైకల్యం ఉన్నవారికి రూ. 15,000 ఇవ్వడం దేశ చరిత్రలోనే రికార్డు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 65 లక్షలమంది పెన్షన్‌దారులు లబ్ధి పొందుతున్నారు. 2024 నవంబర్ నెల నుంచి ఒకేసారి మూడు నెలలకు సంబంధించిన పింఛన్‌ను తీసుకునేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. గత ప్రభుత్వానికి భిన్నంగా పేదలకు భరోసానిస్తూ వారి కన్నీళ్లను సీఎం చంద్రబాబు తుడుస్తున్నారు. నాడు అవ్వ, తాతలకు డబ్బులు ఇచ్చినట్లు ఇచ్చి పన్నుల రూపేణా వసూలు చేస్తే వారి కళ్ళల్లో బాధ తప్పించి మరేది కనపడేది కాదు. నేడు ప్రతీ నెల ఒకటో తారీఖు వస్తుందంటే చాలు అవ్వా తాతల కళ్లల్లో అవధులు లేని ఆనందం కనపడుతోంది. ఒకటో తారీఖున ఆదివారం వస్తే పెన్షన్ అందక పేద ప్రజలు ఎక్కడ ఇబ్బంది పడతారోనని తల్లడిల్లి ఒక రోజు ముందుగానే పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి నాంది పలికిన తొలి మానవతా నాయకుడు సీఎం చంద్రబాబు.

> కూటమి ప్రభుత్వం ఏర్పడిన మొదటి నెలనుంచే రూ.3 వేలు ఉన్న పెన్షన్‌ను రూ.4 వేలుకు పెంచడంతో పాటు, ఇచ్చిన హామీ మేరకు మొదటి నెలలో రూ.7 వేలును పెన్షనర్లకు అందించి సీఎం చంద్రబాబు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. సామాజిక పెన్షన్ రూ.4 వేలుతో పాటు దివ్యాంగులకు రూ.6 వేలు, దీర్ఘకాలిక కిడ్నీ, తల సేమియా వ్యాధి బాధితులకు రూ.10,000 చొప్పున పెన్షన్ అందిస్తున్నాం. 100 శాతం వైకల్యం ఉన్నవారికి రూ. 15,000 ఇవ్వడం దేశ చరిత్రలోనే రికార్డు.

## దీపం 2 పథకం

పేద ప్రజలకు కొండంత అండగా, సంక్షేమ పథకాలకు ఆద్యుడిగా మాజీ సీఎం ఎన్టీఆర్ నిలిస్తే ఆయన బాటలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పయనిస్తూ ఏపీని పేదరికంలేని రాష్ట్రంగా నిలిపేందుకు అహర్నిశలూ శ్రమిస్తున్నారు. రాష్ట్ర ప్రగతికి అసలైన కొలమానం సంక్షేమ పథకాలే. సంక్షేమంతో పాటు అభివృద్ధిని కూడా సమపాళ్లలో అందించినప్పుడే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది. ప్రజలు సంతోషంగా ఉంటారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పరిపాలన సాగిస్తోంది. పార్టీ ఆవిర్భావం నుండి తెలుగుదేశం సంక్షేమానికి, మహిళా సాధికారతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ వస్తోంది. సూపర్ 6 హామీల అమలులో భాగంగా ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. తెలుగింటి ఆడబిడ్డల కళ్లలో ఆనందం చూడటమే ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యం. ఈ పథకంతో 1.55 కోట్ల మంది లబ్ధిదారులకు లబ్ధి చేకూరుతుంది. దీపం 2 పథకంగా వ్యవహరిస్తున్న ఈ ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకానికి తొలి ఏడాది రూ. 2684 కోట్లు మంజూరు చేసింది. ఇందుకు గాను తొలి విడతగా రూ.894 కోట్ల చెక్కును సీఎం చంద్రబాబు పెట్రోలియం సంస్థలకు అందజేశారు. ఈ పథకాన్ని శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నియోజకవర్గంలోని ఈదుపురంలో లాంఛనంగా ప్రారంభించారు. గ్యాస్ అందిన 48 గంటల్లోనే లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో సొమ్ము జమ చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కట్టెల పొయ్యితో తన తల్లి పడ్డ కష్టం మరే మహిళకు రాకూడదని ఉమ్మడి రాష్ట్రంలో సీఎం చంద్రబాబు 'దీపం' పథకం ప్రవేశ పెట్టారు. దీపం పథకం ద్వారా రాష్ట్రంలోని మహిళలకు 65 లక్షల గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేశారు. నేడు వంటింటిపై భారం తగ్గించడంలో ముందడుగుగా మూడు ఉచిత సిలిండర్లు ఇవ్వాలని సంకల్పించారు. పేదల జీవన ప్రమాణాలు పెంచడమే కాకుండా ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా నిలబెట్టాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది.

## ఏడాదికి రూ.2.684 కోట్లు

మొదటి సిలిండర్‌కు అయ్యే రూ.894 కోట్లు ఇంధన కంపెనీలకు కూటమి ప్రభుత్వం విడుదల చేసింది. 2024 నవంబర్ 1న శ్రీకాకుళం జిల్లాలో పథకాన్ని సీఎం చంద్రబాబు గారు ప్రారంభించారు. సచివాలయంలో జరిగిన సమావేశంలో హిందూస్థాన్, భారత్ పెట్రోలియం, ఇండియన్ అయిల్ కంపెనీల ప్రతినిధులకు సంబంధిత చెక్కును అందించారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా అమలు చేస్తున్న ఈ పథకం కింద నాలుగు నెలలకో సిలిండర్ చొప్పున ఏడాదికి 3 సిలిండర్లను ఉచితంగా అందించాలని నిర్ణయం తీసుకున్నారు. దీనికి రాయితీ రూపంలో ఏడాదికి రూ.2684 కోట్లు ఖర్చవుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. ఒక్కో సిలిండర్ ధర గరిష్టంగా రూ. 876 ఉండగా అందులో కేంద్ర రాయితీ రూ.25 వరకు లభిస్తోంది. మిగిలిన రూ.851ను సిలిండర్ అందిన 48 గంటల్లో రాష్ట్ర ప్రభుత్వమే ఇంధన సంస్థల ద్వారా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనుంది. అక్టోబర్ 29, 2024 నుంచి సిలిండర్ల బుకింగ్ ప్రారంభమైంది. మొదటి సిలిండర్‌కు రాయితీ నిధుల కింద రూ. 894 కోట్లు విడుదల చేశారు. మార్చి 31, 2025 నాటికి డెలివరీ చేసిన సిలిండర్లు 93,03,000 లక్షలు, ఖర్చు చేసింది : రూ.760 కోట్లు. కొత్తగా 2 లక్షల కనెక్షన్లు అందించింది. మొదటి విడత దీపం-2 పథకం మార్చి 31 నాటికి ముగిసింది. రెండో విడత ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమయింది. లబ్ధిదారుల సంఖ్య కోటికి పెంచే విధంగా కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

## అన్న క్యాంటీన్లు

కూటమి ప్రభుత్వం రాకతో పేదల ఆకలి కష్టాలు తీరిపోయాయి. ఆకలితో అలమటించే నిరుపేదలకు గుప్పెడన్నాన్ని అందించే లక్ష్యంగా అన్న క్యాంటీన్లను మళ్లీ అందుబాటులోకి తీసుకువచ్చారు. రాష్ట్రంలో ఏ ఒక్కరూ ఆకలి బాధతో ఉండకూడదనే ఉద్దేశంతో 2018 జూన్ 11న తెలుగు జాతి గౌరవంగా "అన్న" అని పిలిచుకునే మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ పేరు




-డోలా బాలవీరాంజనేయ స్వామి
సాంఘిక సంక్షేమ మంత్రి


మీదుగా అన్న క్యాంటీన్లు ప్రారంభించారు. అప్పటి నుంచి పట్టణ ప్రాంతాల్లో 368 క్యాంటీన్లను ఏర్పాటు చేసి కేవలం రూ.5లకే పేదవాడి పొట్టను అన్న క్యాంటీన్లు నింపాయి. క్వాలిటీ, క్వాంటిటీ విషయంలో ఏమాత్రం రాజీ పడకుండా అక్షయపాత్ర సంస్థతో ఒప్పందం చేసుకొని ప్రజలకు నాణ్యమైన భోజనం అందించారు. 4.31 కోట్లు మంది పేదల ఆకలిని తీర్చిన అన్న క్యాంటీన్ దేశంలో కొత్త ఒరవడి సృష్టించింది. రోజుకు 3 లక్షల మంది ఆకలిని అన్న క్యాంటీన్లు తీర్చాయి. కానీ పేదవాడు కడుపునిండా భోజనం చేస్తే చూడలేని గత దగా ప్రభుత్వం అన్న క్యాంటీన్లను మూసివేసి పేదవాడి పొట్ట కొట్టింది. అన్న క్యాంటీన్ల ఏర్పాటు, నిర్వహణలో అవినీతి ఉందంటూ రోత పత్రికలో తప్పుడు ప్రచారాలు చేశారు. రాబడి లేని వ్యవస్థను నిర్వహించాల్సిన అవసరం ఏముందంటూ మాజీ మంత్రి బొత్స సైతం వ్యాఖ్యానించారు. పక్క రాష్ట్రాలైన తమిళనాడు, తెలంగాణాలో ప్రభుత్వాలు మారినా గత ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన క్యాంటీన్లను, పేర్లు కూడా మార్చకుండా కొనసాగించాయి.

2019 తర్వాత సొంత ఖర్చులతో టీడీపీ నాయకులు అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసి పేదవాడికి అన్నం పెడుతున్నా నోటికాడ కూడును కూడా గత పాలకులు లాక్కున్నారు. టీడీపీ నాయకులు ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లను కూల్చివేశారు. అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభిస్తామని ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్ పునరుద్ధరణ ఫైలుపై సంతకం చేశారు. తొలివిడతలో భాగంగా 2024 ఆగస్టు 15 నాడు 100 అన్న క్యాంటీన్లు ప్రారంభించారు. సెప్టెంబర్ 19 నాటికి మరో 75 అన్న క్యాంటీన్లను అందుబాటులోకి తీసుకువచ్చారు. 2025 జనవరి నాటికి అవి కాస్త 204కు చేరుకున్నాయి. ఈ అన్న క్యాంటీన్లకు హరేకృష్ణ ఫౌండేషన్ సంస్థ, అక్షయపాత్ర ఫౌండేషన్ సంస్థలు అల్పాహారం, భోజనాన్ని సరఫరా చేస్తుంది. రూ.5లకే రుచికరమైన భోజనం అందించే విధంగా ఈ రెండు సంస్థతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. అక్షయ పాత్ర అంటే తరగని పాత్ర... కోవిడ్, వరదలు, పుష్కారాల సమయం "అక్షయపాత్ర" వారు అందించిన సేవలు మరువలేనివి. రాష్ట్రం మొత్తం మీద 204 అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి పేదవాడి కడుపు నింపుతున్నాయి.





ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాల ముఖ్య లక్ష్యం ప్రజల సంక్షేమమే. ఆరోగ్యం అన్నది ఆ సంక్షేమానికి మూలాధారం. ఆరోగ్యవంతమైన సమాజమే అభివృద్ధికి బలమైన పునాది. ఈ విషయాన్ని పూర్తిగా అర్థం చేసుకున్న నేత మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు. తన పాలనలో ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరచేందుకు దశలవారీగా అనేక సంస్కరణలు తీసుకువచ్చారు. 75 ఏళ్ళ వయస్సులో ఆయన అంత ఆరోగ్యంగా ఉండడమే కాకుండా ప్రజలను ఉప్పు, నూనె, చక్కెరలు ఎంత మోతాదులో వాడాలో పవర్ పాయింట్ ప్రెజంటేషనలిస్తున్నారంటే ఆరోగ్యం పట్ల ఆయనకున్న అవగాహన సామాన్యమైనది కాదు. అందుకే విజన్ 2047 అంటూ ఆరోగ్యాంధ్రప్రదేశ్ ని కాంక్షించారు. చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం "ప్రజలందరికీ ఆరోగ్యం" లక్ష్యంగా ముందుకు సాగుతోంది.

# ప్రజారోగ్యానికి బాబు రక్ష

రోగం వచ్చాక ఇబ్బందులుపడేకన్నా రాకముందే నివారణ చర్యలు తీసుకోవడం ముఖ్యమన్న వైద్యరంగంలోని మూలసూత్రంతో ఆదినుంచి టీడీపీ ప్రభుత్వం పనిచేస్తుంది. పేదల ఆరోగ్య పరిస్థితి మెరుగుపరిచేందుకు చంద్రబాబు 33 స్కీమ్స్ అమలు చేశారు. 2014లో టీడీపీ అధికారంలోకి వచ్చేనాటికి ఏపీలో ఆరోగ్యం కోసం ఒక వ్యక్తి సగటున చేసే ఖర్చు 5,000 వేలు కాగా చంద్రబాబు తీసుకున్న చర్యల ద్వారా దాన్ని 2019 నాటికి రూ. 950కి తగ్గించారు. ఎన్టీఆర్ వైద్య సేవా పథకం ద్వారా రాష్ట్రంలో కోటీ 30 లక్షల పేద కుటుంబాలకు వైద్యం అందించారు. ప్రపంచ బ్యాంకు ఆర్థిక సాయంతో రూ.3127.3 కోట్లతో క్షేత్రస్థాయిలోనే రోగుల అవసరాలను తీర్చేలా ఉప ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో బిడ్డలను ప్రసవించే తల్లులు మరియు బిడ్డల ఆరోగ్య సంరక్షణలో భాగంగా ఎన్టీఆర్ బేబీ కిట్స్, బసవతారకం మదర్ కిట్స్ పథకానికి శ్రీకారం చుట్టారు. ముఖ్యమంత్రి ఆరోగ్య సురక్ష కింద రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల్లోని 15 కార్పొరేషన్లు, 39 మున్సిపాలిటీల్లో 222 ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలు ప్రారంభించారు. శ్రీకాకుళం జిల్లా ఉద్దానం ప్రాంతం, ప్రకాశం జిల్లా కనిగిరి ప్రాంతాల్లో కిడ్నీ వ్యాధులతో సతమతమవుతున్న పేషెంట్లకు అండగా నిలిచి వారికి నెలకు రూ.2,500 పెన్షన్ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 33 డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. జిల్లాకో మెడికల్ కాలేజ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది చంద్రబాబే. ప్రభుత్వ, ప్రైవేటు కలిపి 22 మెడికల్ కాలేజీలతో పాటు కేంద్రంతో మాట్లాడి మంగళగిరిలో ఎయిమ్స్, తిరుపతిలో బర్డ్ ఆస్పత్రి, టాటా క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ తెచ్చిన ఘనత మన చంద్రన్నదే.

దీనికి కొనసాగింపుగా నేడు రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్య విధానం (పీపీపీ)లో కనీసం 100నుంచి 300 పడకలతో మల్టీ స్పెషాలిటీ లేదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు ఏర్పాటుకు చంద్రబాబు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.

ఆసుపత్రి నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని రాయితీపై ఇవ్వనున్నారు. మారుమూల, వెనుకబడిన ప్రాంతాల్లో ఏర్పాటయ్యే ఆసుపత్రులకు ఎక్కువ రాయితీలు ఇవ్వనున్నారు. మంచి ఆహారపు అలవాట్లు, జీవనశైలి మార్పులు, వ్యాయామం ద్వారా చాలా వ్యాధుల్ని ముందే నివారించేలా హెల్త్ యాప్‌ల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించనున్నారు. ఆసుపత్రుల్లో రోజుల తరబడి గడపాల్సిన అవసరం లేకుండా ఆన్‌లైన్‌లోనే వైద్యుల సలహాలు, రియల్‌టైమ్‌లో పర్యవేక్షణ, ఆసుపత్రుల్లో మెరుగైన చికిత్స అందజేసేలా చంద్రబాబు ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేస్తుంది.

## ప్రతి వ్యాధికి ఒక్కో సలహాదారు, ప్రత్యేకాధికారి

ప్రజల్ని ప్రధానంగా వేధిస్తున్న 10 వ్యాధుల్లో ప్రతిదానికీ దేశ, విదేశాల్లో నిపుణులైన ప్రముఖుల్ని సలహాదారులుగా, ఆస్పత్రుల్లో పనిచేస్తున్న అత్యుత్తమ వైద్యుల్ని ఇన్‌ఛార్జిగా నియమించనున్నారు. ఇప్పటికే 'క్యాన్సర్ వ్యాధి నివారణకు నోరి దత్తాత్రేయుడిని సలహాదారుగా పెట్టినట్టే, ప్రతి వ్యాధికీ ఒకర్ని నియమించి వారి ఆధ్వర్యంలో కమిటీలు నియమించి ఆయా వ్యాధుల నివారణ, పర్యవేక్షణకు వారి వ్యూహాలను అనుసరిస్తారు. రాజధాని అమరావతిలో 200 ఎకరాల్లో గ్లోబల్ మెడిసిటీ నిర్మాణం ద్వారా రాష్ట్రాన్ని ఆరోగ్య పర్యాటక గమ్యంగా తీర్చిదిద్దాలన్నది చంద్రబాబు విజన్. ప్రపంచస్థాయి వైద్య సేవలు అందించే ఈ మెడిసిటీ ద్వారా రాష్ట్రానికి అంతర్జాతీయ గుర్తింపు లభించనుంది.

## రాష్ట్రమంతా డిజిటల్ హెల్త్ నెర్వ్ సెంటర్లు

పైలట్ ప్రాజెక్టుగా జూన్ 15న కుప్పం నియోజకవర్గంలో డిజిటల్ హెల్త్ నెర్వ్ సెంటర్ ప్రారంభిస్తున్నారు. రెండో దశలో ఆరు నెలల్లో చిత్తూరు జిల్లాలోని మొత్తం 31 మండలాల్లోనూ, 26 నెలల్లో మొత్తం 26 జిల్లాల్లోనూ ప్రాజెక్టు అందుబాటులోకి తేనున్నారు. ఈ ప్రాజెక్టులో ఆయుష్మాన్ భారత్ కింద ప్రజలందరికీ డిజిటల్ హెల్త్ కార్డులు రూపొందించి భవిష్యత్తులో వారు వైద్యం కోసం ఏ దేశంలో ఏ వైద్యుడి వద్దకు వెళ్లినా వారి మెడికల్ రికార్డంతా తేలిగ్గా పొందవచ్చు. 'బాల్యం నుంచి హెల్త్ కార్డులు రూపొందించి ప్రత్యేక యాప్ ద్వారా ప్రజలకు ఎప్పటికప్పుడు ఆరోగ్య సలహాలు అందజేస్తారు. స్పెషలిస్ట్ వైద్యుల సలహాలు అవసరమైనప్పుడు ఆన్‌లైన్‌లోను, ఆఫ్‌లైన్‌లోను అపాయింట్‌మెంట్‌లు ఏర్పాటు చేస్తారు. ఏఐ పరిజ్ఞానంతో సిబ్బందికి నిరంతరం శిక్షణ ఇస్తారు. మొబైల్ వాహనాల ద్వారా ఇంటి దగ్గరే 20-25 రకాల ఆరోగ్య పరీక్షలు చేసి, ఆ డేటాను క్లౌడ్‌కు అనుసంధానం చేస్తే వైద్యులు ఎప్పుడు కావాలన్నా ఆన్‌లైన్‌లో ఆ సమాచారం తీసుకోవచ్చు.ప్రజలకు అవసరమైన సమగ్ర వైద్య సలహాలు, సూచనలు ఇవ్వడంతో పాటు, మెరుగైన వైద్య సేవల్ని అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా టాటా ఎండీ, బిల్‌గేట్స్ ఫౌండేషన్ సంస్థల సహకారంతో మెరుగైన నమూనాను రూపొందించారు.

ఆరోగ్యానికి సరైన ఆహారమే కీలకం అన్న దృష్టితో, 'న్యూట్రిఫుల్' అనే మొబైల్ యాప్‌ను ప్రవేశపెట్టారు. ఈ యాప్ ద్వారా ప్రజల బరువు, వయస్సు, జీవనశైలికి అనుగుణంగా డైట్ ప్లాన్లు అందిస్తారు. ఇప్పటికే లక్షల మంది ఈ సేవను వినియోగించుకుంటున్నారు. స్టెమి కార్యక్రమం పునరుద్ధరించేందుకు సమగ్ర కార్యాచరణ రూపకల్పన, క్యాన్సర్ నివారణకు, ఇతర ప్రాణాంతక వ్యాధుల నుంచి కాపాడేందుకు చేపడుతున్న ఇంటింటి సర్వే, అంగన్వాడీ కేంద్రాల గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు మెరుగైన పౌష్టికాహారం అందించడం వంటివి ప్రజారోగ్యానికి చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను తెలియజేస్తోంది. గ్రామ స్థాయిలో సైతం గర్భిణీలకు ఇబ్బందులు రాకుండా టెలీ కన్సల్టేషన్ సేవలు ప్రారంభించారు. చంద్రబాబు గారి చొరవతో నేషనల్ హెల్త్ మిషన్ లో భాగంగా కేంద్రం నుంచి రూ.1,416.94 కోట్లు రాష్ట్రానికి రానున్నాయి. రాష్ట్రంలో 5 స్కిల్ సెంటర్లు, 9 క్యాన్సర్ కేర్ ఆసుపత్రులకు ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపింది. "గుండెకు భరోసా" పేరుతో గుండె జబ్బులు ఉన్న వారిని ఆదుకునేందుకు చంద్రబాబు గారి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రూ. 40,000 ఖరీదు చేసే %బవఅవష్వజూశ్రీఖంవ% ఇంజక్షన్ ని ఉచితంగా అందిస్తున్నారు. ఈ ఇంజక్షన్ ని ఉపయోగించుకొని ఇప్పటివరకు 2,000 మంది దాకా ప్రాణాపాయం నుండి బయటపడ్డారు..

## ఆరోగ్య భీమాతో ధీమా

2014-19 మధ్య చంద్రబాబు నాయుడు గారి హయాంలో ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా కోటి 30 లక్షల మందికి ఉచిత వైద్య సేవలు అందించి ఐదేళ్లలో రూ.5,330 కోట్ల వ్యయంతో 18 లక్షలమంది రోగులకు లబ్ధి చేకూర్చారు. గుండె, ఊపిరి తిత్తులు, మూత్ర పిండ మార్పిడిలాంటి క్లిష్టతరమైన ఆపరేషన్లను కూడా పథకంలో చేర్చడమే కాకుండా వినికిడి లోపమున్న చిన్నపిల్లలకు కాక్లియర్ ఇంప్లాంటేషన్‌కు రూ.6 లక్షలు అందించారు.

జగన్మోహన్ రెడ్డి నెట్‌వర్క్ ఆసుపత్రులకు బకాయిలు పెట్టిన రూ.2500 కోట్లలో రూ.1900 కోట్లను కూటమి ప్రభుత్వం చెల్లించింది. కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా మారుమూల ప్రాంతాలకు సైతం వైద్య సేవలు అందించబోతోంది. రాష్ట్రంలోని 5 కోట్లమంది ప్రజలకు హైబ్రిడ్ విధానంలో ఎటువంటి జాప్యం లేకుండా 25 లక్షల రూపాయల ఆరోగ్య సేవలందించే భీమా విధానానికి చంద్రబాబు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. జగన్ రెడ్డి కోమాలోకి నెట్టిన సీఎంఆర్ఎఫ్‌కు చంద్రబాబు తిరిగి ప్రాణం పోశారు. ప్రాణాపాయంలో అల్లాడుతున్న పేద రోగుల అవస్థలకు చలించిపోయిన ముఖ్యమంత్రి చంద్రబాబు కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటినుంచి ఇప్పటివరకు 7,523 మందికి లబ్ధి కలిగేలా రూ.124 కోట్లు సీఎంఆర్ఎఫ్ కింద నిధులు విడుదల చేశారు. అధికారంలోకి వస్తూనే గిరిజనులకు డోలీ అవస్థలు తప్పించేందుకు కంటైనర్ ఆస్పత్రుల ఏర్పాటు, గిరిజన గర్భిణీలకు సంరక్షణా వసతి గృహాలు, గిరిజనులకు పోషకాహారం కోసం ఫుడ్ బాస్కెట్ వంటి పథకాల పునరుద్ధరణకు చర్యలు చేపట్టింది. అలాగే వైసీపీ హయాంలో నిర్వీర్యమైన 108, 104 సర్వీసులను ఆపదలో ఉన్నవారిని ఆదుకునే దిశగా పునరుద్ధరించడం శుభపరిణామం. 104, 108 వాహనాలను ఒకే సర్వీస్ ప్రొవైడర్ కిందకు తెస్తూ రూ. 60 కోట్లతో 190 కొత్త 108 అంబులెన్సులను తేనున్నారు.

## స్వర్ణాంధ్ర విజన్ 2047 -ఆరోగ్య ఆంధ్రప్రదేశ్

స్వర్ణాంధ్ర విజన్ 2047 ద్వారా వైద్య సేవలను మెరుగుపరిచి ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధించే దిశగా చంద్రబాబు నాయుడుగారి ప్రభుత్వం భారీ లక్ష్యాలను పెట్టుకుంది. ఆయుష్ రంగంలో పరిశోధనలతో పాటు యోగా, ప్రకృతి వైద్యంపట్ల ప్రజల్లో అవగాహన మరింత పెంచుతూ ప్రస్తుతం




- అనగాని సత్యప్రసాద్
స్టాంప్స్ అండ్ రెవిన్యూ మంత్రి


ఉన్న వాటికి అదనంగా 2047 నాటికి మరో 120 ఆయుష్ మందిరాలు ఏర్పాటు చేయడం. రాష్ట్రంలో నమోదయ్యే మరణాల్లో 68శాతం వరకు జీవనశైలి వ్యాధులకు సంబంధించినవి కాగా వీటిని గణనీయంగా తగ్గించేందుకు 2029 నాటికి వైద్య కళాశాలలు, జిల్లా ఆసుపత్రుల్లో క్యాథ్‌ల్యాబ్స్, రేడియో థెరపీ కేంద్రాలను ఏర్పాటుచేయడం. ప్రస్తుతం 70.6 సంవత్సరాలుగా ఉన్న రాష్ట్ర ప్రజల ఆయు ప్రమాణ సగటును 2029 నాటికి 77ఏళ్లు, 2047 నాటికి 85 ఏళ్లకు తీసుకెళ్లాలనే లక్ష్యంగా పెట్టుకుంది. వృద్ధులకు ప్రతి ఏడాది ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, గుర్తించిన వ్యాధులకు ప్రాథమిక దశలోనే వైద్యం అందించడం. 2047 నాటికి అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం ఆరోగ్య రంగానికి బడ్జెట్ కేటాయింపులు, డే-కేర్ విధానంలో ప్రాంతీయ ఆసుపత్రుల్లో కార్డియాలజీ/ టెలిమెడిసిన్ యూనిట్ల ఏర్పాటు చేయడం. గర్భిణులు, పిల్లలు, కౌమారదశలో ఉన్న బాలికల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రత్యేకంగా ప్రచార కార్యక్రమాల నిర్వహణ. లైఫ్-స్టైల్ కోచ్‌లుగా సీహెచ్‌ఓలను తయారు చేయడం. జీవనశైలి వ్యాధుల నివారణ చర్యల్లో భాగంగా వైద్య సేవలు మరింత మెరుగుపరిచేందుకు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ)ల ఏర్పాటు చేయడం. రోడ్డు ప్రమాదాల ద్వారా ప్రాణాలు విడిచే వారి సంఖ్య తగ్గించేలా విశాఖ, గుంటూరు, కర్నూలు నగరాల్లో ప్రాంతీయ పారా మెడికల్ సైన్సెస్ ఇన్‌స్టిట్యూట్‌ల ఏర్పాటు చేయడం. జాతీయ, రాష్ట్ర రహదారుల దగ్గర్లోని పీహెచ్‌సీల్లో ట్రామా కేసులపై శిక్షణ పొందిన వారిని అందుబాటులో ఉంచటం. 2029 నాటికి పీహెచ్‌సీ, గ్రామీణ ఆరోగ్య కేంద్రాల్లో హెల్త్ కౌన్సెలర్లను నియంనించడం. టెలి-మెంటల్ హెల్త్ సర్వీసెస్ అభివృద్ధి చేయడం, వృద్ధుల (జిరియాట్రిక్ కేర్) ఆరోగ్య సంరక్షణ చర్యల మెరుగుకు చర్యలు. విశాఖలో సెంటర్ ఫర్ ఎక్సలెన్సీ ఫర్ జిరియాట్రిక్ మెడిసిన్ ఏర్పాటు. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల్లోని సికిల్‌సెల్, రక్తహీనత కేసుల గుర్తింపునకు ప్రత్యేక శిబిరాలు. వైద్య సేవల మెరుగుకు విశాఖలో రాష్ట్ర హెల్త్ సిస్టమ్స్ రిసోర్స్ సెంటర్ ఏర్పాటు. నైతిక విద్యలో భాగంగా 'ఫ్యామిలీ డే' కింద కార్యక్రమాల నిర్వహణ. రోగుల చికిత్స వివరాలతో 'డిజిటల్ హెల్త్ ప్రొఫైల్'. ప్రైవేట్, ప్రభుత్వ భాగస్వామ్యంతో డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సిస్టమ్ బలోపేతం వంటివి ఈ విజన్ లో ముఖ్య లక్ష్యాలుగా ఉన్నాయి. తన రాష్ట్ర ప్రజల ఆరోగ్యం పట్ల ఒక విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు తీసుకునే నిర్ణయాలు, భవిష్యత్ తరాలకు దిక్సూచిలా నిలుస్తాయనడంలో ఎటువంటి సందేహం లేదు.







అమరావతి.. రాష్ట్ర రాజధానే కాదు.. భావితరాలకు స్వర్ణ దేవాలయం! అమరావతి సిమెంట్ నిర్మాణం కాదు, ప్రతిష్టాత్మక నవ నగరాల సమ్మేళనం! అమరావతి పాలనా ప్రాంతమే కాదు, ఆంధ్రుల చరిత్రా సంస్కృతుల మేళవింపు! అమరావతి యంత్రాంగపు ఇలాకా కాదు, తెలుగువారి ఆత్మగౌరవ పోహళింపు! పాలన, న్యాయ, ఆర్థిక, విజ్ఞాన, సాంకేతిక, వైద్య, క్రీడలు, మీడియా, పర్యాటకం.. ఇలా నవ నగరాల సమ్మిళితమే -రాజధాని అమరావతి! సనాతన సంస్కృతి పునాధులమీద ఆధునికత వెల్లివిరిసేలా నిర్మిస్తోన్న ప్రపంచ అద్భుత మహానగరం! దేవతలు నడయాడిన పవిత్ర అమరావతి పుణ్యభూమిమీద ఆంధ్రుల ప్రతిష్టను శాశ్వతం చేసేందుకు రాజధాని నిర్మాణానికి అహరహం శ్రమిస్తున్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు. రాక్షసుల దిష్టితగిలి మహిమాన్విత నగరం ఐదేళ్ల క్రితం ఎక్కడ ఆగిందో.. అక్కడినుంచే నిర్మాణ పనులను పున:ప్రారంభించడానికి దేశ ప్రధాని నరేంద్ర మోదీ వస్తున్నారు.

## భావితరాలకు బంగారు గని

# మన అమరావతి!



### మళ్లీ.. మోదీ చేతుల మీదుగా...

రాజధాని అమరావతి నిర్మాణాల పునఃప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీ షెడ్యూల్ ఖరారైంది. మే 2న సాయంత్రం 4 గంటలకు రాజధాని పనులను ప్రారంభిస్తారు. ప్రధాని సభా కార్యక్రమ నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం.. సచివాలయం వెనక బహిరంగ ప్రదేశాన్ని ఎంపిక చేసింది. అక్కడినుంచే పనుల పునఃప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ప్రధాని ఆరంభిస్తారు. ఉమ్మడి గుంటూరు, కృష్ణా, ప్రకాశం, పశ్చిమ గోదావరి జిల్లాలనుంచి ప్రజలు హాజరయ్యేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. ప్రధాని పర్యటన ఏర్పాట్లకు మంత్రుల కమిటీ ఇప్పటికే ఏర్పాటైంది. భద్రతా ఏర్పాట్లను ఎస్పీజీ బృందం పర్యవేక్షిస్తోంది. మరోవైపు కార్యక్రమానికి 5 లక్షలమంది హాజరవుతారనే అంచనాతో ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్, పర్యటన నోడల్ అధికారి వీరపాండ్యన్ యంత్రాంగాన్ని ఆదేశించారు. ప్రజలు, ప్రముఖులు సభా ప్రాంగణానికి చేరుకునేలా 9 రహదారులను గుర్తించారు. ఆయా రహదారులపై ఎక్కడా వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా చర్యలు అధికారులు చర్యలు తీసుకుంటారు.

దేశంలో రాజధానిలేని ఏకైక రాష్ట్రం ఏపీని 5కోట్ల ఆంధ్రులకు నచ్చేలా, మెచ్చేలా అమరావతి నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు చర్యలు తీసుకున్నారు. రాష్ట్ర విభజన తర్వాత రాజధాని అవసరమని.. తెలుగు నేలన చారిత్రక ప్రదేశం.. శాతవాహనులు ఏలిన ప్రాంతం.. బౌద్ధం విలసిల్లిన నేల.. రాష్ట్రానికి నడిబొడ్డున కృష్ణా నది ఒడ్డున ఉన్న అమరావతిని ఎంపిక చేశారు. అన్ని విధాలుగా అనుకూలంగా ఉన్న అమరావతికి రోడ్డు, రైలు, ఆకాశ మార్గాలకు కనెక్టివిటీ ఉంది. రాజధాని అమరావతి (గుంటూరు జిల్లా) అటు 6 జిల్లాలు.. ఇటు 6 జిల్లాల మధ్యలో ఉంది. ఆరు ఎస్సీ నియోజకవర్గాల మధ్యనుంది. ఒకవైపు 84మంది ఎమ్మెల్యేలు, మరోవైపు 74 మంది ఎమ్మెల్యేలున్నారు. అటు 12మంది, ఇటు 12మంది ఎంపీలున్నారు. దూరం అటు 600 కిలోమీటర్లు, ఇటు 600 కిలోమీటర్లు. జనాభా ఒకవైపు 2.35 కోట్లు, ఇంకోవైపు 2.15 కోట్లు. అమరావతి కృష్ణా నది ఒడ్డునుంది. నీటికి కొరత లేదు. సమగ్రమైన ప్రణాళిక ఉంది. కాబట్టి కాలుష్యం ఉండదు.

### రాజధాని నిర్మాణంతో ఉద్యోగ, ఉపాధి కల్పన

రాజధాని నిర్మాణం పూర్తయితే 175 నియోజకవర్గాల యువతకు బంగారు భవిష్యత్ దొరుకుతుంది. అమరావతి నిర్మాణంతో 26 జిల్లాల అభివృద్ధికి అవసరమైన నిధులను సమకూర్చుకోవచ్చు. రాష్ట్ర యువతకు సొంత ప్రాంతాల్లోనే ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు దొరుకుతాయి. ఇంట్లోనుండే వర్క్ ఫ్రం హెూం చేస్తూనే నెలకు లక్షల రూపాయల జీతం సంపాదించే అవకాశాలు వస్తాయి. రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులు, కంపెనీలు, పరిశ్రమలు పెద్దఎత్తున వస్తాయి. దీంతో గ్రామీణప్రాంత యువత కూడా ఉద్యోగాలు చేసే పరిస్థితులు, తద్వారా ప్రజల తలసరి ఆదాయం పెరిగే పరిస్థితులు వస్తాయి. రాష్ట్రంలో యువత బాగుపడడం ఇష్టంలేని జగన్‌రెడ్డి అమరావతిపై అసత్య ప్రచారాలతో విరుచుకుపడుతున్నాడు. తాను ఒక్కడే బాగుపడాలనుకునే స్వార్ధపరుడు జగన్‌రెడ్డి. తన దోపిడీ విధానాలతో లక్షల కోట్ల ప్రజాధనాన్ని దోచుకున్న జగన్‌రెడ్డికి పేదవాళ్లు బాగుపడడం ఇష్టంలేక అమరావతిపై విష ప్రచారం చేస్తున్నాడు.

### అమరావతి స్వయం సమృద్ధి ప్రాజెక్టు

అమరావతి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దగా ఖర్చు పెట్టాల్సిన అవసరం లేదు. రాజధాని కోసం సేకరించిన భూమిలో రైతులకు ప్లాట్లు, ప్రభుత్వ భవనాలు, రోడ్లు, పార్కులకుపోను మిగిలిన భూమి అమ్మకం ద్వారా వచ్చిన సొమ్ముతోనే రాజధాని పూర్తయ్యేది. పదేళ్ల తరువాత సైబరాబాద్ వద్ద పెరిగినట్టు ఇక్కడ భూముల విలువ ఎకరం రూ.50 కోట్లకు పైగా పెరిగి ఉండేది. పెరిగిన భూముల విలువ ప్రకారం ప్రభుత్వం ఆధీనంలో ఉన్న భూమిని దశలవారీగా అమ్ముతూ రాజధాని నిర్మాణానికి చేసిన అప్పులను వడ్డీలతో సహా చెల్లించవచ్చు. మిగిలిన డబ్బుని 26 జిల్లాల అభివృద్ధికి వినియోగించుకోవచ్చు. అలాంటి గొప్ప రాజధానిపై వైసీపీ పేటీఎం బ్యాచ్‌తో పాటు పొరుగు రాష్ట్ర నాయకులు కూడా అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారు. రాజధాని నిర్మాణానికి రుణ సహాయం ఇవ్వడానికి వచ్చిన బ్యాంకులకు డబ్బులు ఇవ్వద్దని లేఖలు రాస్తూ ఇంకా దిగజారుతున్నారు. అమరావతి పూర్తయితే పెట్టుబడులన్నీ ఏపీ వచ్చి ఇతర రాష్ట్రాల పెట్టుబడులు గణనీయంగా పడిపోతాయనే భయంతో ఇలాంటి విషప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. అమరావతి నిర్మాణానికి పెట్టే ప్రతి రూపాయిని తిరిగి ప్రజలపై భారాలువేసి తిరిగి రాబడతారంటూ జగన్‌రెడ్డి అండ్ కో ప్రజలను భయ భ్రాంతులకు గురి చేస్తున్నారు.




- కొల్లు రవీంద్ర,
గనులు, భూగర్భవనరుల మంత్రి


### భూములిచ్చిన రైతులపై విషప్రయోగం

రాజధాని కోసం పోరాటం చేసిన రైతులపై కక్షపూరితంగా దాడులు, వేధింపులు, అక్రమ కేసులు బనాయించి జగన్మోహన్‌రెడ్డి తన రాక్షసత్వాన్ని ప్రదర్శించాడు. జగన్‌రెడ్డి పాలనలో పోలీసు అధికారులు ఓ ప్రైవేటు సైన్యంలా పేట్రేగిపోయారు. దళిత రైతులపై అక్రమ కేసులు పెట్టడమేకాకుండా దళితులపైనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు బనాయించి చేతులకు బేడీలువేసి జైళ్లకు తరలించి హింసించారంటే పోలీసులు ఎలాంటి పాత్ర పోషించారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇన్ని నిర్బంధాల్లో సైతం 1631 రోజులపాటు నిర్విరామంగా రాజధాని రైతులు పోరాటాలు చేశారు. సుదీర్ఘ పోరాటంలో 230కి పైగా రైతులు వేధింపులు తాళలేక ప్రాణాలొదిలారు. రైతుల ప్రాణత్యాగాలు ఓవైపు... రైతుల పోరాటాలు మరోవైపు... న్యాయస్థానాల జోక్యంతో రాజధాని అమరావతి చెక్కు చెదరకుండా నిలబడింది.

ప్రతిపక్ష హెూదాలో ఉన్నప్పుడు అమరావతిలో రాజధాని నిర్మించడానికి మద్దతు తెలిపి అధికారంలోకి వచ్చాక మూడు రాజధానులు పేరుతో ప్రజలను జగన్మోహన్‌రెడ్డి మోసం చేశాడు. ఆ వికృత క్రీడకు మూడు రాజధానుల అంశం అద్దం పడుతుంది. ఏపీలో మూడు రాజధానులంటూ ప్రచారంచేసి అసెంబ్లీలో అడ్డగోలు తీర్మానాలతో హడావుడి చేసి, శాసనమండలిలో మూడు రాజధానుల బిల్లులు పాస్ చేయలేదనే నెపంతో చైర్మన్ షరీఫ్‌పై దాడి చేశారు. అమరావతిని పూర్తిగా చంపేయాలనే దుష్ట ఆలోచనలతో జగన్‌రెడ్డి అండ్ కో చేయని ప్రయత్నం లేదు. కానీ రాజధాని రైతుల త్యాగాలు ఫలించాయి.. ప్రజా వ్యతిరేక పాలనతో జగన్‌రెడ్డి పాపాలు పండాయి. 2024 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు జగన్ రెడ్డిని ముఖంపై కొట్టినట్టు ఏకపక్షంగా తీర్పు ఇచ్చారు. జగన్‌రెడ్డిని చిత్తుచిత్తుగా ఓడించారు.

ప్రజారంజక ప్రభుత్వంగా చంద్రబాబు నేతృత్వంలో ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడడంతో నేడు రాష్ట్ర రాజధాని అమరావతి కొత్త చిగురులు తొడుగుతోంది. సైకో రెడ్డి పాలనలో అడవిలా మారిన అమరావతి నేడు అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా, పెట్టుబడిదారులకు స్వర్గధామంలా మారుతోంది. 2014-19 మధ్య అమరావతి నిర్మాణం పనులు ఎక్కడ ఆగాయో... తిరిగి అదే దశలో పనుల పునఃప్రారంభానికి సిద్ధమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు తన పరిపాలనా దక్షతతో ప్రపంచబ్యాంకు, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకులను ఒప్పించి తెచ్చిన నిధులతో అమరావతి పనులు రానున్న కాలంలో పరుగులు పెట్టబోతున్నాయి. దీనిలో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం అమరావతికి ఇప్పటివరకు రూ.47,288 కోట్ల పనులకు ఆమోదం తెలిపారు. దీంతో అమరావతి ప్రాంతం సరికొత్త రూపు సంతరించుకోనుందని స్పష్టమవుతోంది. రానున్న కాలంలో వైసీపీ రాక్షసులు నాశనం చేసిన అమరావతి ప్రాంతం 175 నియోజకవర్గాల యువతకు, రాష్ట్ర ప్రజలకు వరంకానుంది. అభివృద్ధి, సంక్షేమం, విజనరీ పాలకుల చేతుల్లో అధికారం ఉంటే పరిస్థితులు ఎలా ఉంటాయో అభివృద్ధి చెందిన ప్రస్తుత తెలంగాణ.. ముఖ్యంగా హైదరాబాద్-సైబరాబాద్ నగరాలు ఉదాహరణ అయితే... నేడు అమరావతి రెండో ఉదాహరణగా నిలబోతుంది. అందుకే రాష్ట్ర ప్రజలు దగాకోరులను ఇంటికే పరిమితం చేయాలి. అభివృద్ధి ప్రదాతలకు అధికారాన్ని ఇవ్వాలి.





రాష్ట్రాల అభివృద్ధికి, ప్రజల ఆర్థికాభివృద్ధికి రహదారుల నిర్మాణం కీలకం. ఆంధ్రప్రదేశ్‌లో రహదారుల అభివృద్ధి 2014 -2019 మధ్య కాలంలో సీఎంగా చంద్రబాబు గట్టి చర్యలు తీసున్నారు. అనేక కీలక ప్రాజెక్టులు ప్రారంభించారు. రహదారుల విస్తరణ, నూతన రహదారుల నిర్మాణానికి కేంద్రం నుంచి ఆమోదం పొందే విధంగా పనిచేశారు. వాటిని కేంద్రం చేత ఆమోదింపజేసుకున్నారు. రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణానికి కీలకమైన జాతీయ రహదారుల అభివృద్ధికి కోట్ల నిధులు కేటాయించి పనులు ప్రారంభించారు.

# ప్రగతి సూచికలు

# రాష్ట్ర రహదారులు

2019లో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి ప్రభుత్వం రహదారుల విస్తరణ, మరమ్మతులు, రహదారుల అభివృద్ధికి తీసుకున్న చర్యలు శూన్యం. రాష్ట్రంలో వేల కిలోమీటర్ల రహదారులు వర్షాలకు అధ్వాన్నంగా మారి ప్రజల ప్రాణాలు పోతున్నా పట్టించుకోలేదు. రహదారుల మరమ్మతులకు కనీసం నిధులు కేటాయించలేదు. వాటి నిర్వహణ బాధ్యతలను విస్మరించారు. ఫలితంగా ఐదేళ్ల పాలనాకాలంలో వేల రోడ్డు ప్రమాదాలు, వందల మంది ప్రాణాలను జగన్ రెడ్డి బలితీసుకున్నాడు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో అధ్వాన్నంగా ఉన్న రహదారుల మరమ్మతులకు నడుంబిగించింది. అనుకున్న విధంగానే పనులు పూర్తి చేసింది. నూతన జాతీయ రహదారులు కేంద్రం అంగీకరించేందుకు చంద్రబాబు తీవ్రంగా కృషి చేశారు.



### రహదారుల అభివృద్ధే ప్రధాన లక్ష్యం

అధికారంలోకి రాగానే గుంతలు ఏర్పడ్డ రోడ్లపై చంద్రబాబు ప్రభుత్వం దృష్టి సారించింది. యుద్ధ ప్రాతిపదికన సమీక్షలు నిర్వహించి నివేదికలు తెప్పించి తక్షణం చేయాల్సిన పనులపై ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనలు చేశారు. జూలైలో రహదారులపై నిర్వహించిన మొదటి సమావేశంలోనే రాష్ట్ర వ్యాప్త రోడ్ల మరమ్మతులకు సీఎం చంద్రబాబు నిధులు కేటాయించారు. సంక్రాంతి కల్లా గుంతల లేని రోడ్లు నిర్మించడమే లక్ష్యంగా "గుంతల రహిత రోడ్లు" అనే కొత్త కార్యక్రమానికి నవంబర్‌లో శ్రీకారం చుట్టారు. నవంబర్‌లో అనకాపల్లి జిల్లా వెన్నెలపాలెంలో రహదారుల గుంతలను సీఎం చంద్రబాబు పూడ్చి శ్రీకారం చుట్టారు. రూ.861 కోట్లు కేటాయించి 20,058 కిలోమీటర్ల రహదారులను బాగు చేశారు. గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన రూ.350 కోట్ల బిల్లులను కాంట్రాక్టర్లకు తక్షణమే చంద్రబాబు ప్రభుత్వం విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రహదారి పనులకు నిధులు ఇవ్వాలంటూ అసెంబ్లీలో సభ్యులు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే 225 పనులకు రూ.600 కోట్ల ఆర్ అండ్ బీ నిధులు విడుదల చేసింది. అలాగే పిఠాపురంలో ఆర్‌ఓబీ పనులకు రూ.59.70 కోట్లు కేటాయించారు.

### అధ్వాన్నమైన రహదారులతో ఐదేళ్ల నరకం

గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ హాయంలో రహదారుల్లో ప్రయాణం అంటేనే నరకంగా మారింది. సరైన రహదారులు లేక గుంతల్లో ప్రయాణాలు సాగిస్తూ రోడ్డు ప్రమాదాల్లో ఎంతో మంది ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. రహదారుల అభివృద్ధి పేరుతో కొండలు, గుట్టలు తవ్వుకొని వైసీపీ నేతలు సొమ్ము చేసుకున్నారు. జాతీయ రహదారులు మొదలు కొని పంచాయతీ రహదారుల వరకు కనీసం కంకర వేయించలేక ఐదేళ్లు జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. ఏ రహదారిలో వెళ్తే ఏ ప్రమాదం వస్తుందో అని భయం భయంగా ప్రజలు దినదిన గండం నూరేళ్ల ఆయుష్షుగా ప్రయాణాలు సాగించారు. ప్రధాన రహదారుల్లో గుంతల వల్ల ఆర్టీసీ బస్సులే మొరాయించి... టైర్లు ఊడిపోయి ప్రజల్లో గత ప్రభుత్వం నవ్వులపాలైంది. ఎన్నికల సమయానికి రూ.కోట్ల రూపాయల నిధులను జేబుల్లో వేసుకొని... తూ తూ మంత్రంగా పైపై పనులతో వైసీపీ ప్రభుత్వం మమ అనిపించింది.



-బీసీ జనార్దన్ రెడ్డి
రోడ్లు భవనాల మంత్రి

### రహదారుల రూపురేఖలు మార్చిన చంద్రబాబు

రాష్ట్రంలో మొత్తం 53 వేల కిలోమీటర్ల రోడ్లు ఉండగా... వాటిలో 8 వేల కిలోమీటర్లు జాతీయ రహదారులు ఉన్నాయి. 12,450 కిలోమీటర్లు రాష్ట్ర రహదారులు ఉండగా... జిల్లా రహదారులు చిన్నరోడ్లు కలిపి మరో 32,750 కిలోమీటర్లు ఉన్నాయి. రాష్ట్రంలో మొత్తంగా 30,274 కిలోమీటర్ల మేర రహదారులకు మరమ్మతులు చేయాలని చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయించింది. 2025-26 ఆర్థిక సంవత్సరం నుంచి 2029-30 ఐదేళ్లలో 40,178 కి.మీ రోడ్లకు రూ.43,173 కోట్ల వ్యయమవుతుందని ఇంజినీర్లు అంచనాలు రూపొందించారు. వచ్చే ఐదేళ్లు 21,743 రోడ్ల పునరుద్ధరణకు రూ.12,805 కోట్లు అంచనా వేశారు. ఉమ్మడి గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో 9,375 కి.మీ రోడ్లకు రూ.8,196 కోట్లు ఖర్చు చేయనున్నారు. 2,640 చోట్ల శిథిలమైన వంతెనలకు, కల్వర్టులకు రూ.5,460 కోట్లతో పనులు చేపట్టనున్నారు. జిల్లా రహదారుల్లో మట్టితో ఉన్నవాటిని తారు రోడ్డుగా, గ్రామాల పరిధిలో ఉండే తారు రోడ్లను సిమెంట్ రోడ్లుగా 958 కి.మీకు రూ.1,209 కోట్లు కేటాయించారు. అసలు రోడ్లు లేని చోట్ల కొత్తగా రహదారుల నిర్మాణానికి రూ.823 కోట్లు ఖర్చు చేయనున్నారు. ప్రమాదకర మలుపులు సరిచేయడం, స్పీడ్ బ్రేకర్లు, హెచ్చరికల బోర్డుల ఏర్పాటు, భద్రత పనులకు రూ.635 కోట్లు అంచనా వేశారు. ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండే 8 వేల కి.మీల రోడ్లను విస్తరించాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో రాష్ట్ర రహదారులు 2,500 కి.మీలు, జిల్లా రహదారులు 5,500 కి.మీలు వీటి విస్తరణకు రూ.14,045 కోట్లతో పనులు చేపట్టనుంది.

### పీపీపీ విధానంలో 16 నగరాల్లో రహదారుల అభివృద్ధి

అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం సరికొత్త ఆలోచనలతో అభివృద్ధి వైపు బాటలు వేస్తోంది. పీపీపీ పద్ధతిలో రోడ్లు అభివృద్ధి చేయాలని నిర్ణయం తీసుకుంది. 642.కి.మీ మేర సమగ్ర ప్రాజెక్టు నివేదికలు సిద్ధం చేశారు. పదేళ్ల వరకు రోడ్ల నిర్వహణ బాధ్యత గుత్తేదారులదే. 16 నగరపాలక సంస్థల్లో మొదటివిడతగా 642.90 కి.మీ రహదారుల అభివృద్ధికి సమగ్ర ప్రాజెక్టు నివేదికలు రూపొందిస్తున్నారు. మరికొన్ని రోజుల్లో ప్రభుత్వం ఆమెదం తెలిపి టెండర్లు పిలవనున్నారు. టెండర్లు దక్కించుకున్న గుత్తేదారులే పదేళ్ల పాటు రోడ్ల అభివృద్ధితో పాటు మర్మమతులు కూడా చేసి ఎక్కడా గోతులు లేకుండా చూడాలి. రోడ్లపై వచ్చే ఆదాయం గుత్తేదారులకే చెందుతుంది.

### రాష్ట్రంలో 14 జాతీయ రహదారులకు రూ.4,744 కోట్లతో ఆమోదం

చంద్రబాబు నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుంది. ఢిల్లీ చుట్టూ తిరగకుండానే పెండింగ్ ప్రాజెక్టులు, ఇతర అభివృద్ధి పనులకు కేంద్రం సహకారం అందిస్తోంది. అందులో భాగంగానే రాష్ట్రంలో 14 జాతీయ రహదారుల అభివృద్ధికి కేంద్రం రూ.4, 744 కోట్ల రూపాయలు మేరకు ఆమోదం తెలిపింది. రాష్ట్ర రోడ్ల అభివృద్ధికి ఎన్డీబీ ప్రాజెక్టులో రాష్ట్ర వాటా రూ.100 కోట్లకు అదనంగా మరో రూ.113.4 కోట్లు మొత్తం రూ.213.4 కోట్లు విడుదల చేశారు. రోడ్ల మరమ్మతులకు రూ.290.4 కోట్లు మంజూరు చేశారు.

### అమరావతి, హైదరాబాద్ మధ్య గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే

చంద్రబాబు సారథ్యంలో అమరావతి నుంచి హైదరాబాద్‌కు గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) తయారు చేయాలని కేంద్ర రోడ్లు, ఉపరితల రవాణా సత్వర చర్యలను ప్రారంభించాలని కేంద్ర హోంశాఖ ఆదేశించింది. చంద్రబాబు ఢిల్లీ పర్యటన ఫలితంగానే అనేక ప్రాజెక్టులకు కేంద్రం ఓకే చేసింది. అమరావతి - అనంతపురం ఎక్స్‌ప్రెస్ హైవేకు సంబంధించి వీలైనంత త్వరగా డీపీఆర్‌లు రూపొందించాలని, అనుమతులు ఇవ్వాలని ఏపీ కోరింది. అలాగే అమరావతి రింగ్ రోడ్డును ముందుగా అనుకున్న విధంగా 6 లైన్లలో 70 మీటర్ల వెడల్పుతో నిర్మించాలనే ప్రతిపాదనలో భాగంగా అలైన్‌మెంట్ పూర్తయింది. మరో నాలుగు నెలల్లో కేంద్ర కేబినెట్ ఆమోదం కోసం పంపుతామని కేంద్ర రోడ్లు, ఉపరితల రవాణా శాఖ అధికారులు తెలిపారు. హైదరాబాద్-శ్రీశైలం నాలుగు వరుసల ఎలివేటెడ్ కారిడార్ అలైన్‌మెంట్ పూర్తయింది. అది ఆమోద దశలో ఉందని కేంద్ర హోంశాఖ తెలిపింది. విజనరీ లీడర్ నాయకుడిగా ఉంటే కేంద్రం కూడా రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తుందనేది చంద్రన్న పాలనలో నిరూపితమైంది.

రాష్ట్రంలో మొత్తం 53 వేల కిలోమీటర్ల రోడ్లు ఉండగా... వాటిలో 8 వేల కిలోమీటర్లు జాతీయ రహదారులు ఉన్నాయి. 12,450 కిలోమీటర్లు రాష్ట్ర రహదారులు ఉండగా... జిల్లా రహదారులు చిన్నరోడ్లు కలిపి మరో 32,750 కిలోమీటర్లు ఉన్నాయి. రాష్ట్రంలో మొత్తంగా 30,274 కిలోమీటర్ల మేర రహదారులకు మరమ్మతులు చేయాలని చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయించింది. 2025-26 ఆర్థిక సంవత్సరం నుంచి 2029-30 ఐదేళ్లలో 40,178 కి.మీ రోడ్లకు రూ.43,173 కోట్లు వెచ్చించనున్నారు.



రాష్ట్రంలో దళితుల సంక్షేమమే లక్ష్యంగా తెలుగుదేశం ప్రభుత్వం పనిచేస్తే.. అన్ని విధాల మోసం చేయడమే లక్ష్యంగా వైసీపీ ప్రభుత్వం పనిచేసింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలకే పరిమితం కాకుండా.. బడుగుల అభ్యున్నతికి అవసరమైన అన్ని పథకాలనూ చంద్రబాబు అమలు చేశారు. అంబేద్కర్ కలలుగన్న సమసమాజ స్థాపనే ధ్యేయమని ఇచ్చిన మాటకు కట్టుబడి దళిత కులాలకు సమాన అవకాశాలు కల్పించారు. దళితులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, వారి అభివృద్ధికి మునుపెన్నడూ లేనివిధంగా 2014-19 కాలంలో చంద్రన్న విలక్షణ కార్యక్రమాలు అమలు చేశారు కూడా.

# దళిత బాంధవుడు చంద్రన్న

అంబేద్కర్ సిద్ధాంతాలు, ఆశయాలకనుగుణంగా అన్న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించి వెనుకబడిన వర్గాలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక స్వాతంత్ర్యం కల్పించారు. ఆ మహనీయుల ఆశయాలకనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుకు సాగుతున్నారు. నేను, నా దేశం ఈ రెండింటిలో నాకు నాదేశమే ముఖ్యం అని అంబేద్కర్ గారు అంటే...నేను, నా రాష్ట్రం ఈ రెండింటిలో నాకు రాష్ట్రమే ముఖ్యమంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాభివృద్ధి కోసం, తెలుగు జాతి అభ్యున్నతి కోసం రోజులో 18 గం.కార్మికుడిలా శ్రమిస్తున్నారు. పేదల విద్య, వైద్యం, ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయాలన్న సంకల్పంతో అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం 10 నెలల పాలనలోనే రాష్ట్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోంది.

గత 5 ఏళ్ల వైసీపీ పాలనలో సాంఘిక సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలు నిర్లక్ష్యానికి గురయ్యాయి. కానీ నేడు కూటమి పాలనలో సాంఘిక సంక్షేమ శాఖలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి సంక్షేమ వసతి, గృహాలు విద్యార్థుల బంగారు భవిష్యత్తే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య, బోజనం వసతి సౌకర్యాలు కల్పనకు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రూ.363 కోట్లు కేటాయించింది. రూ.143 కోట్లతో సంక్షేమ హాస్టళ్లు, వసతి గృహాలకు మరమ్మతులు జరుగుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులు రూ. 101 కోట్లతో నూతనంగా రాష్ట్రంలో 29 సంక్షేమ హాస్టళ్లు నిర్మాణం జరుగుతోంది. గురుకులాలు, వసతి గృహాల్లో అదనపు మరుగుదొడ్ల కోసం రూ. 58 కోట్లు స్వచ్ఛాంధ్ర

> గత 2014-19 టీడీపీ పాలన దళితులకు స్వర్ణయుగం. ఐదేళ్లలో గతంలో ఎన్నడూ లేని విధంగా దళితుల కోసం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలయ్యాయి. అంబేద్కర్ విదేశీ విద్యోన్నతి పథకంలో విదేశాల్లో విద్యనభ్యసించే 440మందికి రూ.10లక్షల చొప్పున రూ.44 కోట్ల ఆర్థిక సాయం అందింది. భూమి కొనుగోలు కార్యక్రమం కింద రూ.135 కోట్లతో 3000 ఎకరాలు కొనుగోలు చేసి... 1606 మంది మహిళలను యజమానులుగా మార్చిన ఘనతా తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కుతుంది.









కార్పోరేషన్ ద్వారా మంజూరయ్యాయి. విద్యార్థులకు స్వచ్ఛమైన, పరిశుభ్రమైన మినరల్ వాటర్ అందించేందుకు రూ. 3.18 కోట్లతో ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చర్యలు చేపట్టడం జరిగింది. అంబేద్కర్ స్ఫూర్తిని విద్యార్థుల్లో రగిలించేందుకు సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో ప్రభుత్వం అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటు చేస్తోంది. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ఉమ్మడి జిల్లాకొక ఆరోగ్య సంరక్షణాధికారిని నియమించటం జరిగింది. 10 నెలల కాలంలో అనారోగ్యానికి గురైన విద్యార్థుల్ని గుర్తించి వారికి ప్రత్యేకంగా కార్పోరేట్ వైద్యం అందించి 16 మంది ప్రాణాలు కాపాడాం. విద్యార్థులకు దురదృష్టవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగినా, అనారోగ్యం పాలైన వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించేందుకు సాంత్వన పథకాన్ని కూటమి ప్రభుత్వం తీసుకొచ్చింది.

## ఆత్మగౌరవ చర్యలు


అంబేద్కర్ స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయడానికి రూ.97.69 కోట్లతో ప్రజారాజధాని అమరావతిలో అంబేద్కర్ స్మృతివనం పేరిట 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించి కొంతమేరకు నిధులు కూడా విడుదల చేశారు. అదేవిధంగా రాజధానిలో జగ్జీవన్‌రామ్ స్మృతివనం ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. దానిని కూడా జగన్ రెడ్డి నిర్వీర్యం చేశాడు. టీడీపీ పాలనలో దళితులకు ప్రధాన గౌరవం దక్కేందుకు చంద్రబాబు కృషి చేశారు. కె.ఆర్. నారాయణన్ రాష్ట్రపతిగా, బాలయోగిని లోక్‌సభ స్పీకర్‌గా, కె. ప్రతిభాభారతిని శాసనసభ స్పీకర్‌గా, మహేంద్రనాథ్‌ని ఆర్థికశాఖ మంత్రి, కాకి మాధవరావుని ప్రభుత్వ ప్రధానకార్యదర్శిగా తెలుగుదేశం ప్రభుత్వాల్లోనే నియమించడమైంది. జస్టీస్ పున్నయ్య కమిషన్ 42 సిఫార్సులను యధాతథంగా ఆనాడు ఆమోదించిన దళిత బాంధవుడు చంద్రన్న. ఎస్‌సి, ఎస్‌టి అత్యాచారాల నిరోధానికి, కేసుల సత్వర పరిష్కారానికి చంద్రన్న ప్రభుత్వం 22 మొబైల్ కోర్టులు, 23 స్పెషల్ కోర్టులను మంజూరు చేసింది. తెలుగుదేశం లీడ్ చేసిన నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వ హయాంలోనే అంబేద్కర్‌కు భారతరత్న ఇచ్చి గౌరవించడం జరిగింది.

## 2014-19 టీడీపీ పాలన దళితులకు స్వర్ణయుగం

గత 2014-19 టీడీపీ పాలన దళితులకు స్వర్ణయుగం. 5 ఏళ్లలో గతంలో ఎన్నడూ లేని విధంగా దళితుల కోసం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశాం. అంబేద్కర్ విదేశీవిద్యోన్నతి పథకంలో విదేశాల్లో విద్యనభ్యసించే 440 మందికి రూ.10లక్షల చొప్పున రూ.44 కోట్ల ఆర్థిక సాయం అందించాం. భూమి కొనుగోలు కార్యక్రమం కింద రూ.135 కోట్లతో 3000 ఎకరాలు కొనుగోలు చేసి... 1606 మహిళలను యజమానులుగా మార్చాం. కానీ.. జగన్ రెడ్డి ఇళ్ల పట్టాల పేరుతో 5000 ఎకరాల అసైన్డ్ భూముల్ని లాక్కున్నారు. తెలుగుదేశం హయాంలో లిడ్ క్యాప్ కు 2500 ఎకరాల భూమిని కేటాయించి, ప్రత్యేక బడ్జెట్ తో చర్మకారులను ఆదుకుంటే.. జగన్ రెడ్డి.. లిడ్ క్యాప్ భూముల్ని కూడా లాక్కుని, బడ్జెట్ కేటాయించకుండా నిర్వీర్యం చేశారు. ఎస్సీలకు రుణ సదుపాయం, వ్యవసాయ భూముల కొనుగోలు, బోర్ వెల్స్, ట్యూబ్‌వెల్స్, సబ్ మెర్సిబుల్ పంపు సెట్లు, పైపులైన్లు, పాడి పశువులు, చిన్న నీటిపారుదల పథకాల విద్యుదీకరణ, నైపుణ్యాభివృద్ధి వంటి కార్యక్రమాలను చేపట్టి ఎస్సీలను ప్రోత్సహించాం. విద్యార్హతే కలిగి డ్రైవింగ్‌లో అనుభవం ఉన్నవారికి 2016-17లో 279, 2017-18లో 632, 2018-19లో 828 చొప్పున మూడేళ్లలో 1739 ఇన్నోవా వాహనాలను అందిండం జరిగింది. ఇదే సమయంలో 500 ట్రాక్టర్లు, 273 ప్యాసింజర్ వాహనాలు, 660 డ్రైనేజీ క్లీనింగ్ వాహన యూనిట్లు, 7500 పవర్ ఆటోలు, ట్రక్కులు అందించడం జరిగింది. స్వచ్ఛభారత్ కార్యక్రమాలకు వినియోగించేలా రూ.1.50 లక్షల విలువైన 5వేల ట్రక్కులు, 200 మందికి జేసీబీలు, 100 మందికి ప్రొక్లేయిన్‌లు, పౌర సరఫరాల శాఖలో సరుకుల తరలింపుకు వినియోగించేలా 175 వాహనాలను అందజేశాం. ఐదేళ్లలో దాదాపు 2.74 లక్షల మంది దళిత యువతకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలిప్పించి స్వయం ఉపాధికి మార్గాలు సుగమం చేశాం. డప్పు కళాకారులకు రూ.2000 పెన్షన్ ఇచ్చాం. వారికి ప్రత్యేకంగా రూ.60 కోట్ల బడ్జెట్ కేటాయించాం. చర్మ కార్మికులకు రూ.10,000 విలువైన పనిముట్లు, పెట్టుబడి సాయం కింద రూ.20,000 అందించాం. రూ.3,795 కోట్లతో 2,66,740 మంది ఎస్సీలకు జీవనోపాధి కల్పించాం. ఎస్సీ కాలనీలలో రూ.337 కోట్లతో ఆర్.ఓ ప్లాంట్లను ఏర్పాటు చేశాం. జగన్ రెడ్డి.. కేవలం ఎస్సీ కాలనీల్లో ఉండే వారికి ఇచ్చి.. ఉద్యోగ ఉపాధి కోసం పట్టణాలకు వచ్చిన వారికి, ఎస్సీ యేతర కాలనీల్లో ఉండే వారికి ఉచిత విద్యుత్ దూరం చేశారు. పెళ్లి కానుకల పథకం ద్వారా ఎస్సీ యువతులకు రూ.40వేల చొప్పున ఐదేళ్లలో 1888 మందికి సాయం అందించాం. దళిత క్రిస్టియన్లకు జరూసలెం యాత్రకు రూ.40వేలు, చర్చిల నిర్మాణానికి రూ.5లక్షలు అందించాం. ఎస్సీ కాలనీల్లో రూ.1388 కోట్లతో 5384 కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు నిర్మించాం. దళితుల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి తెలియజేయడానికి అమరావతిలో రూ.100 కోట్లతో 20 ఎకరాల్లో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం, 10వేల పుస్తకాలతో లైబ్రరీ, పార్కుతో కూడిన అంబేద్కర్ స్మృతి వనం ఏర్పాటుకు శ్రీకారం చుడితే జగన్ రెడ్డి.. అంబేద్కర్ స్మృతి వనాన్ని నిర్వీర్యం చేశారు.

బెస్ట్ అవైలబుల్స్ స్కూల్స్ ద్వారా ఐదేళ్లలో లక్ష మంది మంది ఎస్సీ విద్యార్థులకు నాణ్యమైన, కార్పొరేట్ విద్యను అందిస్తే అలాంటి మహోన్నతమైన పథకాన్ని జగన్ రెడ్డి రద్దు చేసి.. ఎస్సీలకు కార్పొరేట్ విద్యను దూరం చేశారు. తెలుగుదేశం హయాంలో 21,763 బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయడం జరిగింది. అంతేకాకుండా యస్సీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలుచేశాం. పరిశ్రమల స్థాపనకు భారీ రాయితీలతో పాటు కాంట్రాక్టు పనులలో 5 కోట్ల వరకు దళిత పారిశ్రామిక వేత్తలకు రాయితీలు ఇచ్చాం. ఉన్నత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందేందుకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలకు ఒక్కో విద్యార్థికి రూ.1.25 లక్షల వరకు వారు కోరుకున్న శిక్షణ కేంద్రంలో శిక్షణ ఇప్పించాం. ఎస్సీలను ఆర్థికంగా, రాజకీయంగా,

- (మిగతా 8వ పేజీలో)



గ్రామీణ అభివృద్ధి, పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేపట్టిన సంస్కరణలు, తీసుకున్న నిర్ణయాలు రాబోయే భవిష్యత్తు తరాలకు ఆదర్శవంతంగా నిలుస్తోంది. ఆయన నాయకత్వంలో, గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా పంచాయతీల స్వయం సమృద్ధి, స్వావలంబన దిశగా పయనిస్తున్నాయి. చంద్రబాబు వినూత్న విధానాలు, పారదర్శక పాలన, సాంకేతికత ఆధారిత సంస్కరణలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించాయి. గత ఐదేళ్ల పాలనలో గాడి తప్పిన పంచాయతీ వ్యవస్థను 11నెలల పాలనలో అభివృద్ధి వైపు నడిపించిన దార్శనికుడు చంద్రబాబు. ఒకే రోజు రాష్ట్ర వ్యాప్తంగా 13,326 గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించి వరల్డ్ రికార్డు సాధించిన ఘనత చంద్రబాబు నాయుడికే దక్కుతుంది.

# పల్లెలనుంచే ప్రగతి ప్రణాళికలు

పంచాయతీ రాజ్ వ్యవస్థకు అధికార వికేంద్రీకరణ ద్వారా బలం చేకూర్చారు. గ్రామ సభలు ప్రజాస్వామ్య బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేలా చంద్రబాబునాయుడు కృషి చేశారు. గ్రామ పంచాయతీలకు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునే అవకాశం కల్పించడం ద్వారా స్థానిక సమస్యలను స్వయంగా పంచాయతీ రాజ్ వ్యవస్థ ద్వారా పరిష్కరించేందుకు వీలు కల్పించారు. ఈ విధానం గ్రామీణ ప్రజలలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాక, అభివృద్ధి ప్రక్రియలో వారి భాగస్వామ్యాన్ని చేసింది.

### సాంకేతికత ఆధారిత పాలన

సాంకేతికతను గ్రామీణ పాలనలో సమగ్రంగా వినియోగించి. 'స్మార్ట్ విలేజ్-స్మార్ట్ వార్డ్' కార్యక్రమం ద్వారా గ్రామాలను డిజిటల్ యుగంలోకి తీసుకెళ్లే ప్రయత్నం చేసిన నాయకుడు చంద్రబాబు. ఈ కార్యక్రమం కింద, పంచాయతీలలో ఈ-గవర్నెన్స్ విధానాలను అమలు చేయడం, గ్రామీణ సేవలను ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తీసుకురావడం, పారదర్శకతను పెంపొందించడం వంటి చర్యలు చేపట్టబడ్డారు. ఈ విధానం ద్వారా అవినీతిని నిరోధించడంలో సహాయపడింది.

### గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి



గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేసిన నాయకుడు చంద్రబాబు నాయుడు. గ్రామీణ రోడ్ల నిర్మాణం, సురక్షిత తాగునీటి సరఫరా, విద్యుత్ సౌకర్యాల విస్తరణ, పారిశుద్ధ్య కార్యక్రమాలు పంచాయతీల అభివృద్ధిలో మైలురాళ్లుగా నిలిచాయి. చంద్రబాబు నాయుడు హయాంలో 32 వేల కిలో మీటర్ల సిమెంట్ రోడ్లు, 22,283 కి.మీ గ్రామీణ బిటీ రోడ్లు, 27లక్షల ఎల్.ఈ.డి లైట్లతో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసి పల్లెకు ప్రగతి బాటలువేసిన నాయకుడు చంద్రబాబు. కేవలం 11నెలల్లోనే 4,500 సి.సి రోడ్లు, 22,500 మిని గోకులాలు నిర్మించడం జరిగింది. రాష్ట్రంలో ఉన్న 95.44 లక్షల ఇళ్లకు 2028నాటికి తాగునీటి కుళాయి కనెక్షన్లు ఇచ్చే విధంగా అడుగులు వేయడం జరుగుతోంది. చంద్రబాబు పాలనలో గ్రామీణ ప్రాంతాలలో సామాజిక సమానత్వం మరియు సమ్మిళిత అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించబడింది.

### జన్మభూమి కార్యక్రమం

1995లో నాటి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు హయాంలో ప్రారంభమైన ఒక ప్రజా భాగస్వామ్య కార్యక్రమం. ఈ పథకం రాష్ట్రంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి, సామాజిక సంక్షేమానికి దోహదపడే లక్ష్యంతో రూపొందించబడింది. ఈ కార్యక్రమం ద్వారా రహదారులు, పాఠశాలలు, ఆసుపత్రులు, నీటి సరఫరా వంటి అనేక అభివృద్ధి పనులు చేపట్టారు. ప్రజలు తమ గ్రామాలు లేదా ప్రాంతాల సమస్యలను విజ్ఞప్తుల రూపంలో ప్రభుత్వానికి సమర్పించే అవకాశం ఈ కార్యక్రమం కల్పించింది.

నారా చంద్రబాబు నాయుడు పాలన ఆంధ్రప్రదేశ్‌లో పంచాయతీ రాజ్ వ్యవస్థను ఒక స్వయం సమృద్ధి, ప్రజాస్వామ్య బాధ్యత రూపొందించింది. సాంకేతికత ఆధారిత సంస్కరణలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారదర్శక పాలన, సామాజిక సమానత్వంపై దృష్టి సారించడం ద్వారా గ్రామీణ ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో నడిపించారు. ఈ విధానాలు గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలను ఉన్నతీకరించడమే కాక, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కూడా బలాన్ని చేకూర్చాయి. చంద్రబాబు నాయుడు యొక్క దీర్ఘదృష్టి, నిబద్ధత గ్రామీణ అభివృద్ధిలో ఒక శాశ్వత ముద్ర వేసిందనడంలో సందేహం లేదు.

**- మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి**
**రాష్ట్ర రవాణాశాఖా మంత్రి**

# దళిత బాంధవుడు చంద్రన్న

(7వ పేజీ తరువాయి)

సామాజికంగా అభివృద్ధి చేసిన పార్టీ ఏదైనా ఉందంటే అది ఒక్క టీడీపీనే. ఎస్సీలను రాష్ట్రపతి, లోక్ సభ స్పీకర్, సీఎస్ గా చేసిన ఘనత టీడీపీదే. నాడు సమాజంలో అంటరానితం నిర్మూలన జస్టిస్ పున్నయ్య కమిషన్ నియమించి 42 సిపారసులు అమలు చేసిన ఘనత చంద్రబాబు నాయుడుదే.

### గత 5 ఏళ్ల వైసీపీ పాలన

### దళితులకు చీకటి యుగం

దళితులు తన మేనమామలు అంటూ దళితుల ఓట్లతో గద్దెనెక్కిన జగన్ గత 5 ఏళ్ల వైసీపీ పాలనలో దళితులకు జగన్ న్యాయం చేయకపోగా ద్రోహం చేశారు. కొత్తగా దళితులకు సంక్షేమ పథకాలు అమలు చేయకపోగా గత టీడీపీ ప్రభుత్వం అమలు చేసిన అంబేద్కర్ విదేశీ విద్య, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, కార్పోరేషన్ రుణాలు, భూమి కొనుగోలు పథకం, బుక్ బ్యాంక్ స్కీం, అంబేద్కర్ స్టడీ సర్కిల్స్, కులాంతర వివాహాల ప్రోత్సహం వంటి సుమారు 29 పథకాలు జగన్ రద్దు చేసి దళితులకు ద్రోహం చేశారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు రూ. 33 వేల కోట్లు దారి మళ్లించిన ఘనుడు జగన్. ఎస్సీ కార్పోరేషన్ ని నిర్వీర్యం చేశారు, 5 ఏళ్లలో కనీసం 5 మంది ఎస్సీలకు వైసీపీ ప్రభుత్వం రుణాలిచ్చినా పాపాన పోలేదు. గత 5 ఏళ్ల వైసీపీ పాలనంతా దళితులకు అడుగుడునా అవమానాలు, అన్యాయాలు, కన్నీళ్లే.డా. సుధాకర్ నుంచి డ్రైవర్ సుబ్రమణ్యం వరకు ఒక్కొక్క గాథ, బాధ వర్ణణాతీతం. దళితులపై అక్రమ అరెస్టులు మొదలు దాడులు దౌర్జన్యాలు, మహిళలపై అఘాయిత్యాలు, అరాచకాలు మారణకాండలే. కరోనా సమయంలో మాస్కులు అడిగిన పాపానికి దళిత డాక్టర్ సుధాకర్ ను నడి రోడ్డు మీద బట్టలు లేకుండా నిల్చోబెట్టి పోలీసులతో లాఠీలతో కొట్టించి సైకో ముద్ర వేసి మానసికంగా హింసించి ప్రాణాలు తీశారు. వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు తన డ్రైవర్ సుబ్రమణ్యంను చంపి డోర్ డెలివరీ చేసినా అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. వైసీపీ నేతల అక్రమ ఇసుక మాఫియాను ప్రశ్నించినందుకు వరప్రసాద్ అనే యువకుడిని శిరోముండనం చేసి యావత్ దళిత జాతిని అవమానించారు. కోడికత్తి డ్రామాతో దళిత బిడ్డ జనుపల్లి శ్రీనివాస్‌ని ఐదేళ్లుగా జైలులో మగ్గబెట్టి తల్లిదండ్రులను కష్టాలు పాల్జేశారు. జగన్ ప్రభుత్వ హయాంలో దళితులను ఎంతగా ఊచకోత కోశారో దళిత డాక్టర్ సుధాకర్, డ్రైవర్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ అచ్చెన్న ఘటనలే చెబుతాయి. జగన్ పాలనలో దళితులపై దాడులు, దౌర్జన్యాలు విపరీతంగా పెరిగాయని స్వయంగా రాజ్యసభలో కేంద్రం లెక్కలతో సహా వివరించింది. టీడీపీ ఐదేళ్ల పాలన (2014-19)లో దళితులపై 8,211 దాడులు జరిగితే, వైసీపీ ఐదేళ్ల పాలనలో 56,981 దాడులు జరిగాయి. 2014-19తో పోల్చితే, వైసీపీ హయాంలో దళితులపై 10 రెట్లు దాడులు పెరిగాయి. వైసీపీ 5 ఏళ్ల పాలనతో విసిగి వేసారిన దళితులు, బలహీన వర్గాలు గత ఎన్నికల్లో వైసీపీని మళ్లీ కోలుకోలేని విధంగా చావు దెబ్బకొట్టి కూటమికి పట్టం కట్టారు. నేడు కూటమి ప్రభుత్వంలో దళితులు తలెత్తుకుని ఆత్మగౌరవంతో జీవిస్తున్నారు.

### కూటమి పాలనలో ఎస్సీల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా

బడుగు,బలహీన వర్గాల ప్రజలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలన్న డా. బి. ఆర్ అంబేద్కర్ ఆశయాలకనుగుణంగా నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన సాగిస్తున్నారు. బడ్జెట్ లో ఎస్సీల సంక్షేమానికి రూ.20.218 కోట్లు కేటాయించటం జరిగింది. ఎస్సీ యువత స్వయం ఉపాధితో తమ సొంత కాళ్ల మీద నిలబడాలన్న లక్ష్యంతో రూ. 341 కోట్లతో 20,692 మందికి ఎస్సీ కార్పోరేషన్ ద్వారా రుణాలకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. దానికి నేటి నుంచే శ్రీకారం చుట్టాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో దళిత విద్యార్థులు ఎంబీబీఎస్ సీట్లను సాధించేలా సామర్థ్యం పెంచే విధంగా 7 ఎస్సీ ఐఐటీ-నీట్ కోచింగ్ సెంటర్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టింది. 3050 మంది ఎస్సీ విద్యార్థులకు ఉచిత డీఎస్సీ శిక్షణ అందుతోంది. అంబేద్కర్ విదేశీ విద్యకు అంబేద్కర్ పేరు తొలగించి అంబేద్కర్ జగన్ అవమానిస్తే నేడు కూటమి ప్రభుత్వం మళ్లీ అంబేద్కర్ పేరును పునరుద్ధరిస్తూ ఆ పథకాన్ని తిరిగి ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటోంది. ఎస్సీ విద్యార్థులకు గత వైసీపీ ప్రభుత్వం రూ. పెట్టిన రూ. 363 కోట్ల ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు ఈ ప్రభుత్వం చెల్లించింది. ఎస్సీ రైతుల కోసం హార్టికల్చర్ అభివృద్ధిలో భాగంగా 2025 బడ్జెట్‌లో రూ.128.27 కోట్లు, ఎస్సీ రైతుల్ని పంట నష్టం నుంచి ఆదుకునేందుకు ఫసల్ భీమా యోజనకు రూ. 141 కోట్లు కేటాయించటం జరిగింది. బాబు జగ్జీవన్ రామ్ పథకం కింద ఎస్సీలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ప్రభుత్వం ఇస్తోంది. ఎస్సీల ఇళ్ల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రూ.50 వేల సాయం అందిస్తోంది. పేదల్ని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలుగు వారి పర్వదినం ఉగాది పండుగ నాడు పీ-4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలో పేదరికం లేకుండా చేసేందుకు కూటమి ప్రభుత్వం పాటుపడుతోంది. పి 4 ద్వారా రాష్ట్రంలో దళితుల జీవితాలు మారబోతున్నాయి, దళితులకు కూటమి పాలన ఒక స్వర్ణయుగం అన్న చందంగా ఈ 5 ఏళ్లలో ధళితుల్ని అభివృద్ధి చేసి అంబేద్కర్ కన్న కలల్ని నిజం చేసేందుకు కూటమి ప్రభుత్వం శాయశక్తులా కృషి చేస్తోంది.





ముప్పై ఏళ్ల క్రితం విద్యుత్ సంస్కరణలకు ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకారం చుట్టినప్పుడు.. ప్రపంచబ్యాంకు జీతగాడంటూ అర్థరహిత వ్యాఖ్యలతో ఆయన ప్రతిష్టను మసకబార్చే ప్రయత్నం చాలామందే చేశారు. రాష్ట్రం కోసం, రాష్ట్రాభివృద్ధి కోసం.. ప్రతిష్టను మసకబార్చే దూషణలను మౌనంగా భరించిన చంద్రబాబు.. తాను తీసుకొచ్చిన సంస్కరణల ఫలితాలతోనే సమాధానమిచ్చారు. రాష్ట్ర విభజన తరువాత అధికారంలోకి వచ్చిన చంద్రబాబు –విద్యుత్ కోతల్లేని రాష్ట్రంగా ఏపీని నిలబెట్టడం వెనక –ఆయన అకుంఠిత కృషిని తక్కువ చేసి చెప్పలేం. 2018నాటికి మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఏపీ ఆవిష్కృతమవ్వడానికి –చంద్రబాబు పాలనా సమర్థతే కారణం.

# గ్రీన్‌ఎనర్జీ స్టేట్‌గా ఏపీ

## విజనరీ సీఎం లక్ష్యం.. వెలుగుల రాష్ట్రం

విద్యుత్ సంస్కరణలతో ఏపీని శిఖరాగ్రానికి చంద్రబాబు తీసుకెళ్తే.. ఐదేళ్ల అసమర్థ పాలనతో ఏపీని పాతాళానికి చేర్చారు వైఎస్ జగన్. విద్యుత్ రంగాన్ని చిక్కటి చీకట్లు ముసిరింది జగన్ జమానాలోనే. వైసీపీ ప్రభుత్వ మూర్ఖపు నిర్ణయాలతో విద్యుత్ వ్యవస్థ కుప్పకూలింది. లోటుకు దిగజారింది. వివిధ ఛార్జీల పేరిట రాష్ట్ర ప్రజలపై రూ.లక్షల కోట్లు భారాలు మోపారు. ఐదేళ్లలో తొమ్మిదిసార్లు విద్యుత్ బాదుడుకు దిగిన ప్రభుత్వంగా రికార్డులకెక్కారు. కమీషన్లకు కక్కుర్తిపడి విద్యుత్ కొనుగోలుకు అధిక ధరలు పెట్టారు. 30 ఏళ్ల క్రితమే టీడీపీ తెచ్చిన విద్యుత్ సంస్కరణల ఫలితాలను టీడీపీయేతర రాజకీయ పక్షాలన్నీ క్యాష్ చేసుకున్నాయి. కమీషన్ల కోసం పీపీఏలు రద్దు చేసుకుని కేంద్రం చెప్పినా వినకుండా, హైకోర్టు మొట్టికాయలు వేసినా మొండిగా ముందుకెళ్లి అన్యాయంగా ప్రజల సొమ్ము రూ.9 వేల కోట్ల ఒప్పందాలను రద్దుకు చెల్లించింది. కృష్ణపట్నం స్టేజ్ 2, వీటీపీఎస్ స్టేజ్ 5, పోలవరం హైడ్రో పవర్‌లాంటి ప్రాజెక్టుల నిర్మాణంలో గత ప్రభుత్వం చేసిన జాప్యం అదనపు భారానికి దారితీసింది. అధికారంనుంచి దిగిపోయిన తరువాతా జగన్‌రెడ్డి పాపాలు రాష్ట్ర ప్రజలను పీడించాయంటే –విద్యుత్ వ్యవస్థను ఏస్థాయికి తీసుకెళ్లారో అంచనా వేసుకోవచ్చు.

### కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చా..

అలాంటి దుస్థితినుంచి రాష్ట్రాన్ని కాపాడేందుకు –చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం మళ్లీ సంస్కరణలకు పదును పెట్టక తప్పలేదు. వృథా తగ్గించి, ఉత్పత్తి పెంచి రైతులకు నాణ్యమైన విద్యుత్ పగటి పూట తొమ్మిది గంటలు ఇస్తుంది. ఇంధన రంగంలో రూ.పది లక్షల కోట్ల పెట్టుబడులే లక్ష్యంగా నిర్దేశించుకుని ముందుకు సాగుతోంది. ఈ రంగంలో ఇప్పటికే రూ.ఐదు లక్షల కోట్ల పెట్టుబడులు రాగా, 3.70 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు వచ్చాయి. 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి విద్యుత్ ఛార్జీల పెంపు లేదని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. కాగా, వ్యయ అంచనా రూ.57,544 కోట్లు, 3 డిస్కంల రాబడి రూ.44,323 కోట్లు, ఈ రెండింటి మధ్యనున్న లోటు రూ.12,632 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీగా భరించేందుకు ఆమోదం తెలిపింది. అదే విధంగా వచ్చే నాలుగేళ్లలో విద్యుత్ ఛార్జీలు పెంచబోమని ప్రజలకు మాటిస్తున్నట్లు అసెంబ్లీ వేదికగా ప్రకటన వెలువడింది.



### కరెంటు స్వాపింగ్‌కు శ్రీకారం

రాష్ట్రంలో 160 గిగావాట్ల మేర పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకుని, ప్రజలనే విద్యుత్ ఉత్పత్తిదారులుగా తీర్చిదిద్ది కరెంటు స్వాపింగ్ విధానానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలోని ప్రతి ఇంటిపై సోలార్ విద్యుత్ ఫలకాలు ఏర్పాటు చేసి సొంత అవసరాలకు ఉత్పత్తి చేసుకునేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. మిగిలిన విద్యుత్ ను ప్రభుత్వమే యూనిట్ రూ.2.09తో కొనుగోలు చేస్తుంది. ఈ విధంగా ఎక్సైజ్, మైనింగ్, పెట్రోల్, డీజిల్ లాంటి వాటితోనే ప్రభుత్వానికి ఆదాయం లభిస్తోంది. కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన కరెంటు స్వాపింగ్ విధానంతో ఇప్పుడు విద్యుత్ కూడా అదాయం తెచ్చిబెట్టబోతోంది.

### కొనుగోలు వ్యయం తగ్గింపు

రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తిపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. యూనిట్ కొనుగోలు ధరను రూ.5.16ల నుంచి రూ.4.80లకు తగ్గించనుంది. భూతాపం వల్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి కోసం ప్రయత్నాలు ముమ్మరం అయ్యాయి. ప్రజలపై భవిష్యత్తులో భారం పడకుండా దూరదృష్టితో కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుంది. రాబోయే ఐదేళ్లలో జెన్‌కో ద్వారా మనకు అవసరమైన విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకునేందుకు రూ.1.07 కోట్ల విలువైన ప్రాజెక్టును పూర్తి చేసే ఆలోచనలో కూటమి ప్రభుత్వం ఉంది. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగంలో ఇప్పటి వరకు రాష్ట్రం వెనుకబడి ఉంది. దీనిని అధిగమించేందుకు రాష్ట్రంలో ప్రతి 30 కిలోమీటర్ల దూరంలో ఒక ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటు చేయబోతోంది. ట్రాన్స్‌మిషన్ కెపాసిటీ పెంపునకు రూ.16,500 కోట్లు ఖర్చు చేయబోతున్నాం.

### ఎస్సీ, ఎస్టీలకు ఉచిత సోలార్ ప్యానెళ్లు.. బీసీలకు రూ.80వేలు సబ్సిడీ

రాష్ట్రంలో సోలార్ విద్యుత్ వినియోగించుకునేందుకు ఎస్టీ, ఎస్సీలకు ఉచిత సోలార్ ప్యానెళ్లు, ఇతరులకు రూ.60 వేలు సబ్సిడీ లభిస్తుంది. బీసీలకు దీనికి అదనంగా మరో రూ.20 వేలు కలిపి రూ.80 వేల సబ్సిడీని కూటమి ప్రభుత్వం అందిస్తుంది. సూర్యఘర్ పథకం ద్వారా ప్రతి ఇంటిపై 2కిలో వాట్ల సామర్థ్యంతో సౌరపలకలను ఏర్పాటు చేయించి సోలార్ రూఫ్ టాప్ విద్యుత్ ఉత్పత్తి రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దనున్నారు. ప్రస్తుతం సరాసరి ప్రతి ఇంటికీ 100 యూనిట్ల విద్యుత్ అవసరం ఉందని, సూర్యఘర్ ద్వారా మిగిలే విద్యుత్‌ను డిస్కంల ద్వారా కొనుగోలు చేసి ప్రతి ఇంటికీ డబ్బులు చెల్లించే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఇప్పటికే పొరుగు రాష్ట్రాల నుంచి విద్యుత్ స్వాపింగ్ ద్వారా రోజుకు రూ.7 కోట్ల మేర ఆదా అవుతోంది.

### పీఎం కుసుమ్ కింద 4 లక్షల పంపుసెట్లు

పీఎం కుసుమ్ కింద లక్ష వ్యవసాయ పంపుసెట్లను ఎమ్ఎన్ఆర్ఈ (మినిస్ట్రీ ఆఫ్ న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ) కేటాయించింది. కూటమి ప్రభుత్వం మరో 4 లక్షల సోలార్ పంపుసెట్లు రాష్ట్రానికి కేటాయించాలని కోరింది. మొదటి దశ కింద రాష్ట్రంలో 3.85 లక్షల వ్యవసాయ పంపుసెట్లు ఏర్పాటు ద్వారా 1,327 మెగావాట్లు ఉత్పత్తి అవుతుంది. 220 మెగావాట్ల 49,533 సోలార్ అగ్రికల్చర్ పంపుసెట్లకు, 751 మెగావాట్ల 1,67,452 సోలార్ అగ్రికల్చర్ పంపుసెట్లకు విడివిడిగా టెండర్లు పిలిచాం. సబ్ స్టేషన్ దగ్గర పవర్ జనరేషన్ జరుగుతుంది. రెన్యూవబుల్ ఎనర్జీలో 47.82 గిగావాట్లు రెన్యువబుల్ ఎనర్జీ ఉత్పత్తి ఉంటుంది. ఇందులో 13.79 గిగావాట్ల సోలార్, 9.93 గిగావాట్ల విండ్, 24.10 గిగావాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ ఉత్పత్తి ఉంటుంది. బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్‌ను కేంద్రం ప్రభుత్వం రాష్ట్రానికి కేటాయించింది. వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ కేంద్రం ఇస్తోంది. 1000 మెగావాట్లకు రూ.270 కోట్లు వీజీఎఫ్ కేంద్రం ఇస్తోంది. జమ్మలమడుగు, ఘనిలో 225–450 మెగావాట్లు చొప్పున, కుప్పంలో 50–100 మెగావాట్ల సామర్థ్యం కలిగిన బ్యాటరీ స్టోరేజీ సిస్టమ్ కోసం ఎంపిక చేశాం. పంప్డ్ ఎనర్జీ కంటే బ్యాటరీ స్టోరేజీ ఖర్చు ఎక్కువ అవుతుంది. 2014–2018 వరకు రూ.4.40 సగటు యూనిట్ కాస్ట్ అవుతోంది. 2019–24 వరకు సగటున యూనిట్ కొనుగోలుకు రూ.6.90 అయింది. ఈ భారం ప్రజలే మోస్తున్నారు.

### కుప్పంలో 'సౌర'భాలు


కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గ్రీన్ ఎనర్జీకి అధిక ప్రాధాన్యతను ఇస్తుంది. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీకి సంబంధించి అనేక పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు క్యూ కడుతున్నాయి. చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం 'సౌర'భాలు వెదజల్లనుంది. పీఎం సూర్యఘర్ పథకం అక్కడ ప్రత్యేకత సంతరించుకోనుంది. ఇక్కడి గృహవిద్యుత్తు కనెక్షన్లను సౌర వ్యవస్థతో అనుసంధానించడానికి చేపట్టనున్న పైలట్ ప్రాజెక్టు త్వరలో ప్రారంభం కానుంది. నియోజకవర్గం పరిధిలో 50 వేల గృహ కనెక్షన్లకు సౌరవిద్యుత్తు ఏర్పాటు లక్ష్యంగా అధికారులు చర్యలు ప్రారంభించారు. కుప్పం రూరల్ ఎలక్ట్రిక్ కోఅపరేటివ్ సొసైటీ (రెస్కో) పరిధిలో 1.30 లక్షల వరకు విద్యుత్తు కనెక్షన్లు ఉన్నాయి. ఇందులో గృహవినియోగ కనెక్షన్లు సౌర విద్యుత్తు అందించేందుకు ఎస్పీడీసీఎల్, రెస్కో అధికారులు గుర్తించారు. ఒకే ఇంటికి 2, విద్యుత్తు సర్వీసులు ఉన్నందున మొత్తంగా 50 వేల విద్యుత్ సర్వీసులు లెక్కతేలాయి. ఒక్కో ఇంటి విస్తీర్ణం, ఎంత విద్యుత్ అవసరమో సర్వేలో అంచనా వేశారు. ప్రభుత్వ కార్యాలయాలు, వ్యవసాయ సర్వీసులను సైతం

- (మిగతా 10వ పేజీలో)

ప్రజలపై భవిష్యత్తులో భారం పడకుండా దూరదృష్టితో కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుంది. రాబోయే ఐదేళ్లలో జెన్‌కో ద్వారా మనకు అవసరమైన విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకునేందుకు రూ.1.07 కోట్ల విలువైన ప్రాజెక్టును పూర్తి చేసే ఆలోచనలో కూటమి ప్రభుత్వం ఉంది. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగంలో ఇప్పటి వరకు రాష్ట్రం వెనుకబడి ఉంది. దీనిని అధిగమించేందుకు రాష్ట్రంలో ప్రతి 30 కిలోమీటర్ల దూరంలో ఒక ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటు చేయబోతోంది. ట్రాన్స్‌మిషన్ కెపాసిటీ పెంపునకు రూ.16,500 కోట్లు ఖర్చు చేయబోతున్నాం.




# చైతన్య రథం
## ప్రత్యేక సంచిక
ఆదివారం 20 ఏప్రిల్ 2025

(9వ పేజీ తరువాయి)

సౌర విద్యుత్తు విభాగంలోకి మార్చే చర్యలు చేపట్టనున్నారు. సౌర విద్యుత్తును ఇళ్లకు వినియోగించాక మిగులు విద్యుత్తును మళ్లీ ప్రభుత్వానికి విక్రయించేలా నెట్ మీటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు.

### వంద శాతం రాయితీ

'పీఎం సూర్యఘర్'లో భాగంగా కేంద్రం 60 శాతం రాయితీ ఇవ్వగా.. కుప్పం ప్రజలకు పూర్తిస్థాయి సౌర విద్యుత్తు అందించాలన్న ముఖ్యఉద్దేశ్యంతో మిగిలిన 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరించి పథకాన్ని వర్తింపజేయనుంది. నియోజకవర్గంలో సంపూర్ణంగా సౌర విద్యుత్ ఏర్పాటుకు దాదాపు రూ. వెయ్యి కోట్లు ఖర్చుకానుంది. ప్రతి ఇంటికీ నిరంతరాయంగా సౌర వెలుగులు రానుండటంతో ప్రజలు ఆసక్తిగా నిరీక్షిస్తున్నారు. జనవరి మొదటి వారంలో కుప్పం పర్యటనకు రానున్న సీఎం చంద్రబాబు కుప్పం మండల పరిధి బిరుదనపల్లెలో పథకాన్ని ప్రారంభించే అవకాశముంది.

### 1.60 లక్షల మెగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రాష్ట్రంలో రాబోయే ఐదేళ్లలో 1,60,000 మెగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులే లక్ష్యంగా కృషి చేస్తుంది. సౌర, పవన, హైబ్రిడ్, మినీ హైడ్రో, పంప్డ్ స్టోరేజి విద్యుత్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజి, గ్రీన్ హైడ్రోజన్, బయో ఇథనాల్, ఈవీ చార్జింగ్ కేంద్రాల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించింది. పునరుత్పాదక విద్యుత్ రంగంలో రూ.10వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యం

ప్రాజెక్టుల ఏర్పాటు ద్వారా 7.5 లక్షల మందికి ఉపాధి అవకాశాలు రానున్నాయి. ఐదేళ్లపాటు శుద్ధ ఇంధన పాలసీ అమల్లో ఉంటుందని ప్రభుత్వం పేర్కొంది. దీని కోసం రాష్ట్రంలో పునరుత్పాదక ఇంధన తయారీ పార్కులను ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో అభివృద్ధి చెందుతుంది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా కర్బన ఉద్గారాలను తగ్గించాలన్న లక్ష్యాన్ని నెరవేర్చేందుకు అందుబాటులో ఉన్న వనరులను వినియోగించి స్థానిక, జాతీయ, అంతర్జాతీయ లక్ష్యాలను సాధించడమే ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ (సమీకృత శుద్ధ ఇందన విధానం) ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం పేర్కొంది. దీనికోసం 4టి.. అంటే ట్రెండ్స్.. టెక్నాలజీ.. ట్రాన్స్ఫర్మేషన్.. ట్రేడ్ విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించింది. దీనికి అనుగుణంగా (42) డే-కార్బనైజేషన్, డెమొక్రటైజేషన్.. డీసెంట్రలైజేషన్.. డైనమిక్/ డిజిటలైజ్డ్ ప్రేమ్వాతో ఇంధన పాలసీని తీర్చిదిద్దినట్లు తెలిపింది.

### ఉత్తరాంధ్రలోని ప్రాజెక్టుల అవసరాలు తీర్చేలా.. :

విశాఖలోని పూడిమడక దగ్గర భారీ గ్రీన్ హైడ్రోజన్ పార్కును ఎన్టీపీసీ జెన్కో సంయుక్తంగా అభివృద్ధి చేస్తున్నాయి. ఈ ప్రాజెక్టుకు ప్రధాని మోదీ ఇటీవల శంకుస్థాపన చేశారు. ఇక్కడ నెలకొల్పే గ్రీన్ హైడ్రోజన్, అమ్మోనియా ప్రాజెక్టులకు భారీగా విద్యుత్ అవసరం. ఆ పునరుత్పాదక విద్యుత్ను రాయలసీమలో స్థాపించే ప్రాజెక్టుల నుంచి తీసుకునేందుకు గ్రీన్ కారిడార్ ఉపయోగపడుతుందని అధికారుల అంచనా. ఇదే తీరులో కాకినాడలో గ్రీన్ సంస్థ గ్రీన్ హైడ్రోజన్, అమ్మోనియా తయారీ ప్రాజెక్టులు నెలకొల్పుతోంది. వీటికి భారీగా పునరుత్పాదక విద్యుత్ అవసరం. ఇక విశాఖలో అదానీ, గూగుల్ డేటా సెంటర్లతో పాటు ఆర్సెలార్ మిత్తల్ ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కానుంది. ఈ దృష్ట్యా నెట్ వర్క్ విస్తరించాల్సిన అవసరముంది. ఎస్ఆర్పీసీ ఆమోదించిన ప్రతిపాదనలు సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ (సీఈఏ). పవర్ గ్రిడ్ సంయుక్తంగా వేసిన కమిటీ పరిశీలిస్తుంది. ఆ తర్వాత నేషనల్ కమిటీ ఫర్ ట్రాన్స్మిషన్కు పంపించి, అక్కడ ఆమోదం లభించాక ప్రాజెక్టు అమలుకు అనుమతులు వస్తాయి. కేంద్రం నుంచి సాధ్యమైనంత త్వరగా అనుమతులు పొందేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.

### ప్రభుత్వ కార్యాలయాలకు 'సౌర' వెలుగులు!

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్వీర్యం అయిన విద్యుత్ వ్యవస్థను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గాడిన పెట్టేందుకు కృషి చేస్తోంది. అంతే కాకుండా గ్రీన్ ఎనర్జీ స్థాపనకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ ఆంధ్రప్రదేశ్ను గ్రీన్ ఎనర్జీ హబ్గా నిలిపేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తీవ్ర విద్యుత్ లోటుతో ఉన్న రాష్ట్రాన్ని విద్యుత్ సంస్కరణలు చేపట్టి 2004 నాటికి మిగులు విద్యుత్ రాష్ట్రంగా నిలిపారు. అ తరువాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేశారంటే అది చంద్రబాబు నాయుడు విజన్తోనే సాధ్యమైందని చెప్పేందుకు ఏ మాత్రం ఆలోచన చేయాల్సిన అవసరం లేదు. రాష్ట్ర విభజన తరువాత నవ్యాంధ్రప్రదేశ్కు రెండో సారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నారా చంద్రబాబు తన ముందు చూపుతో రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీ వైపు పరుగులు పెట్టిస్తున్నారు. దీనిలో భాగంగానే విద్యుత్ భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వ కార్యాలయాలకు కూడా సౌర విద్యుత్ను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నారు. ఆ ప్రాజెక్టుల ఏర్పాటు కోసం ఎన్టీపీసీ విద్యుత్ వ్యాపార్ నిగమ్ లిమిటెడ్తో రాష్ట్ర ప్రభుత్వం అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ మేరకు ప్రభుత్వ కార్యాలయాలపై (రూఫ్టాప్) 300 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టుల ఏర్పాటుకు ఒప్పందం చేసుకుంది. ఈ ప్రాజెక్టుల నుంచి విద్యుత్ తీసుకోవడం వల్ల ఒప్పంద వ్యవధిలో సుమారు రూ.2,957 కోట్లు ఆదా అవుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఈ మేరకు సంస్థ సర్వే చేసి 496 కార్యాలయాల పరిధిలో సౌర ప్రాజెక్టుల ఏర్పాటుకు అనువైన పరిస్థితులు ఉన్నాయని గుర్తించింది. వీటి పరిధిలో సుమారు 147 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టులను మొదటి దశలో ఏర్పాటు చేయాలని సంస్థ భావిస్తోంది.

### కరెంటునూ దాచుకోవచ్చు.. వాడుకోవచ్చు!

రాష్ట్రంలో మరో వెయ్యి మెగావాట్ అవర్స్ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టం (బీఈఎస్ఎస్) ఏర్పాటుకు కేంద్రం అనుమతించింది. వాటికి వయబిలిటి గ్యాప్ ఫండ్ (వీజీఎఫ్) కింద కేంద్రం గ్రాంటు ఇవ్వనుంది. ఇప్పటికే 2,000 మెగావాట్ అవర్స్ బీఈఎస్ఎస్ ప్రాజెక్టులకు కేంద్రం అనుమతులు ఇచ్చింది. మొత్తంగా 3,000 మెగావాట్ల విద్యుత్ నిల్వ ప్రాజెక్టులు అందుబాటులోకి రానున్నాయి. రాష్ట్రంలో సుమారు 19,000 మెగావాట్ల విద్యుత్ ఒప్పందాలు ఉంటే.. అందులో పునరుత్పాదక విద్యుత్ (పవన, సౌర విద్యుత్) ఒప్పందాలు 7,800 మెగావాట్ల ఉన్నాయి. వాటి నుంచి వచ్చే విద్యుత్ను మస్ట్ రన్ విధానంలో తీసుకోవాలి. దీనివల్ల పగటి వేళల్లో ఇప్పటికే సుమారు 1,500 మెగావాట్ల మిగులు విద్యుత్ ఉంటోంది. ఏడాదిలో మరో 10,000 మెగావాట్ల పునరుత్పాదక ప్రాజెక్టుల నుంచి విద్యుత్ ఉత్పత్తి రానుంది. అది కూడా అందుబాటులోకి వస్తే గ్రిడ్ బేస్లోడ్ నిర్వహణకు ఇబ్బందిగా ఉంటుందని విద్యుత్ సంస్థలు భావిస్తున్నాయి. ఈ కారణంగా విద్యుత్ నిల్వ చేసేందుకు కొత్తగా వచ్చిన బీఈఎస్ఎస్ సాంకేతికత ద్వారా 4,000 మెగావాట్ అవర్స్ విద్యుత్ నిల్వ ప్రాజెక్టులను కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదన పంపింది. ఇప్పటికే 2,000 మెగావాట్ అవర్స్ బీఈఎస్ఎస్ ప్రాజెక్టులకు ఇంధన శాఖ టెండర్లు పిలిచింది.

**-కె.ఎస్. జవహర్, మాజీ మంత్రి**

---

## క్రీడా ప్రతిభను ప్రోత్సహించడంలో
# అగ్రగణ్యుడు చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్లో క్రీడల అభివృద్ధికి నారా చంద్రబాబునాయుడు చేసిన కృషి గణనీయమైంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఐటీ, బయోటెక్నాలజీ వంటి రంగాల్లో రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపించిన ఆయన, క్రీడల ప్రోత్సాహానికి కూడా తగిన ప్రాధాన్యత ఇచ్చారు. ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధి, శిక్షణా కేంద్రాల ఏర్పాటు, అంతర్జాతీయ స్థాయి క్రీడా ఈవెంట్ల నిర్వహణ వంటి చర్యల ద్వారా యువతలో క్రీడల పట్ల ఆసక్తిని పెంచారు. ఆయన విజన్ కి అనుగుణంగా తీసుకున్న కార్యక్రమాలు, రాష్ట్ర క్రీడా రంగానికి బలమైన బేస్ను కల్పించాయి. అత్యుత్తమ ప్రతిభ గత క్రీడాకారులకు ఉద్యోగ అవకాశాల్లో 3శాతం రిజర్వేషన్ కల్పించి క్రీడాకారులను ప్రోత్సహించడంలో చంద్రబాబు దార్శకతకు నిదర్శనం.

### బ్యాడ్మింటన్ అకాడమీ స్థాపనకు సహకారం

చంద్రబాబునాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో క్రీడాకారులకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో ముందడుగు వేశారు. ఈ క్రమంలో, ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు పుల్లెల గోపీచంద్కు హైదరాబాద్లో ఐదెకరాల స్థలాన్ని కేటాయించి, గోపీచంద్



బ్యాడ్మింటన్ అకాడమీ స్థాపనకు సహకారం అందించారు. ఈ అకాడమీ నేడు పీవీ సింధు, సైనా నెహ్వాల్ వంటి ప్రపంచ స్థాయి క్రీడాకారులను తయారుచేస్తూ దేశానికి గర్వకారణంగా నిలిచింది. చంద్రబాబు క్రీడా ప్రతిభను ప్రోత్సహించడంలో తన దార్శనికతను చాటుకున్నారు.

### అంతర్జాతీయ క్రీడా కార్యక్రమాల నిర్వహణ

చంద్రబాబునాయుడు హైదరాబాద్ను క్రీడా రాజధానిగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 32వ జాతీయ క్రీడలు (2002) మరియు మొదటి ఆఫ్రో-ఆసియన్ గేమ్స్ (2003) విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలు రాష్ట్ర క్రీడా రంగానికి అంతర్జాతీయ గుర్తింపు తెచ్చాయి. ఈ సందర్భంగా హైదరాబాద్లో జీఎంసీ బాలయోగి స్టేడియం వంటి అత్యాధునిక క్రీడా సౌకర్యాలు నిర్మించబడ్డాయి, ఇవి నేటికీ క్రీడాకారులకు శిక్షణా కేంద్రాలుగా వినియోగంలో ఉన్నాయి. ఈ కార్యక్రమాలు యువ క్రీడాకారులకు ప్రేరణనిచ్చి, రాష్ట్రంలో క్రీడా సంస్కృతిని బలోపేతం చేశాయి.

### నవ్యాంధ్రలో క్రీడా అభివృద్ధి దృష్టి

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రపంచ ప్రఖ్యాత క్రీడాకారులను తయారుచేసి, రాష్ట్రాన్ని స్పోర్ట్స్ హబ్గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారు. రాష్ట్రాన్ని అంతర్జాతీయ క్రీడా వేదికగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ఆయన అనేక చర్యలు చేపట్టారు. ఈ దిశగా మంగళగిరిలో 24 ఎకరాల్లో 34,000 సీటింగ్ సామర్థ్యంతో అంతర్జాతీయ స్టేడియం నిర్మించారు. 2027లో జాతీయ క్రీడలతోపాటు, ఖేలో ఇండియా, అంతర్జాతీయ క్రీడలు నిర్వహించేందుకు చంద్రబాబు కృషి చేస్తున్నారు.

### శాసనసభ సభ్యుల కోసం క్రీడా పోటీలు

క్రీడల పట్ల ఆసక్తిని సమాజంలోని అన్ని వర్గాల్లో పెంచేందుకు చంద్రబాబు నాయుడు సరికొత్త ఆలోచనలను అమలు చేశారు. 2025 బడ్జెట్ సమావేశాల సందర్భంగా, శాసనసభ సభ్యుల కోసం క్రీడలు మరియు సాంస్కృతిక పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల ద్వారా ప్రజా ప్రతినిధులు తమ ప్రతిభను ప్రదర్శించడమే కాకుండా, క్రీడల పట్ల సానుకూల దృక్పథాన్ని సమాజంలో విస్తృతంగా వ్యాప్తి చేయడంలో సహకరించారు.ఈ కార్యక్రమం ద్వారా క్రీడల ప్రోత్సాహం ప్రజా ప్రనిధుల స్థాయిలోనూ అవసరమని భావించిన ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టిని స్పష్టంగా తెలియజేసింది.

క్రీడా అభివృద్ధికి చంద్రబాబునాయుడు చేసిన కృషి ఆంధ్రప్రదేశ్లో క్రీడా సంస్కృతిని బలోపేతం చేసింది. గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ స్థాపన నుండి అంతర్జాతీయ క్రీడా కార్యక్రమాల నిర్వహణ, ఆధునిక క్రీడా సౌకర్యాల నిర్మాణం వరకు ఆయన చేసిన ప్రయత్నాలు రాష్ట్ర యువతకు క్రీడల్లో రాణించే అవకాశాలను అందించాయి. నవ్యాంధ్రలో స్పోర్ట్స్ సిటీ వంటి ఆలోచనలు ఆయన దీర్ఘకాలిక దృష్టిని సూచిస్తాయి. చంద్రబాబు నాయుడు క్రీడా రంగంలో చేసిన సంస్కరణలు రాష్ట్రంలో క్రీడాకారులకు బంగారు భవిష్యత్తును నిర్మించే దిశగా ఒక మైలురాయిగా నిలుస్తాయి.

**- ఎలీషా, ఆనలిస్ట్**






కాపుగాయడానికి ప్రభుత్వం ఒకటుంది -అన్నది కూటమిపై ప్రజల భావన. కాటువేయడానికి ప్రభుత్వం పొంచివుంది -అన్నది వైసీపీ హయాంలో ప్రజల యాతన. ఐదేళ్లపాటు అప్రతిహతంగా సాగిన అభద్రతాభావం తొలగిపోయి రాష్ట్ర ప్రజలు ప్రశాంత జీవనాన్ని గడుపుతున్నారంటే.. -అది కూటమి ప్రభుత్వం శాంతిభద్రతలకిస్తున్న ప్రాధాన్యం. 'ఎక్కడ శాంతిభద్రతలు అదుపులో ఉంటాయో అక్కడే ప్రగతి సాధ్యమని' విశ్వసించే ముఖ్యమంత్రి -ఐదేళ్ల అరాచకాన్ని ఐదు నెలల్లో కూకటివేళ్లతో పెకిలించారు. ఆంధ్రప్రదేశ్‌ను మళ్లీ సురక్షిత గమ్యస్థానంగా నిలిపారు. అందుకు -'అధునాతన సాంకేతిక పోలీసింగ్'ను ఆయుధంగా ప్రయోగించారంటే అతిశయోక్తి కాదు.

# అరాచకంపై ఉక్కుపాదం!

## చంద్రుని పాలనలో రాష్ట్రం ప్రశాంతం

చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం శాంతిభద్రతల రంగంలో సాంకేతిక ఆధు నికీకరణ, మహిళల భద్రత, నేర నియంత్రణలో సానుకూల ఫలితాలను సాధించింది. రాజకీయ కుట్రలు, కుతంత్రాలు ఛేదించుకుని, శాంతిభద్రతల బలోపేతంలో చంద్రన్న చూపిన చొరవ ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోని సురక్షిత రాష్ట్రాలలో ఒకటిగా నిలబె ట్టేందుకు బాటలు వేసింది. పోలీసు ఆధునీకరణ, సాంకేతికత వినియోగం, మహిళల భద్రతపై దృష్టి సారించడం ఆయన నాయకత్వ శైలికి నిదర్శనం. సుదీర్ఘ రాజకీయ అనుభవశాలి చంద్రబాబు పోలీసుస్టేషన్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు, మహిళా బాధితురాలు నేరుగా ఫిర్యాదు చేసే విధంగా ఐ క్లిక్ కియోస్క్ ఏర్పాటు, పోలీసులు ప్రజలకు మధ్య సమన్వయం కోసం మైత్రి సంఘాలు ఏర్పాటు, నక్సలిజాన్ని అరికట్టడానికి లొంగిపోయిన వారికీ పునరావాసం కల్పించటం, సత్వర న్యాయం కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, ఖైదీల విచారణకు దేశంలోనే తొలిసారిగా వీడియో కాన్ఫరెన్స్ వంటి వినూత్న కార్యక్రమాలతో దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రగామిగా ఉంచిన ఘన చరిత్ర చంద్రన్నదే. నక్సలైట్లు లొంగిపోయేలా ప్రోత్సహిస్తూ వారికి పునరావాస పథకాల ద్వారా సామాజిక జీవితంలో తిరిగి స్థిరపడే



అవకాశాలు కల్పించారు. ఈ విధానం రాష్ట్రంలో మావోయిస్టు ప్రభావాన్ని గణనీయంగా తగ్గించడంలో కీలక పాత్ర పోషించింది. విభజన తర్వాత సవాళ్లను అధిగమించి, చంద్రబాబు రాష్ట్రంలో సురక్షిత వాతావరణాన్ని సృష్టించడానికి అవిశ్రాంతంగా కృషి చేశారు. 2014-2019లో ఆయన చేపట్టిన చర్యలు ఆంధ్రప్రదేశ్‌ను శాంతిభద్రతల రంగంలో స్థిరమైన గమ్యస్థానంగా నిలపడానికి దోహదపడ్డాయి.

### వైసీపీ నికృష్ట పాలనలో...

వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆంధ్రప్రదేశ్‌లో శాంతిభద్రతలు పూర్తిగాక్షీణించాయి. జెడ్ ప్లస్ భద్రత కలిగిన ప్రతిపక్ష నాయకుల ఇళ్లపై దాడులు, వారి కార్యాలయాలపై దాష్టీకాలు,ప్రశ్నించిన వారి హత్యలు, మహిళలపై దారుణ అత్యాచారాలు, పోలీసు వ్యవస్థను రాజకీయ స్వార్థాల కోసం దుర్వినియోగం వంటి ఘటనలు రాష్ట్రంలో నిత్యకృత్యమయ్యాయి. అన్నపూర్ణ గా పేరుగాంచిన ఆంధ్రప్రదేశ్‌ను వైసీపీ పాలనలో 'గంజాయాంధ్రప్రదేశ్'గా మార్చారు. విశృంఖల గంజా యి మాఫియాను ప్రోత్సహించి, యువత భవిష్యత్తును నాశనం చేశారు. గంజాయి వ్యాప్తికారణంగా యువ కులు వ్యసనాలకు బానిసలై జీవితాలు అస్తవ్యస్తం చేస్తున్నారు. అంతేకాక సోషల్ మీడియాను ప్రతిపక్ష నాయకులను అవమానకరంగా దూషించడానికి, మహిళలను కించపరిచేందుకు వేదిక చేశారు. నీచమైన రాజకీయ వ్యవహారాలు, నికృష్టమైన పాలనా విధానాలతో రాష్ట్ర ప్రాభవాన్ని పాతాళానికి తోసేసింది వైసీపీ. రాష్ట్రంలో చట్టవ్యవస్థ పూర్తిగా కుప్పకూలి ప్రజల భద్రతకు భరోసాలేని దుస్థితి నెలకొంది.

### చల్లని చంద్రన్న పాలనలో..

నేడు చంద్రన్న నాయకత్వంలో కూటమి ప్రభుత్వం మహిళలపై నేరాలను అరికట్టేందుకు ప్రత్యేక చట్టాల తోపాటు నేరగాళ్లకు త్వరితగతిన శిక్షలు విధించేలా ఫాస్ట్-ట్రాక్ కోర్టుల ఏర్పాట్లు చేసింది. పోలీసు శాఖలో రాజకీయ జోక్యాన్ని నివారించి,నిష్పక్షపాతంగా విధులు నిర్వహించేలా కఠిన చర్యలు తీసుకుంది. అంతేకాక, ఆధునిక సాంకేతికతను ఉపయోగించి నేర నియంత్రణను మెరుగుపరిచింది. గంజాయి, మద్యం, మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటూ, యువతను నేరాలనుంచి రక్షించేందుకు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తోంది. మతపరమైన సామరస్యాన్ని కాపాడేందుకు ఆలయాలు, ప్రార్థనా స్థలాలవద్ద భద్రతను పెంచింది. గతంలో జరిగిన ఆలయాలపై దాడులను దృష్టిలో ఉంచుకుని అన్ని ప్రార్థనా స్థలాలను జియో-ట్యాగ్ చేసి భద్రతను బలోపేతం చేసింది.

### శాంతిభద్రతల పునరుద్ధరణే కూటమి ప్రభుత్వం లక్ష్యం

చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం శాంతిభద్రతలను పునరుద్ధరించడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అత్యంత సురక్షితమైన రాష్ట్రంగా మార్చే లక్ష్యంతో పనిచేస్తోంది. ప్రజల భద్రత, సంక్షేమం, రాష్ట్రాభివృద్ధికి చట్ట వ్యవస్థ బలోపేతం కీలకమని గుర్తించిన ప్రభుత్వం, ఈ దిశగా అవిశ్రాంతంగా కృషి చేస్తోంది. రాష్ట్రంలో శాంతి భద్రతలు, సామరస్యాన్ని పునరుద్ధరించే చంద్రన్న దార్శనికత ఆంధ్రప్రదేశ్‌ను మళ్లీ సురక్షిత గమ్యస్థానంగా నిలపడానికి దోహదపడతాయని ఆశిద్దాం.

**- గౌతు శిరీష,**
**శాసనసభ్యురాలు**

---

విజ్ఞానవంతమైన సమాజమే రాష్ట్ర అభివృద్ధికి మూలస్తంభమని గట్టిగా విశ్వసించిన నాయకుడు చంద్రన్న. ఆయన నాయకత్వంలో విద్యారంగం స్వర్ణయుగాన్ని చవిచూసింది. 30ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో 14ఏళ్లు ముఖ్యమంత్రిగా అందరికీ విద్య అందించాలనే లక్ష్యంతో విద్యాహక్కు చట్టం సూత్రాలకు అనుగుణంగా అనేక సంస్కరణలను అమలు చేశారు. ప్రతి కిలోమీటరుకు ఒక ప్రాథమిక పాఠశాల, ప్రతి మూడు కిలోమీటర్లకు అప్పర్ ప్రైమరీ స్కూల్, ప్రతి ఐదు కిలోమీటర్లకు హైస్కూల్, ప్రతి మండలంలో జూనియర్ కళాశాల, ప్రతి డివిజన్‌కు ఇంజనీరింగ్ కళాశాల, ప్రతి జిల్లాకు మెడికల్ కళాశాల ఏర్పాటు చేయడంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా వందలాది ఇంజనీరింగ్ కళాశాలలను స్థాపించటం ద్వారా గ్రామీణ ప్రాంతాలకు విద్యను చేరువచేసి నాణ్యమైన విద్యను అందరికీ అందుబాటులోకి తెచ్చారు.



# ఆంధ్రలో అక్షర విప్లవం

## సంస్కరణలతో స్వర్ణయుగాన్ని చూస్తున్న విద్యారంగం

దార్శనికుడి చంద్రబాబు నాయకత్వంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 58 లక్షల మందికి అక్షరజ్యోతిని పంచిన "అక్షర దీక్ష" కార్యక్రమం, "బడి పిలుస్తోంది", "మన ఊరు-మన బడి", "అమ్మ ఒడి" వంటి పథకాలు 100% అక్షరాస్యత లక్ష్యంతో విజయవంతంగా అమలయ్యాయి. గత 30 ఏళ్లలో 13 డీఎస్సీల ద్వారా 1,80,272 టీచర్ పోస్టులను, 2014-19 మధ్య మూడు డీఎస్సీల ద్వారా 16,701 టీచర్ పోస్టులను భర్తీ చేశారు. "స్వయంసిద్ధ" పథకం ద్వారా మహిళా విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ, 9వ తరగతి బాలికలకు రూ. 79.50 కోట్లతో 1.89 లక్షల సైకిళ్లు పంపిణీ చేశారు. 5,000 పాఠశాలల్లో డిజిటల్ వర్చువల్ క్లాస్‌రూమ్‌లు, 7,500 పాఠశాలల్లో ఏపీ ఫైబర్ గ్రిడ్ ఏర్పాటు చేశారు. "చంద్రన్న విదేశీ విద్యా పథకం" ద్వారా 2014-19 మధ్య 4,923 మంది పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందించారు. విద్యాభి వృద్ధికి చంద్రన్న తెచ్చిన సంస్కరణలు రాష్ట్రాన్ని విజ్ఞాన కేంద్రంగా మార్చి భావితరా లకు బంగారు భవిష్యత్తును అందించాయి. చంద్రన్న నాయకత్వంలో విద్యా రంగం అనేక చారిత్రక విజయాలను సాధించింది.

### జగన్ హయాంలో విద్యారంగం అధోగతి

విద్యారంగం రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే కీలక రంగం. కానీ, జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం గత ఐదేళ్లలో విద్యావ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసింది. ప్రభుత్వ పాఠ శాలలను నిర్లక్ష్యం చేసి, విద్యార్థులను ప్రైవేట్ స్కూళ్ల వైపు నడిచేలా విధానాలు అమలు చేసింది. గతంలో టీడీపీ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తే.. జగన్మో హన్‌రెడ్డి హయాంలో అది సమూలంగా నాశనమైంది.

### కూటమి ప్రభుత్వంలో కొత్త మెరుగులు

జగన్ హయాంలో విద్యా రంగానికి జరిగిన నష్టాన్ని సరిచేసేందుకు కూటమి ప్రభుత్వం అవిశ్రాంతంగా కృషి చేస్తోంది. చంద్రబాబు సంస్కరణలను మెరుగుపరు స్తూ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కొత్త కార్యక్రమాలు చేపడు తున్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ వ్యవస్థ ను క్రమబద్ధీకరించి రూ. 1388 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించి విద్యార్థుల సర్టిఫికెట్ల సమస్యను పరిష్కరించింది. ఎన్టీఆర్ విదేశీ విద్య బకాయిలతో 640 మంది విద్యార్థులకు సహాయం అందించింది. 16,347 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసింది. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర పథకం ద్వారా నాణ్యమైన కిట్లు, ఉచిత పాఠ్యపుస్తకాలు, 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించింది. 475 జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం పునరుద్ధరించి 1,48,419 ఇంటర్ విద్యార్థులకు అమ్మలా అన్నం పెడుతోంది. విద్యా వ్యవస్థను అస్తవ్యస్తం చేసిన జీవో-117ను రద్దు చేసి విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఊరట కల్పించింది.

### భవిష్యత్తు దిశగా కూటమి ప్రభుత్వం

చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ విద్యారంగం దేశానికే ఆదర్శంగా నిలి చింది. జగన్ పాలనలో అధోగతి పాలైన విద్యా వ్యవస్థను పాఠశాలల నుంచి ఉన్నత విద్య వరకు సమగ్ర అభివృద్ధి చేస్తూ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం ద్వారా రాష్ట్రాన్ని మళ్లీ విజ్ఞాన కేంద్రంగా మార్చే దిశగా కూటమి ప్రభుత్వం పయని స్తోంది. 30 ఏళ్ల రాజకీయ అనుభవశాలి చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభు త్వం తెస్తున్న విద్యా విప్లవం భావితరాలకు బంగారు భవిష్యత్తును అందిస్తుంద నడంలో సందేహం లేదు.

**- స్వరూప, అనలిస్ట్**







ఆంధ్రప్రదేశ్ చరిత్రలో నిరుపేదల భూములకు రక్షకుడిగా నిలబడింది -చంద్రబాబే. భూసంస్కరణలతో అస్తవ్యస్త విధానాలనూ ప్రక్షాళన చేసిందీ చంద్రబాబే. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలో భూకబ్జాల విలయతాండవం చేశాయి. ప్రజల ఆస్తులు అరాచక శక్తుల చేతికి చిక్కి.. పెద్దఎత్తున భూదోపిడీ సాగింది. కూటమి గద్దెనెక్కిన వెంటనే చంద్రబాబు రాష్ట్ర రెవెన్యూ వ్యవస్థను గాడిలో పెట్టారు. భూభక్షకుల భరతంపట్టే దిశగా విప్లవాత్మక చర్యలకు శ్రీకారం చుట్టారు. భూమికి శాశ్వత భద్రత కల్పించారు.

# భూమికి భరోసా.. చంద్రబాబు


గత ఐదేళ్ల వైఎస్.జగన్ మోహన్ రెడ్డి హయాంలో నిర్వీర్యమై, అవినీతి, అసమర్థతలతో రాష్ట్రం కొట్టుమిట్టాడింది. భూ సమస్యలు పరిష్కారం కాక, రైతులు, సామాన్య ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ దుస్థితిని సరిదిద్దడానికి, రెవెన్యూ శాఖలో సంస్కరణలు తీసుకొచ్చి, ప్రజలకు న్యాయం చేయడానికి నారా చంద్రబాబు నాయుడు గారు అసాధారణమైన చొరవ చూపారు. రెవెన్యూ సదస్సులు, గ్రామ సభల ద్వారా ఆయన ప్రజల వద్దకు నేరుగా వెళ్లి, వారి సమస్యలను స్వయంగా విని, పరిష్కరించే ప్రక్రియను ప్రారంభించారు. ఈ కార్యక్రమాలు కేవలం ప్రజలకు న్యాయం అందించి, వారి ఆస్తులను కాపాడే చారిత్రక చర్యలుగా నిలిచాయి.

చంద్రబాబు గారి నాయకత్వంలో రెవెన్యూ సదస్సులు రాష్ట్రవ్యాప్తంగా జోరుగా జరుగుతున్నాయి. ఈ సదస్సుల ద్వారా భూ సమస్యలు, ముఖ్యంగా 22-ఎ వంటి చట్టాల దుర్వినియోగంతో రైతులు కోల్పోయిన భూములను తిరిగి అందజేయడంపై దృష్టి సారించారు. "భూమి పత్రాలపై ప్రభుత్వ రాజముద్ర ఉండాలి, జగన్ ఫోటో కాదు" అని ఆయన వ్యాఖ్యలు, రెవెన్యూ శాఖలో రాజకీయ జోక్యాన్ని తొలగించి, పారదర్శకతను తీసుకొచ్చే ఆయన సంకల్పాన్ని చాటుతాయి. అధికారులు స్వయంగా గ్రామాల్లోకి వెళ్లి, ప్రజల ఫిర్యాదులను స్వీకరించడం, వాటిని తక్షణమే పరిష్కరించడం ద్వారా చంద్రబాబు గారు రెవెన్యూ శాఖకు కొత్త జీవం పోశారు. ఈ చర్యలు రైతులకు, సామాన్య ప్రజలకు తమ ఆస్తులపై హక్కులను కాపాడే భరోసాను కల్పించాయి.

## ప్రక్షాళన దిశగా అడుగులు

"జన్మభూమి" కార్యక్రమాల ద్వారా గతంలోనూ చంద్రబాబు గారు రైతులకు, గ్రామీణ ప్రజలకు అనేక

> 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి అఖండ మెజారిటీని కట్టబెట్టిన రాష్ట్ర ప్రజలు, వైసీపీ అరాచక పాలనకు స్వస్తి పలికారు. అధికారంలోకి వచ్చిన వెంటనే చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం, ప్రజల ఆస్తులను కాపాడేందుకు దృఢమైన చర్యలు చేపట్టింది. మొదటి అడుగుగా, వివాదాస్పదమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్-2024ను రద్దు చేసి, ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించింది. అంతేకాదు, రీసర్వే పేరుతో జరిగిన అక్రమాలను సరిచేయడానికి రెవెన్యూ సదస్సులను నిర్వహించి, భూ వివాదాలను పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణను చేపట్టింది.



సంక్షేమ పథకాలను అందించారు. ఇప్పుడు రెవెన్యూ సదస్సుల రూపంలో ఈ సంప్రదాయాన్ని మరింత బలోపేతం చేశారు. ఈ సదస్సులు కేవలం సమస్యల పరిష్కారానికి మాత్రమే కాదు, ప్రజల్లో విశ్వాసాన్ని పెంచడానికి, ప్రభుత్వాన్ని వారికి దగ్గర చేయడానికి ఒక వేదికగా నిలుస్తున్నాయి. చంద్రబాబు గారి ఈ ప్రక్షాళన కార్యక్రమం రెవెన్యూ శాఖలో పారదర్శకత, సమర్థతను పునరుద్ధరించడమే కాక, రైతులు, సామాన్య ప్రజల జీవితాల్లో స్థిరత్వాన్ని, సంపన్నతను తీసుకొస్తోంది. రాష్ట్ర రెవెన్యూ శాఖను సంస్కరణలతో సరికొత్త దిశగా నడిపిస్తూ, చంద్రబాబు గారు నిజమైన ప్రక్షాళకుడిగా నిలుస్తున్నారు.

## జగన్ రెడ్డి హయాంలో భూ కబ్జాల రావణకాష్టం

వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో భూ కబ్జాలకు అంతు లేకుండా పోయింది. రాష్ట్రవ్యాప్తంగా 36,36,749 ఎకరాల అసైన్డ్ భూముల్లో దాదాపు 13,59,806 ఎకరాలు వైసీపీ నాయకుల కబ్జాలకు గురయ్యాయి. గ్రామ సర్వీసు ఇనామ్ భూములు (1,38,848 ఎకరాలు), చుక్కల భూములు (1,94,232 ఎకరాలు), షరతుల గల పట్టా భూములు (33,441 ఎకరాలు) వంటివి కూడా ఈ దోపిడీలో భాగమయ్యాయి. మొత్తంగా 4.21 లక్షల ఎకరాల భూమి, అంటే 45 శాతం అసైన్డ్ భూములు, అన్యాక్రాంతమయ్యాయి. రాష్ట్రాన్ని లూటీ చేయడానికే పాలనా పదవిని వాడుకున్న జగన్ రెడ్డి, తాడేపల్లి నుంచే అక్రమాలకు సంకేతాలు పంపినట్లు చాలామంది రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం.

"అంతేకాదు, సర్వే రాళ్లపై జగన్‌రెడ్డి బొమ్మలు వేయించడానికి రూ. 700 కోట్లు, భూ హక్కు పత్రాలపై ఆయన ఫోటోలు ముద్రించి పంపిణీ చేయడానికి రూ. 13 కోట్లు వెచ్చించారు. ఈ చర్యలు ప్రజల ఆస్తులను కాపాడటం కంటే, వ్యక్తిగత ప్రచారానికి ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చినట్లు స్పష్టమవుతోంది. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్-2024 పేరుతో ప్రవేశపెట్టిన చట్టం, నీతి ఆయోగ్ ప్రతిపాదనలను వక్రీకరించి, భూ యాజమానుల హక్కులను కాపాడటంకంటే వైసీపీ నాయకులకు అను కూలంగా మార్చబడింది. ఈ చట్టం ప్రజల మనోభావాలను దెబ్బతీసి, ఆందోళనలకు దారితీసింది.

"నేనే ఉద్ధారకుడిని అన్నట్లు"గా రీసర్వే పేరుతో రాష్ట్రంలో జరిగిన అక్రమాలు రెవెన్యూ వ్యవస్థను అస్తవ్యస్తం అయ్యింది. సరిహద్దులు సరిగా లేకపోవడం, భూమి విస్తీర్ణం తగ్గడం, ఆన్‌లైన్ రికార్డుల్లో యజమాని పేర్ల మార్పులు వంటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రెవెన్యూ రికార్డులను ప్రైవేటు సంస్థలకు అప్పగించడం ద్వారా జగన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర ఆస్తులను దుర్వినియోగం చేసింది. ఈ అరాచక పాలన రాష్ట్రాన్ని రావణకాష్టంగా మార్చేసినట్లు ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.

## భూ ప్రక్షాళన యోధుడు చంద్రబాబు నాయుడు

2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి అఖండ మెజారిటీని కట్టబెట్టిన రాష్ట్ర ప్రజలు, వైసీపీ అరాచక పాలనకు స్వస్తి పలికారు. అధికారంలోకి వచ్చిన వెంటనే చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం, ప్రజల ఆస్తులను కాపాడేందుకు దృఢమైన చర్యలు చేపట్టింది. మొదటి అడుగుగా, వివాదాస్పదమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్-2024ను రద్దు చేసి, ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించింది. అంతేకాదు, రీసర్వే పేరుతో జరిగిన అక్రమాలను సరిచేయడానికి రెవెన్యూ సదస్సులను నిర్వహించి, భూ వివాదాలను పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణను చేపట్టింది.

డిసెంబర్ 6, 2024 నుంచి జనవరి 8, 2025 వరకు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో 1,85,728 ఫిర్యాదులు అందాయి. ఆ ఫిర్యాదులు పరిష్కార దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. 22A, ఫ్రీ హోల్డ్, భూ ఆక్రమణలకు సంబంధించిన సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయబడ్డాయి. ఈ చర్యలు చంద్రబాబు నాయుడు యొక్క పారదర్శక మరియు ప్రజాకేంద్రీకృత పాలనా విధానానికి నిదర్శనం.

అసైన్డ్ భూముల రక్షణ కోసం ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్-2024ను ప్రవేశపెట్టిన కూటమి ప్రభుత్వం, భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుంటోంది. ప్రభుత్వ మరియు ప్రైవేటు భూములను కబ్జా చేసిన వారికి 10 నుంచి 14 ఏళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా విధించే విధంగా చట్టపరమైన చర్యలు చేపడుతోంది. కబ్జా చేయబడిన భూములను తిరిగి అసలు యజమానులకు అప్పగించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. గిరిజన రైతులకు చెందిన 4.15 లక్షల ఎకరాల ఆర్ఓఆర్ఎఫ్ భూములను ఫార్మర్ రిజిస్ట్రీలో చేర్చడం ద్వారా వారి హక్కులను కాపాడింది.

## భవిష్యత్ దిశగా చంద్రబాబు దూరదృష్టి

చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం భూ సంస్కరణలకు మాత్రమే పరిమితం కాలేదు. నాలా, లేఅవుట్ అప్రూవల్, స్టాంప్, రిజిస్ట్రేషన్ ఛార్జీలపై మినహాయింపులు ఇస్తూ, ఎకరాకు రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు సబ్సిడీని ప్రకటించింది. అంతేకాదు, రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలతో పాటు, క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే ఆస్తి వివరాలు, ఆస్తి అడ్రస్‌కు నేరుగా తీసుకెళ్లే మ్యాప్ వంటి సాంకేతిక ఆవిష్కరణలను ప్రవేశపెట్టింది. ఇవి రాష్ట్ర రెవెన్యూ వ్యవస్థను ఆధునీకరించి, పారదర్శకతను పెంచే దిశగా అడుగులు వేసినట్లైంది.

గత ప్రభుత్వంలో నిషిద్ధ జాబితా నుంచి అక్రమంగా తొలగించిన 90,900 ఎకరాల ఫ్రీ హోల్డ్ భూములను తిరిగి జాబితాలో చేర్చేందుకు కూటమి ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. శ్రీసత్యసాయి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్లను రద్దు చేయడంతో పాటు, బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటోంది. ఈ చర్యలు చంద్రబాబు నాయుడు యొక్క నీతి, నిజాయితీకి నిలువుటద్దంగా నిలుస్తాయి.

## న్యాయం గెలిచే దిశగా..

జగన్ రెడ్డి హయాంలో రాష్ట్ర రెవెన్యూ వ్యవస్థ అస్తవ్యస్తమై, ప్రజల ఆస్తులు దోచుకోబడిన దుర్దినాలను రాష్ట్రం చవిచూసింది. అయితే, చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఈ గాడి తప్పిన వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టి, భూ భక్షకులకు గట్టి గుణపాఠం చెప్పే దిశగా నడుస్తోంది. రెవెన్యూ సదస్సులు, ల్యాండ్ గ్రాబింగ్ చట్టం, సాంకేతిక ఆవిష్కరణలు, మరియు పారదర్శక చర్యలతో రాష్ట్ర ప్రజలకు న్యాయం అందించేందుకు చంద్రబాబు నాయుడు కృతనిశ్చయంతో ముందుకు సాగుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌ను న్యాయం, సమృద్ధి, మరియు అభివృద్ధి దిశగా నడిపిస్తున్న ఈ మహానాయకుడు నిజంగా ప్రజల ఆస్తులకు రక్షకుడిగా, భూ సంస్కరణల సారథిగా నిలుస్తారు.

- ఎంఎస్ రాజు, ఎమ్మెల్యే





తెలుగుదేశం పార్టీకి ముస్లిం సమాజంతో బలమైన బంధం ఉంది. తెలుగుదేశం పార్టీ అదినుంచీ ముస్లిం మైనార్టీల సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన సాగించింది. వారి సంక్షేమం, ఆర్థికాభివృద్ధి, మహిళా స్వావలంబనే లక్ష్యంగా చంద్రబాబు పాలన సాగుతోంది. భారతదేశ చరిత్రలో స్వాతంత్ర్యం వచ్చిన నాటినుంచి నేటి వరకు ముస్లిం సమాజానికి మేలు చేకూరే కార్యక్రమాలు కేవలం ఒక్క చంద్రబాబు ప్రభుత్వ హయాంలోనే సాగాయి. ఉమ్మడి రాష్ట్రంలోనూ ప్రస్తుతం ఏపీలో టీడీపీ పాలనలోనే ముస్లింలు ఎక్కువగా ప్రయోజనం పొందారు. ఆర్థికంగా వృద్ధిలోకి వచ్చారు. ఉపాధి, ఉద్యోగ అవకాశాల్లో వారికి అత్యధిక స్థానం కల్పించారు.

# మైనార్టీల మిత్రుడు చంద్రన్న

దేశంలోనే మొట్టమొదటిసారి ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం టీడీపీ ప్రభుత్వ హయాంలో మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటయింది. 1996లో చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో ఉర్దూను రాష్ట్రంలో రెండవ అధికార భాషగా గుర్తించారు. 1998లో ముస్లిం విద్యార్థుల కోసం విద్యా సౌకర్యాలను మెరుగుపరచడానికి హైదరాబాద్‌లో మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ స్థాపించారు. రాష్ట్ర విభజన అనంతరం కర్నూలులో కూడా ఉర్దూ వర్సిటీ ఏర్పాటు చేశారు. 2001 లో టీడీపీ హయాంలోనే హైదరాబాద్‌లో హజ్ భవన్‌ను నిర్మించారు. హజ్ యాత్రకు నేరుగా విమాన సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. ముస్లిం యాత్రికుల హజ్ యాత్రకు ఆర్థిక సహాయం చేశారు. 10 లక్షల ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా అందజేశారు. అబ్దుల్ కలాం విదేశీ విద్య ద్వారా ముస్లిం యువతకు విదేశాల్లో చదువుకునేందుకు సహకారం అందించారు. ఇలా అనేక కార్యక్రమాలు మన చంద్రన్న ముస్లిం సమాజం కోసం, వారి అభివృద్ధికి కోసం కృషి చేశారు.



### గత ఐదేళ్లు మైనార్టీలకు జగన్ చేసిన మోసం:

ముస్లిం మైనార్టీలను జగన్‌రెడ్డి నమ్మించి మోసం చేశాడు. 2019, 2024 మధ్య కాలంలో జగన్ రెడ్డి మైనార్టీల సంక్షేమం కోసం చేసింది శూన్యం. అధికారంలోకి వచ్చాక వక్ఫ్ ఆస్తులను పరిరక్షిస్తామని హామీ ఇచ్చిన జగన్, అన్యాక్రాంతం అవుతున్నా పట్టించుకోలేదు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 65 వేల ఎకరాలకు సంబంధించిన వక్ఫ్ భూముల్లో 32 వేల ఎకరాలు కబ్జాకు గురయ్యాయి. అయినా జగన్ మాత్రం ఐదేళ్లు వాటి గురించి పట్టించుకునే పాపాన పోలేదు. పెళ్లి కానుకలను లక్షకు పెంచుతామని ప్రకటించి రెండేళ్లలో ఒక్కటంటే ఒక్కరికి కూడా దుల్హన్ పథకం ఇవ్వలేదు. హజ్ యాత్రకు ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించి అధికారంలోకి వచ్చాక పూర్తిగా నిలిపేశారు. టీడీపీ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా మసీదులు, శ్మశానాలకు భారీగా నిధులు కేటాయించింది. అయితే వైసీపీ ప్రభుత్వం షాదీఖానాలకు రూ.10 కోట్లు కేటాయించి చేతులు దులుపుకుందే కానీ ఖర్చు చేయలేదు. విజయవాడలో ఏపీ స్టేట్ హజ్ హౌస్ నిర్మాణానికి రూ.23 కోట్ల రూపాయలు మంజూరయ్యింది. అలాగే కడపలో రూ.13 కోట్ల రూపాయలతో ఏపీ స్టేట్ హజ్ హౌస్ నిర్మాణం జరుగుతోంది. ఈ రెండింటి నిర్మాణాలకు నిధులు కేటాయించకుండా వాటిని జగన్ గత ఐదేళ్లు నిర్వీర్యం చేశాడు. జగన్ రెడ్డి హయాంలో దాదాపు 8 మంది ముస్లింలను హత్య చేసినా వాటిని ఖండించకపోవగా... ఒక్కరిని కూడా అరెస్ట్ చేయలేదు. ఇలా అడుగడుగునా ముస్లింలను జగన్ రెడ్డి మోసం చేశాడు. మైనార్టీలకు ఇవ్వాల్సిన పథకాలను కూడా రద్దు చేసి జగన్ మొద్దునిద్ర పోయాడు. సుతిమెత్తని మాటలతో మాయ చేసి... మైనార్టీల ఓట్లు దండుకొని... అధికారంలోకి వచ్చాక వారిని పట్టించుకోలేదు. వారి ఆస్తులు కబ్జా చేసినా... చూసీ చూడనట్టుగా నీరో చక్రవర్తిలా జగన్ వ్యవహరించాడు. మైనార్టీలకు చెందాల్సిన హక్కులను కాలరాశాడు. హజ్ హౌస్ నిర్మాణం, ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు, హజ్ యాత్రికులకు సబ్సిడీ ఇవ్వడం వంటివి సక్రమంగా అమలు చేయలేదు. మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు దారిమళ్లించాడు. అన్ని రంగాల్లో మైనార్టీలకు ద్రోహం చేసి వారి అభివృద్ధిని అడ్డుకున్నాడు.

> టీడీపీ ఆధ్వర్యంలో ఇచ్చిన ఇఫ్తార్ విందులో సీఎం చంద్రబాబు ముస్లింలకు స్పష్టమైన ప్రకటన చేశారు. రాష్ట్రంలో వక్ఫ్ ఆస్తులను పరిరక్షిస్తామని ముస్లిం సమాజానికి భరోసా కల్పించారు. జగన్ రెడ్డి జీఓ 43 తెచ్చి వక్ఫ్ బోర్డును వివాదాస్పదం చేశారు. ఆ జీఓను రద్దు చేసిన టీడీపీ సర్కార్ నూతన వక్ఫ్ బోర్డు ఏర్పాటు చేసి వక్ఫ్ ఆస్తులు పరిరక్షిస్తోంది. 2019-2024 మధ్య కాలంలో ఆంధ్రప్రదేశ్‌లో మైనార్టీ ఆస్తులు, ముఖ్యంగా వక్ఫ్ బోర్డు ఆస్తుల అన్యాక్రాంతం అయ్యాయి.

### మైనార్టీల అభివృద్ధే చంద్రన్న ధ్యేయం:

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముస్లిం మైనార్టీల కోసం 2025-2026 బడ్జెట్ లో రూ.5,434 కోట్లు కేటాయించారు. అలాగే ఏపీలో కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో ప్రధాన మంత్రి జన వికాస్ కార్యక్రమం కింద మైనార్టీల సంక్షేమం, విద్య, నైపుణ్యం, మౌలిక వసతుల కల్పనకు సంబంధించి ఏపీ మైనార్టీ సంక్షేమ శాఖ రూ.26.13 కోట్ల నిధులు విడుదల చేసింది. ఈ నిధులతో ఏపీలో మైనార్టీల సంక్షేమం కోరి జూనియర్ కాలేజీలు, ఐటీఐ కళాశాలలు, పాలిటెక్నిక్, మైనార్టీ సంక్షేమ భవనాలను నిర్మించనున్నారు. రాష్ట్రంలోని 5 వేల ఆదాయంలేని మసీదుల ఇమామ్‌లు, మౌజన్లకు గౌరవ వేతనాన్ని రూ.10 వేలు, రూ.5 వేల చొప్పున అందజేశారు. ఇందుకోసం ప్రభుత్వం ఏటా రూ.90 కోట్లు వెచ్చిస్తుంది. మైనారిటీ యువత జీవనోపాధి కల్పనకు స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేసేందుకు మైనారిటీ ఆర్థిక సహకార సంస్థకు రూ.173 కోట్లు ప్రతిపాదించారు. ప్రధానమంత్రి జన్ వికాస్ కార్యక్రమానికి రూ.208 కోట్లు ఇవ్వనుంది. మైనారిటీ ఆర్థిక సంస్థకు రూ.173 కోట్లు, ఉర్దూ అకాడమీకి రూ.5.3 కోట్లు కేటాయించింది. ఉర్దూ ఘర్ కమ్ షాదీఖానాల నిర్మాణం పనులు వెంటనే చేపట్టాలని మంత్రి ఫరూక్ ఇప్పటికే ఆదేశించారు. షాదీ ఖానాలు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి రూ.2.90 కోట్లు నిధులు ఇప్పటికే ప్రభుత్వం విడుదల చేసింది.

### వక్ఫ్ ఆస్తులను పరిరక్షిస్తానన్న చంద్రబాబు

టీడీపీ ఆధ్వర్యంలో ఇచ్చిన ఇఫ్తార్ విందులో సీఎం చంద్రబాబు ముస్లింలకు స్పష్టమైన ప్రకటన చేశారు. రాష్ట్రంలో వక్ఫ్ ఆస్తులను పరిరక్షిస్తామని ముస్లిం సమాజానికి భరోసా కల్పించారు. జగన్ రెడ్డి జీఓ 43 తెచ్చి వక్ఫ్ బోర్డును వివాదాస్పదం చేశారు. ఆ జీఓను రద్దు చేసిన టీడీపీ సర్కార్ నూతన వక్ఫ్ బోర్డు ఏర్పాటు చేసి వక్ఫ్ ఆస్తులు పరిరక్షిస్తోంది. 2019-2024 మధ్య కాలంలో ఆంధ్రప్రదేశ్‌లో మైనార్టీ ఆస్తులు, ముఖ్యంగా వక్ఫ్ బోర్డు ఆస్తుల అన్యాక్రాంతం అయ్యాయి. ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలోని ఆస్తులు సుమారు 65,783.88 ఎకరాల విస్తీర్ణంలో ఉన్నాయి. వీటిలో దాదాపు 50 శాతం (సుమారు 31,594.20 ఎకరాలు) ఆస్తులు అన్యాక్రాంతంలో ఉన్నాయి. 2019-2024లో వైసీపీ ప్రభుత్వంపై వక్ఫ్ ఆస్తులను రాజకీయంగా దుర్వినియోగం చేసింది. కొన్ని ప్రాంతాల్లో వక్ఫ్ భూములను ప్రభుత్వ పథకాల కోసం ఉపయోగించి విమర్శల పాలయింది. హైకోర్టులో వీటిపై వాదనలు జరిగాయి. రాష్ట్రవ్యాప్తంగా వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక లీగల్ టీం ఏర్పాటు చేసింది. ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా అపరిష్కృతంగా ఉన్న 162 కేసులు పరిష్కరించింది. రోజా దర్గాకు సంబంధించిన కర్నూలులోని 224.15 ఎకరాల్లో అక్రమ రిజిస్ట్రేషన్లు రద్దు చేసి, 386 మందికి వక్ఫ్ బోర్డు నోటీసులు పంపించింది. తెలంగాణ వక్ఫ్ బోర్డు నుంచి ఏపీ వక్ఫ్ బోర్డుకు రావాల్సిన రూ.కోట్ల రూపాయిల బకాయిలపై పరస్పర అంగీకారం కుదిరింది. ఏపీ వక్ఫ్ బోర్డు రికార్డుల తరలింపునకు సంయుక్త కమిటీ ఏర్పాటు చేసింది. కర్నూలులోని హజరత్ షేక్షావలి దర్గా వివాదాలను పరిష్కరించింది. బహిరంగ వేలం ద్వారా రికార్డు స్థాయిలో వక్ఫ్ బోర్డు ఛైర్మన్ రూ. కోటి ఆదాయం పెంచారు. గత త్రైమాసికంతో పోల్చితే... బోర్డు ఏర్పడిన 100 రోజుల్లోనే వక్ఫ్ బోర్డుకు 32 శాతం ఆదాయం వచ్చేలా చంద్రబాబు కృషి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వక్ఫ్ ఆస్తుల పరిరక్షణలో భాగంగా 3,500 వేల ఎకరాలను తెలుగుదేశం ప్రభుత్వం డిజిటైజేషన్ చేసింది.

### మైనార్టీల సబ్ ప్లాన్‌కు రూ.2,512 కోట్లు కేటాయించిన చంద్రబాబు

గత జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో మైనార్టీలకు సంబంధించిన సబ్ ప్లాన్ నిధులు దారిమళ్లించాడు. గత ప్రభుత్వం ఇస్తున్న అనేక పథకాలను రద్దు చేశాడు. పేద ముస్లింలకు రంజాన్ మాసంలో ఇచ్చే రంజాన్ తోఫాను రద్దు చేసి ముస్లింల ఉసురు తీసుకున్నాడు. నేడు కూటమి ప్రభుత్వం ముస్లింల అభివృద్ధికి పెద్దపీట వేస్తోంది. మైనార్టీ సబ్ ప్లాన్‌కు రూ.2,512 కోట్లు కేటాయించింది. హజ్ యాత్రికులకు రూ.14 కోట్లు, ఉర్దూ అకాడమీకి రూ.10.80 కోట్లు కేటాయించింది. మైనారిటీల సంక్షేమ పథకాలకు గతంలో రూ.2,808 కోట్లు కేటాయించగా, ఈ ఏడాది అదనంగా మరో రూ.112.70 కోట్లు కేటాయించింది. ముస్లిం సమాజం పట్ల నిజమైన నిబద్ధతతో సీఎం చంద్రబాబు పరిపాలన సాగిస్తున్నారు. ఇలా ముస్లింల కోసం ఏ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం ఇంత చేయలేదు.


- మహ్మద్ నసీర్ అహ్మద్
గుంటూరు తూర్పు ఎమ్మెల్యే





ఏపీలోని రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకు కోసం బీసీలను అకర్షించుకునేందుకు అనేక రకాలుగా ప్రయత్నాలు చేస్తుంటాయి. కానీ ఎన్టీఆర్ మాత్రం పార్టీని స్థాపించి బీసీలకు ప్రాధాన్యం కల్పించారు. ఆయన బాటలోనే చంద్రబాబు తన అపార అనుభవంతో బీసీల బాంధవుడిలా, పేదల పెన్నిధిలా ముందుకు తీసుకువెళుతున్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి, వైసీపీ అధికారంలో ఉండగా వైఎస్ జగన్‌రెడ్డి బీసీలపై దాడులకు పాల్పడి.. అక్రమ కేసులు బనాయించి.. అరెస్టులు చేసి.. కేవలం కక్షతో ఆ వర్గాన్ని చావుదెబ్బ కొట్టారు.

# బీసీల పెద్దన్న.. చంద్రన్న!

సామాజిక సంక్షేమ శాఖనుంచి బీసీ సంక్షేమాన్ని విభజించి ప్రత్యేక శాఖగా ఏర్పాటు చేసింది టీడీపీ ప్రభుత్వమే. 1975లో శాఖ విభజన జరిగినప్పటికీ 1994లో టీడీపీ ప్రభుత్వం వచ్చాకే ప్రత్యేక శాఖకు చట్టబద్ధత లభించింది. ఎన్టీఆర్ 1987లో మొట్టమొదటిసారిగా బీసీలకు 20శాతం రిజర్వేషన్లు కల్పిస్తే.. వాటిని 34శాతానికి పెంచి గ్రామస్థాయిలోని బీసీ వర్గాలకూ రాజకీయ అవకాశాలు కల్పించింది చంద్రబాబే. ఆ శాతాన్ని 24కు కుదించి.. 16,800 రాజ్యాంగబద్ధ పదవులకు బీసీలను దూరం చేసిన దుర్మార్గుడు జగన్‌రెడ్డి. కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు టీటీడీ చైర్మన్‌గా పుట్టా సుధాకర్ యాదవ్, ఏపీఐఐసీ చైర్మన్‌గా పి కృష్ణయ్యయాదవ్, తుడా చైర్మన్‌గా నరసింహయాదవ్ సహా 80 ప్రతిష్టాత్మక సంస్థలు, మరో 30 ప్రభుత్వ సలహాదారుల పోస్టుల్లో కేబినెట్ హోదా కలిగిన సంస్థలకు చైర్మన్లుగా బీసీలను నియమించారు.

## రాజకీయ పదవుల్లో ప్రాధాన్యం

సీఎం చంద్రబాబు నాయకత్వంలో బీసీ నేతలకు, అధికారులకు సముచిత గౌరవం కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బీసీ అధికారి కె విజయానంద్‌కు అవకాశమిచ్చారు. ఉమ్మడి ఏపీ, నవ్యాంధ్రలో అయినా ఇప్పటివరకు బీసీలకు సీఎస్ పోస్టు దక్కలేదు. తొలిసారిగా బీసీ అధికారికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా చంద్రబాబు అవకాశం కల్పించారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన టీటీడీ ఈఓగా బీసీ వర్గానికి చెందిన శ్యామలరావును నియమించారు. డీజీపీగా బాధ్యతలు నిర్వహించిన ద్వారకా తిరుమలరావు బీసీనే. టీడీపీ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా బీసీ నేత పల్లా శ్రీనివాస్‌ను నియమించారు. అసెంబ్లీ స్పీకర్‌గా సీనియర్ నేత, బీసీ వర్గానికి చెందిన వారు చింతకాయల అయ్యన్నపాత్రుడికి అవకాశం కల్పించారు. ముఖ్యమంత్రి ముఖ్యకార్యదర్శిగా మరో బీసీ ముద్దాడ రవిచంద్రను, అలాగే పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ చైర్మన్‌గా మాజీ ఐఏఎస్ అధికారి పి కృష్ణయ్యను నియమించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో 3 స్థానాలు తెలుగుదేశానికి దక్కితే.. అందులో రెండు స్థానాలు బీసీలకే కేటాయించడం.. బీసీలపట్ల చంద్రబాబుకున్న ప్రేమ, గౌరవానికి నిదర్శనం.

> జగన్‌రెడ్డి అధికారంలో ఉన్న సమయంలో బీసీలను మోసగించే కార్యక్రమాలు చేశారు. వాటిని దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వంలో అలాంటివేమి కూడా జరగకుండా చూసేందుకు ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా బీసీ రక్షణ చట్టం ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తూ ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటున్నారు. బీసీల ఆర్థిక అభివృద్ధికి పునఃప్రయత్నంగా "ఆదరణ 3" పథకాన్ని తెరపైకి తీసుకొచ్చింది. గతంలో టీడీపీ హయాంలో 1997-99లో ఆదరణ-1, 2018-19లో ఆదరణ-2 పథకాలు విజయ వంతంగా అమలయ్యాయి.



## కార్పొరేషన్లతో స్వయం ఉపాధి.. చేతివృత్తులకు అండ

బీసీ కార్పొరేషన్ల ద్వారా చంద్రన్న ఐదేళ్లలో 4,24,832 లక్షల మందికి రూ.3674 కోట్లు స్వయం ఉపాధి రుణాలుగా మంజూరు చేశారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక చంద్రబాబు మంజూరు చేసినవి కూడా రద్దు చేశారు. బ్యాంకుల్లో ఉన్న రూ.200 కోట్ల ను వెనక్కి లాక్కున్నాడు. బీసీలకు 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి చైర్మన్లను నియమిం చామని చెప్పుకుంటున్న జగన్‌రెడ్డి కార్పొరేషన్ల ద్వారా ఐదేళ్లలో ఒక్క యూనిట్ రుణం కూడా మంజూరు చేయలేదు. నాయీబ్రాహ్మణులకు, మత్స్యకారులకు, చేనేతలకు తది తర చేతివృత్తులకు అండగా నిలిచేందుకు చంద్రబాబు హయాంలో వారికి నిధులు కేటాయించారు. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత బీసీలకు సొంత కాళ్లపై నిలబెట్టేందుకు ఉపయోగపడే సబ్‌ప్లాన్ నిధులు రూ.75,760 కోట్లు దారి మళ్లించారు. (అది కూడా 2021 వరకే..) కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చేనేత కార్మికులకు, నాయీ బ్రాహ్మణులకు, మత్స్యకారులకు ఉచిత విద్యుత్‌ను అందిస్తుంది. చేనేత మగ్గాలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్లు విద్యుత్ ఉచితంగా ఇస్తున్నారు. సెలూన్ షాపులు నిర్వహించే నాయీబ్రాహ్మణులకు కూడా 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తున్నారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.450 కోట్లు వెచ్చిస్తోంది. నేతన్నలకు ఉచిత విద్యుత్ అందిస్తూనే బడ్జెట్‌లో చేనేత రంగ అభివృద్ధికి ప్రభుత్వం రూ.138.08 కోట్లు కేటాయించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు స్కాలర్‌షిప్పుల కింద 3,377 కోట్లు కేటాయించారు.

## బీసీ రక్షణ చట్టం.. ఆదరణ 3.0 పునఃప్రారంభం

జగన్‌రెడ్డి అధికారంలో ఉన్న సమయంలో బీసీలను మోసగించే కార్యక్రమాలు చేశారు. వాటిని దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వంలో అలాంటివేమి కూడా జరగకుండా చూసేందుకు ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా బీసీ రక్షణ చట్టం ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తూ ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటున్నారు. బీసీల ఆర్థిక అభివృద్ధికి పునఃప్రయత్నంగా "ఆదరణ 3" పథకాన్ని తెరపైకి తీసుకొచ్చింది. గతంలో టీడీపీ హయాంలో 1997-99లో ఆదరణ-1, 2018-19లో ఆదరణ-2 పథకాలు విజయ వంతంగా అమలయ్యాయి. 335 రకాల కులవృత్తిదారులకు అవసరమైన పరికరాలు 90 శాతం సబ్సిడీతో అందజేశారు. ఇప్పటికీ అదే దారిలో పయనిస్తూ కూటమి ప్రభుత్వం అధునాతన పరికరాలను ఎంపిక చేసుకునే స్వేచ్ఛను లబ్ధిదారులకు కల్పించి వారికి అవసరమైన సాంకేతిక సామగ్రి అందేలా చర్యలు చేపట్టింది. 2014-19 మధ్యకాలంలో రూ.964 కోట్ల వ్యయంతో 135 కులాలకు చెందిన నాలుగు లక్షల మందికి 90 శాతం సబ్సిడీతో ఆదరణ పథకం అమలులోకి తీసుకువచ్చారు. వృత్తుల ఆధారంగా రూ.10,000, రూ.20,000, రూ.30,000 విలువైన పనిముట్లు అందజేశారు. కల్లు గీత కార్మికులు, కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, గొర్రెల కాపరులు, వడ్డెర, భవన నిర్మాణ కార్మికులు, నాయి బ్రాహ్మ ణులు, రజకులు, చేనేత కార్మికులు, టైలర్లు, పాల వ్యాపారులు, ఎలక్ట్రీషియన్లు వంటి వేలాది మంది లబ్ధిదారులుగా నిలిచారు. అయితే 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్‌రెడ్డి ఆదరణ పథకాన్ని పూర్తిగా రద్దు చేశారు. "నేను ఉన్నాను.. నేను విన్నాను" అంటూ చెప్పిన మాటలు ఖాళీ వాగ్దానాలుగా మిగిలిపోయాయి. బీసీలకు ఏ ప్రయోజనం కలిగించకపోగా అమలులో ఉన్న పథకాలను నిలిపివేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 2024-25 బడ్జెట్‌లో రూ.39,007 కోట్లు, 2025-26 బడ్జెట్‌లో రూ. 47,000 కోట్లు బీసీ సంక్షేమానికి కేటాయించింది. 5 ఏళ్లలో జగన్ రెడ్డి పాలనలో బీసీలకు వెచ్చించింది రూ.1,36,379 కోట్లే. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు గారి ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం రెండేళ్లలోనే 86,464.17 కోట్లు బీసీల అభ్యున్నతికి వెచ్చించింది. పెండింగ్‌లో ఉన్న కమ్యూనిటీ హాల్స్, బీసీ భవనాలకు నిధులు మంజూరు చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా గీత కులాలకు 10% మద్యం దుకాణాల్లో వాటా ఇచ్చారు. ప్రతి నియోజకవర్గంలో 4 జనరిక్ మెడికల్ షాపులు ఏర్పాటు చేసి, వాటికి 50% సబ్సిడీతో తోడ్పాటు అంది స్తున్నారు. 80 వేల మంది మహిళలకు శిక్షణ ఇచ్చి కుట్టుమిషన్లు ఇవ్వాలని, గొర్రెలు, పాడి గేదెలు, పశువులకు రుణాలు ఇవ్వాలని ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ముఖ్యంగా ఆదరణ 3.0 పథకానికి ఈ ఏడాది రూ.1,000 కోట్లు కేటాయించడం ద్వారా బీసీల అభివృద్ధి..వారి భవిష్యత్‌కు బాటలు వేసేలా అడుగులు వేశారు.

- సాయికల్యాణ్,
అనలిస్ట్


## బీసీలను తొక్కేసిన జగన్

రూ.75 వేల కోట్ల బీసీ సబ్‌ప్లాన్ నిధులను దారి మళ్లించిన ద్రోహి జగన్ రెడ్డి. స్థానిక సంస్థల్లో ఎన్టీఆర్, చంద్రబాబు ఇచ్చిన రిజర్వేషన్లను 34 శాతంనుంచి 24 శాతానికి కుదించిందీ జగనే. బీసీలనుంచి 8వేల ఎకరాల అసైన్డ్ భూములను లాక్కున్నదీ జగనే. విదేశీ విద్య, స్టడీ సర్కిల్స్, స్కిల్ డెవలప్‌మెంట్, విద్యా పథకాలు, ఆదరణలాంటి 30 బీసీ పథకాలు రద్దు చేసిన ఘనుడు. జగన్ హయాంలోనే 26మంది బీసీల హత్య, 750 మందిపై తప్పుడు కేసులు, 2500 మందిపై దాడులకు పాల్పడ్డారు. 56 కార్పొరేషన్లు పెట్టినా రూపాయి కూడా ఖర్చు చేయకుండా కార్పొరేషన్లను ఉత్సవ విగ్రహాలు చేశారు. 13 బీసీ భవనాలు, 1187 కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలు నిలిపివేశారు. బీసీ పారిశ్రామికవేత్త జింకా వెంకటనరసయ్యను హత్య చేసి ఆయన బైరైటీస్ గనిని దురాక్రమణ చేసిన తర్వాతే వైఎస్ కుటుంబం వైభోగం మొదలైంది.

జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక పారిశ్రామిక రాయితీలు ఎగ్గొట్టి బీసీ పారిశ్రామికవేత్తలను అణగదొక్కాడు. చేతివృత్తుల వారికి 90శాతం సబ్సిడీతో పనిముట్లు అందించే ఆదరణ పథకాన్ని దూరం చేశాడు. అంతేకాకుండా వెయ్యికి పైగా రాష్ట్ర నామినేటెడ్ పదవుల్లో ఒక్క శాతం కూడా బీసీలకు ఇవ్వని జగన్.. బీసీలను ఉద్ధరించినట్టు చెప్పుకోవడం సిగ్గుచేటు. బీసీ సామాజిక వర్గాల్లోని 2.41 కోట్లమంది ఎదుగుదలపై ఉక్కుపాదం మోపిన రాక్షస పాలకుడు వైఎస్ జగన్.







సనాతన సేద్యానికి సాంకేతికతను జోడిస్తే.. అద్భుతాలు సృష్టించొచ్చన్నది చంద్రబాబు నమ్మిన సిద్ధాంతం. అందుకే -సంప్రదాయ సేద్యంలోని సెంటిమెంట్ దెబ్బతినకుండా... అవసరానుగుణంగా సాంకేతికతను అనుసంధానిస్తూ -రాష్ట్ర సేద్యపురంగాన్ని కొత్తపుంతలు తొక్కిస్తున్నారు. సాగుమీద ఆశ, నమ్మకం కోల్పోయిన రైతాంగంలో -సరికొత్త విధానాలతో ఉత్సాహాన్ని వెల్లివెత్తుస్తోన్న చంద్రన్న.. రైతును రాజుగా చూడాలన్న సంకల్పంతో ముందుకెళ్తున్నారు. 'విజనరీ' విధానాలు సాగు భవిష్యత్‌ను ఉజ్వలం చేస్తున్నాయి. అటు రైతు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే.. మరోవైపు రైతుపై భారాన్ని తగ్గించే రాయితీలతో.. ధాన్యాగారమైన ఆంధ్రకు పూర్వ వైభవాన్ని తెస్తున్నారు. డ్రిప్ ఇరిగేషన్, అన్నదాత సుఖీభవ, మత్స్యకార భరోసా, యాంత్రీకరణ, ప్రకృతి సేద్యంవంటి సంస్కరణలు -రైతులో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నాయి. కూటమి సారథ్యంలో పైరుపచ్చని విధానాలు -రాష్ట్రాన్ని సస్యశ్యామలాంధ్ర స్థాయికి తీసుకెళ్తున్నాయి!

# రైతే.. రాజవుతున్నాడు!

## రైతున్న సంతోషమే దేశ సుభిక్షమంటున్న చంద్రన్న

రాష్ట్రంలో వ్యవసాయ రంగం అభివృద్ధికి, రైతుల సంక్షేమానికి నారా చంద్రబాబు నాయుడు చేసిన కృషి అసమానమైనది. "రైతే రాజు, రైతు సంతోషంగా ఉంటే దేశం సుభిక్షంగా ఉంటుంది" అనే ఆయన మాటలు కేవలం నినాదం మాత్రమే కాదు. ఆయన విధానాలు, కార్యక్రమాల ద్వారా రైతుల జీవనోపాధికి బలమైన పునాది వేశారు. ఆధునిక సాంకేతికతను వ్యవసాయంతో అనుసంధానించి, సస్యశ్యామలమైన ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దడంలో చంద్రబాబు దూరదృష్టి అనన్య సామాన్యం. ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించడం, సబ్సిడీల ద్వారా రైతులకు ఆర్థిక భరోసా కల్పించడంవంటి చర్యలతో ఆయన అన్నదాతలకు వెన్నుదన్నుగా నిలిచారు. చంద్రబాబు నాయకత్వంలో రైతులకు అనేక సంక్షేమ పథకాలు అందుబాటులోకి వచ్చాయి. చంద్రబాబు అమలు చేసిన ఆధునిక సేద్యపు విధానాలు రైతుల ఆత్మవిశ్వాసాన్ని పెంచడమే కాదు, వ్యవసాయరంగాన్ని సుస్థిరంగా, లాభదాయకంగా మార్చాయి.

రైతుల సంక్షేమం కోసం చంద్రబాబు చేపట్టిన కార్యక్రమాలు ఆంధ్రప్రదేశ్‌ను వ్యవసాయరంగంలో అగ్రగామిగా నిలబెట్టాయి. ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం, రసాయన వ్యవసాయానికి ప్రత్యామ్నాయంగా ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తిని పెంచడంవంటి వాటితో రైతుల జీవన విధానాన్ని ఉన్నతీకరించారు. "అన్నదాత సుఖీభవ" అనే సూక్తిని సాకారం చేస్తూ, చంద్రబాబు రైతులకు నిజమైన ఆసరాగా నిలిచారు. ఆయన నాయకత్వంలో వ్యవసాయరంగం మరింత బలపడి,



రైతులు సంపన్నులై, దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్థంభంగా మారుతారనడంలో సందేహం లేదు.

> జగన్‌రెడ్డి పాలనలో ధాన్యం కొనుగోళ్లలో అవకతవకలు రైతులను అప్పుల ఊబిలోకి నెట్టాయి. దాదాపు 84,724 మంది రైతులకు రూ.1,674 కోట్ల బకాయిలు చెల్లించకుండా, ఫేక్ అకౌంట్లతో రూ.52,580 కోట్ల నష్టం కలిగించాడు. కానీ, చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులను అధిగమించి, నెల రోజుల్లోనే రూ.1,674 కోట్ల ధాన్యం బకాయిలను చెల్లించింది. 5.34 లక్షల మంది రైతులనుంచి 33 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి, రూ.7,739 కోట్లను 24 గంటల్లో రైతుల ఖాతాల్లో జమ చేసింది.

### వ్యవసాయరంగానికి బంగారు భవిష్యత్తు

వ్యవసాయరంగంలో చంద్రబాబు నాయుడు విజనరీ నాయకత్వం రైతుల జీవనోపాధిని బలోపేతం చేసి, రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపింది. 2014-19 మధ్య ఆయన హయాంలో డ్రిప్ ఇరిగేషన్‌లో దేశంలోనే మొదటిస్థానం, 16.6శాతం వ్యవసాయ వృద్ధి రేటు, 9 లక్షలమంది కౌలు రైతులకు సహాయం, యాంత్రీకరణ, ప్రకృతి సేద్యంవంటి సంస్కరణలు రైతులకు ఆర్థిక భద్రతను, గౌరవాన్ని అందించాయి. చంద్రబాబు సాంకేతికత, సేద్యాన్ని అనుసంధానించిన తీరు వ్యవసాయ రంగానికి బంగారు భవిష్యత్తును అందించింది.

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రైతు బతుకు బీడుగా మారింది. జగన్‌రెడ్డి ప్రభుత్వం రైతులపట్ల కక్షపూరిత వైఖరితో వ్యవహరించి, వ్యవసాయరంగాన్ని సంక్షోభంలోకి నెట్టింది. అయితే, "చీకటి తర్వాతే వెలుగు" అన్నట్టు, చంద్రబాబు నాయుడు నేతృత్వం లోని కూటమి ప్రభుత్వం రైతులకు దన్నుగా నిలిచి, వ్యవసాయరంగానికి పునర్జన్మనిచ్చింది. చంద్రబాబు విజనరీ ఆలోచనలు, సంస్కరణలు రైతుల జీవనోపాధిని బలోపేతం చేస్తుండగా, జగన్‌రెడ్డి నిర్లక్ష్యం, అవకతవకలు రైతును నట్టేట ముంచాయి.

### డ్రిప్ ఇరిగేషన్ పథకం పునరుద్ధరణ

చంద్రబాబు హయాంలో (2014-19) డ్రిప్ ఇరిగేషన్ ద్వారా ఆంధ్రప్రదేశ్ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. కానీ జగన్ రెడ్డి ఈ పథకాన్ని 2020నాటికి నిలిపివేసి, రూ.400 కోట్ల బిల్లులను పెండింగ్‌లో ఉంచాడు. ఎస్సీ,ఎస్టీ,సన్నకారు రైతులను నష్టపరిచాడు. 'ఫర్ డ్రాప్- మోర్ క్రాప్' పథకాన్ని ప్రోత్సహిస్తుండగా, జగన్‌రెడ్డి నిర్లక్ష్యంవల్ల ఉద్యానవన రైతులు ఆర్థికంగా కుంగిపోయారు. చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఈ పథకాన్ని పునరుద్ధరించి, ఎస్సీ, ఎస్టీ రైతులకు 100శాతం రాయితీపై డ్రిప్, స్ప్రింక్లర్ పరికరాలు అందిస్తోంది. రాష్ట్రీయ కృషి వికాస యోజన కింద రైతులకు ఆర్థిక, సాంకేతిక బలాన్ని అందిస్తున్నది ప్రభుత్వం.

### ధాన్యం కొనుగోలులో వాట్సాప్ సేవలు

జగన్‌రెడ్డి పాలనలో ధాన్యం కొనుగోళ్లలో అవకతవకలు రైతులను అప్పుల ఊబిలోకి నెట్టాయి. దాదాపు 84,724 మంది రైతులకు రూ.1,674 కోట్ల బకాయిలు చెల్లించకుండా, ఫేక్ అకౌంట్లతో రూ.52,580 కోట్ల నష్టం కలిగించాడు. కానీ, చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులను అధిగమించి, నెల రోజుల్లోనే రూ.1,674 కోట్ల ధాన్యం బకాయిలను చెల్లించింది. 5.34 లక్షల మంది రైతులనుంచి 33 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి, రూ.7,739 కోట్లను 24 గంటల్లో రైతుల ఖాతాల్లో జమ చేసింది. ధాన్యం అమ్మే రైతులకు 73373-59375 నంబర్‌కు వాట్సాప్ సందేశం పంపితే, ఏఐ ద్వారా మార్గదర్శకం అందేలా చర్యలు తీసుకున్నారు. చంద్రబాబు పారదర్శక విధానాలు రైతులకు ఆర్థిక భద్రతను అందిస్తున్నాయి.

### కౌలు రైతులకు ఊపిరి

కౌలు రైతుల విషయంలో చంద్రబాబు 9 లక్షల మందికి సహాయం అందించగా, జగన్‌రెడ్డి ఈ సంఖ్యను 3 లక్షలకు కుదించి, రూ.2,000 కోట్ల రుణాలను నిలిపివేసి, రైతుల ఆత్మహత్యల సంఖ్యను పెంచాడు. చంద్రబాబు నాయుడు కౌలు రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చారు. రూ.3,826 కోట్ల పంట రుణాలను మంజూరు చేసి, లక్షలాది రైతులకు లబ్ధి చేకూర్చారు. రాబోయే ఐదేళ్లలో ప్రకృతి సేద్యాన్ని విస్తరించి, రైతుల సంఖ్యను 10.68 లక్షల నుంచి 50 లక్షలకు పెంచేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. చంద్రబాబు నాయుడు విజన్ కౌలు రైతుల జీవనోపాధిని ఊపిరిపోస్తుంది.

### అన్నదాత సుఖీభవతో రైతులకు ఆర్థిక భద్రత

జగన్‌రెడ్డి వైఎస్సార్ రైతు భరోసా పేరుతో రూ.12,500 ఇస్తానని మోసం చేసి, రూ.7,500 మాత్రమే ఇచ్చి, రైతులను ఐదేళ్లలో రూ.30,000 నష్టపరిచాడు. చంద్రబాబు మాత్రం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు రూ.20,000 అందిస్తున్నారు. రాష్ట్రం రూ.14,000, కేంద్రం రూ.6,000 కలిపి, 50 లక్షలమంది రైతులకు ఈ పథకాన్ని మే 2025నుంచి అమలు చేయనున్నారు. రూ.9,400 కోట్లతో రైతుల ఆర్థిక భద్రతను బలోపేతం చేస్తున్నారు.

### మత్స్యకార భరోసా

సీఎం చంద్రబాబు మత్స్యకారుల సంక్షేమానికి రూ.246 కోట్లతో మత్స్యకార భరోసా పథకాన్ని ప్రకటించారు. 1,22,968 కుటుంబాలకు ఈ పథకం లబ్ధి చేకూరుస్తుంది. జగన్‌రెడ్డి హయాంలో వేట నిషేధ భృతి రూ.10,000 మాత్రమే అందగా, చంద్రబాబు దాన్ని రూ.20,000కు పెంచారు. 26 ఏప్రిల్ 2025 నుంచి ఈపథకం అమలవుతుంది. చంద్రబాబు విధానాలు సముద్ర తీరజీవనోపాధిని బలపరుస్తున్నాయి. చంద్రబాబు హయాంలో ఆక్వాకు యూనిట్ రూ.2కే అందించారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం 9 గంటల ఉచిత విద్యుత్, ఆక్వా రైతులకు రాయితీ విద్యుత్ కోసం రూ.12,773.25 కోట్లు కేటాయిస్తోంది.

### ప్రకృతి సేద్యంలో విప్లవాత్మక మార్పులు

వైసీపీ హయాంలో వ్యవసాయ యాంత్రీకరణకు ఒక్క పైసా ఖర్చు చేయలేదు. జగన్‌రెడ్డి రైతులకు కనీసం ఆధునిక సామాగ్రి కూడా అందించలేదు. చంద్రబాబు నాయుడు యాంత్రీకరణకు రూ.78 కోట్లు, డ్రోన్ వ్యవసాయానికి రూ.80 కోట్లు కేటాయించారు. 2025లో రూ.140 కోట్లతో యాంత్రీకరణను విస్తరిస్తున్నారు. 4.5 లక్షల హెక్టార్లలో భూసార పరీక్షలు చేసి, 100శాతం సబ్సిడీతో న్యూట్రియన్స్ అందించారు. 2025లో 6 లక్షల హెక్టార్లలో పరీక్షలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రకృతి సేద్యాన్ని 6.5 లక్షల హెక్టార్లలో అమలు చేస్తూ, సర్టిఫికేట్లు, ట్రేసబిలిటీతో నాణ్యతను నిర్ధారిస్తున్నారు.


2014-19 చంద్రబాబు హయాంలో వ్యవసాయం 16.6శాతం వృద్ధి రేటు సాధించగా, జగన్‌రెడ్డి దాన్ని 10.22శాతానికి కూలదోశాడు. కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు నాయకత్వంతో 2024-25లో ఇది 22.86శాతానికి చేరింది. రైతుల భవిష్యత్తును బంగారంగా మారుస్తోంది.

### చంద్రబాబు విజన్‌తో వ్యవసాయరంగ విజయం

చంద్రబాబు నాయుడు విజనరీ నాయకత్వం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయరంగాన్ని బంగారు భవిష్యత్తు వైపు నడిపిస్తోంది. డ్రిప్ ఇరిగేషన్, అన్నదాత సుఖీభవ, మత్స్యకార భరోసా, యాంత్రీకరణ, ప్రకృతి సేద్యంవంటి సంస్కరణలతో రైతుల జీవనోపాధిని బలోపేతం చేస్తున్నారు. డ్రిప్ ఇరిగేషన్ నిలిచిపోయింది, ధాన్యం బకాయిలు చెల్లించలేదు, కౌలు రైతులు నిరాదరణకు గురయ్యారు. రైతుల మెడకు విద్యుత్ ఉరి బిగించారు. చంద్రబాబు విధానాలు రైతులకు ఆశాకిరణంగా నిలిస్తే, జగన్‌రెడ్డి మాటలు రైతును దగా చేశాయి. రైతును రాజుగా చూడాలన్న సంకల్పంతో చంద్రబాబు అనుసరిస్తున్న విధానాలు -సేద్యాన్ని అగ్రస్థానానికి చేరుస్తోంది.

- తోట నిర్మలా జ్యోతి, అనలిస్ట్





అన్నదాతల జీవనాడిగా పిలుచుకునే బృహత్తర ప్రాజెక్టు పోలవరం. రాష్ట్ర సౌభాగ్యానికి కీలకమైన బహుళార్థసాధక నీటిపారుదల పథకం. ఈ ప్రాజెక్టు సాధకుడైన చంద్రబాబు అపర భగీరథుడే. చంద్రబాబు పాలనలోనే ప్రాజెక్ట్ పనులు పరుగులు పెట్టాయి. విభజితాంధ్ర ప్రగతి మార్గదర్శిగా గద్దెనెక్కిన చంద్రబాబు -ఐదేళ్ల పాలనాకాలంలో 72శాతం ప్రాజెక్టును పూర్తి చేశారు. ఆంధ్ర రాష్ట్రం చేసుకున్న ఏపాప ఫలమో.. తదుపరి గద్దెనెక్కిన వైసీపీ పాలకుడు -జీవనాడిలాంటి ప్రాజెక్టును విధ్వంసానికి గురి చేశారు. ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసి గోదారి పాల్జేశాడు. ఐదేళ్లపాటు విధ్వంస పాలన రుచిచూసిన ఆంధ్ర ప్రజలు.. తిరిగి చంద్రన్నను నెత్తికెత్తుకున్నారు. అధ్వాన్నస్థితికి చేరిన రాష్ట్రాన్ని అగ్రస్థానానికి తెస్తానని మాటిచ్చిన చంద్రబాబు -పాలనను ఆ దిశగానే పరిగెత్తిస్తున్నారు. అందుకు -పోలవరం ప్రగతి పెద్ద ఉదాహరణ. కేవలం ఆరునెలల కాలంలో మరో ఆరుశాతం పనులు పూర్తి చేసిన చంద్రబాబు -వచ్చే పుష్కరాల నాటికి ఆంధ్రుల జీవనాడికి ఆవిష్కరించి చూపుతానని మాటిచ్చారు. పోలవరం పనులు ఇప్పుడు -మళ్లీ పరుగందుకున్నాయి, ప్రగతి కాముకుడు చంద్రబాబు సారథ్యంలో!

# ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం

## పుష్కరాలకు ముందే పోలవరాన్ని ఆవిష్కరించనున్న చంద్రబాబు

అన్నదాతల జీవనాడిగా పిలుచుకునే బృహత్తర ప్రాజెక్టు పోలవరం. రాష్ట్ర సౌభాగ్యానికి కీలకమైన బహుళార్థసాధక నీటిపారుదల పథకం. ఈ ప్రాజెక్టు సాధకుడైన చంద్రబాబు అపర భగీరథుడే. చంద్రబాబు పాలనలోనే ప్రాజెక్ట్ పనులు పరుగులు పెట్టాయి. విభజితాంధ్ర ప్రగతి మార్గదర్శిగా గద్దెనెక్కిన చంద్రబాబు -ఐదేళ్ల పాలనాకాలంలో 72శాతం ప్రాజెక్టును పూర్తి చేశారు. ఆంధ్ర రాష్ట్రం చేసుకున్న ఏపాప ఫలమో.. తదుపరి గద్దెనెక్కిన వైసీపీ పాలకుడు -జీవనాడిలాంటి ప్రాజెక్టును విధ్వంసానికి గురి చేశారు. ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసి గోదారి పాల్జేశాడు. ఐదేళ్లపాటు విధ్వంస పాలన రుచిచూసిన ఆంధ్ర ప్రజలు.. తిరిగి చంద్రన్నను నెత్తికెత్తుకున్నారు. అధ్వాన్నస్థితికి చేరిన రాష్ట్రాన్ని అగ్రస్థానానికి తెస్తానని మాటిచ్చిన చంద్రబాబు -పాలనను ఆ దిశగానే పరిగెత్తిస్తున్నారు. అందుకు -పోలవరం ప్రగతి పెద్ద ఉదాహరణ. కేవలం ఆరునెలల కాలంలో మరో ఆరుశాతం పనులు పూర్తి చేసిన చంద్రబాబు -వచ్చే పుష్కరాల నాటికి ఆంధ్రుల జీవనాడికి ఆవిష్కరించి చూపుతానని మాటిచ్చారు. పోలవరం పనులు ఇప్పుడు -మళ్లీ పరుగందుకున్నాయి, ప్రగతి కాముకుడు చంద్రబాబు సారథ్యంలో!

2014, 2019 మధ్య కాలంలో సోమవరం పోలవరంగా చేసుకొని 23సార్లు ప్రాజక్ట్‌ను సందర్శించారు. 90సార్లు వర్చువల్‌గా ప్రాజెక్ట్ పనులపై సమీక్ష నిర్వహించారు. దాదాపు 72 శాతం పనులు పూర్తి చేశారు. చంద్రబాబు కేంద్రంతో నిరంతరం సంప్రదింపులు జరిపి 2015లో రూ.15,000 కోట్లకు పైగా నిధులను సమకూర్చారు. రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న హామీలను గుర్తు చేస్తూ, కేంద్రం నుంచి నిధుల విడుదలకు ఒత్తిడి తెచ్చారు. ఏడు ముంపు మండలాలు విలీనం చేయడంలో తీవ్రంగా కృషి చేశారు. పోలవరం పనులు 2020 నాటికి పూర్తి కావాలనే లక్ష్యంతో పనులు చేపట్టారు. అయితే 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి పోలవరం ప్రాజెక్ట్‌నే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా సాగునీటి రంగాన్నే నాశనం చేశాడు. చిన్న చిన్న పనులకు కూడా నిధులు కేటాయించలేదు. ప్రాజెక్ట్ గేట్లు, ప్రాజెక్టులు కొట్టుకుపోయినా మొద్దునిద్రలో ఉన్నాడు. ఐదేళ్ల జగన్‌రెడ్డి పాలనలో నీటిపారుదల రంగానికి చేసింది శూన్యం.

### 2019 -2024 రాష్ట్రంలో అంధకారం

అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి రాష్ట్రంలో చేయని అరాచకాలు లేవు. దాదాపు రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను ఐదేళ్ల పాటు సర్వనాశనం చేశాడు. ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో కేవలం 3.64 శాతం పనులు జరిగాయి. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కాంట్రాక్టరును మార్చి తప్పు చేస్తే జగన్ కూడా కాంట్రాక్టరును మార్చ వద్దని పీపీఏ లేఖ రాసినా మార్చి పెద్ద తప్పు చేశాడు. నీతి ఆయోగ్ నియమించిన ఐఐటీ హైదరాబాద్ కూడా జగన్ తప్పిదం వల్లే డయాఫ్రం వాల్ దెబ్బతిందని స్పష్టం చేసింది. జగన్ అసమర్థత కారణంగా గైడ్‌బండ్ కుంగిపోయింది. రూ.80 కోట్లతో నిర్మించిన ఈ గైడ్‌బండ్ నిరుపయోగంగా మారింది. 45.72 మీటర్ల కాంటూరును 41.15 మీటర్ల శాతానికి తగ్గించి బహుళార్థక సాధక ప్రాజెక్టును ఎత్తిపోతల పథకంలా మార్చేందుకు కుట్ర పన్నాడు. చంద్రబాబు 2014లో ముంపునకు గురయ్యే ఏడు మండలాలను కలిపాకే సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. అదే జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే పోలవరం ప్రాజెక్టు రాష్ట్ర ప్రభుత్వం కట్టాల్సిన అవసరం లేదని చేతులు దులుపుకున్నారు. ప్రాజెక్టుకు కేంద్రం ఇచ్చిన రూ.3,385 కోట్లనూ జగన్ దారి మళ్లించారు. నిర్వాసితులకు ఇస్తానన్న పరిహారం ఎకరాకు రూ.15 లక్షలు, అదనంగా చెల్లిస్తానన్న రూ.5 లక్షలు కూడా చెల్లించలేదు. రివర్స్ టెండర్ విధానంలో రూ.600 కోట్లకు పైగా ఆదా చేశామన్న జగన్... ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసి రూ.25 వేల కోట్ల మేర నష్టాన్ని తీసుకొచ్చారు. నదుల అనుసంధానానికి పోలవరం కీలకమైనది. అలాంటి ప్రాజెక్టుకు జగన్ గుదిబండలా మారారు. పోలవరం ప్రాజెక్టు విషయంలో జగన్ రెడ్డి క్షమించరాని నేరం చేశాడు. పోలవరం నిర్మాణంలో జాప్యం కారణంగా రైతులకు రూ.45,000 కోట్ల మేర పంట నష్టం వాటిల్లింది. సవరించిన రూ.55,548 కోట్ల అంచనా వ్యయం మరో 33 శాతం పెరిగింది.

### జగన్ హయాంలో ఐదేళ్ల విరామం..


### చంద్రన్న వచ్చాక ఐదు రోజుల్లో సమీక్ష


2024లో టీడీపీ కూటమి అధికారంలోకి రాగానే, చంద్రబాబు మళ్లీ పోలవరంపై తన దృష్టిని కేంద్రీకరించారు. ఐదేళ్ల విరామం తర్వాత, ఆయన ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఐదో రోజే ప్రాజెక్టు పనులను పరిశీలించారు. యుద్ధప్రాతిపదికన డయాఫ్రం వాల్ నిర్మాణాన్ని ప్రారంభించాలని ఆదేశించారు. రూ.990 కోట్ల వ్యయంతో 1.396 కిలోమీటర్ల పొడవైన కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణం 2025 జనవరిలో ప్రారంభమైంది. గైడ్ వాల్ కాంక్రీట్ పనులు 2024 నవంబర్లో మొదలయ్యాయి. ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్ల నిర్మాణం వేగవంతమైంది. సీపేజీ నివారణకు బట్రెస్ డ్యామ్ నిర్మాణానికి కేంద్ర జలసంఘం 2025 ఏప్రిల్లో ఆమోదం తెలిపింది. ఐదేళ్ల విరామం తర్వాత, ఎడమ కాలువ పనులు 2025లో ముమ్మరంగా ప్రారంభమయ్యాయి. సుమారు రూ.1000 కోట్లతో 8 దశలో గుత్తేదారులకు పనులు అప్పగించారు. చంద్రబాబు కేంద్రంతో సమన్వయం ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.12,157 కోట్ల అడ్వాన్స్ నిధులను సమకూర్చారు. 2025 మార్చి నాటికి రూ.5,512 కోట్లు విడుదలయ్యాయి. ఇది ఒక ఆర్థిక సంవత్సరంలో అత్యధికం. రూ.30,436.95 కోట్లతో కొత్త డీపీఆర్‌కు కేంద్రం ఆమోదం తెలిపింది. రూ.6,270 కోట్లతో నిర్వాసితులకు నరావాస ప్యాకేజీలు విడుదల చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. 2025 జనవరిలో రూ.1,000 కోట్లు నేరుగా నిర్వాసితుల ఖాతాల్లో జమ చేశారు. డిసెంబర్ 16న ఒకసారి, 2025 మార్చి 27 మరోసారి పోలవరం ప్రాజెక్టును సందర్శించి, నిర్వాసితులతో సమావేశమై, పనుల పురోగతిని సమీక్షించారు. ఆయన 2027 గోదావరి పుష్కరాలకు ముందు ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

ప్రస్తుతం పోలవరం ప్రాజెక్టు పనులు వేగంగా సాగుతున్నాయి. చంద్రబాబు నాయకత్వంలో 2027 జూన్ నాటికి మొదటి దశ పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. ప్రాజెక్టు పూర్తయితే 2.91 లక్షల హెక్టార్లలో పంట సాగు, 540 గ్రామాలకు తాగునీరు, 28.5 లక్షల మందికి ప్రయోజనం చేకూరుతుంది. చంద్రబాబు దృష్టిలో పోలవరం కేవలం ఒక నిర్మాణం కాదు, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును మలిచే జీవనాడి అని ఆయన సమీక్షల్లో స్పష్టంగా చెప్పారు. ప్రాజెక్టు పూర్తయితే 194 టీఎంసీల నీటిని నిల్వ చేయవచ్చు. రాష్ట్రాన్ని కరువురహితంగా మార్చవచ్చు. పోలవరం ప్రాజెక్టు చంద్రబాబు నాయుడు దీర్ఘకాల దృష్టి, నిబద్ధతకు నిదర్శనంగా చెప్పొచ్చు. 2014-2019లో 72 శాతం పనులు పూర్తికి చర్యలు తీసుకున్న ఆయన, 2024లో మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదో రోజే పనులను పునఃప్రారంభించి, యుద్ధప్రాతిపదికన పురోగతిలో నడిపిస్తున్నారు. నిధుల సమీకరణ, నిర్వాసితుల సంక్షేమం, సాంకేతిక సవాళ్ల పరిష్కారం ద్వారా పోలవరాన్ని 2027 నాటికి జాతికి అంకితం చేసే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. ఈ ప్రాజెక్టు కేవలం ఒక నిర్మాణం కాదు, ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆశలు, ఆకాంక్షల ప్రతీకగా చంద్రబాబు అనేక సార్లు పేర్కొన్నారు. చంద్రబాబు నాయకత్వంలో పోలవరం ఒక స్వప్నం నుంచి వాస్తవంగా మారుతోంది. రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసే దిశలో ఒక భగీరథ యత్నంగా నిలుస్తోంది.

- ప్రవీణ్ బోయ, అనలిస్ట్

ప్రస్తుతం పోలవరం ప్రాజెక్టు పనులు వేగంగా సాగుతున్నాయి. చంద్రబాబు నాయకత్వంలో 2027 జూన్ నాటికి మొదటి దశ పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. ప్రాజెక్టు పూర్తయితే 2.91 లక్షల హెక్టార్లలో పంట సాగు, 540 గ్రామాలకు తాగునీరు, 28.5 లక్షల మందికి ప్రయోజనం చేకూరుతుంది. చంద్రబాబు దృష్టిలో పోలవరం కేవలం ఒక నిర్మాణం కాదు, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును మలిచే జీవనాడి అని ఆయన సమీక్షల్లో స్పష్టంగా చెప్పారు. ప్రాజెక్టు పూర్తయితే 194 టీఎంసీల నీటిని నిల్వ చేయవచ్చు.





చైతన్య రథం
ప్రత్యేక సంచిక
ఆదివారం 20 ఏప్రిల్ 2025





పితృస్వామ్య భావజాలం, మూఢ నమ్మకాలు, కుల, మత చాందసవాదాలను దాటుకుని దేశంలో, రాష్ట్రంలో మహిళలు విద్య, వైద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ, ఆర్థిక, కళా, సాంస్కృతిక రంగాల్లో తమకంటూ ప్రత్యేక గుర్తింపు సాధించుకుంటున్నారు. కుటుంబ కూపస్థ వ్యవస్థలో కూరుకుపోయి, అనాదిగా అణచివేతకు గురైన మహిళా లోకానికి కావాల్సింది తగిన ప్రోత్సాహం, భరోసా. స్వతంత్ర భారతావనిలో మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం, ఆస్తి హక్కువంటి ప్రాథమిక హక్కులు కల్పించేలా తెలుగుదేశం పార్టీ ఆదినుంచీ తోడ్పాటు అందిస్తూనే ఉంది.

# మహిళా సాధికారతకు చిరునామా చంద్రన్న పాలన

ఆడపిల్లలకు ఆస్తిలో సమాన హక్కులు కల్పిస్తూ తెలుగుదేశం వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ మహిళా సాధికారతకు నాంది పలికారు. అలాగే ఎన్టీఆర్ తొలిసారిగా మహిళలకు 33 అసెంబ్లీ సీట్లు, 5 మంత్రి పదవులు ఇచ్చి రాజకీయాలలో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచితే... దీనికి కొనసాగింపుగా నారా చంద్రబాబు నాయుడు శాసన సభకు దళిత మహిళను తొలి మహిళా స్పీకరుగా నియమించి చరిత్ర సృష్టించారు. నేడు స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించి మహిళలను రాజకీయాలలో సైతం సగ భాగం చేశారు. ఎన్టీఆర్ మహిళా విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పితే... తొలిసారిగా మహిళల కోసం ఏకంగా 'రాష్ట్ర మహిళా కమిషన్'ను ఏర్పాటు చేసిన ఘనత చంద్రబాబుదే. వందా, రెండు వందల కోసం భర్త వైపుచూసే స్థాయినుంచి అంతర్జాతీయ యవనికపై తలెత్తుకుని ప్రసంగాలిచ్చే స్థాయికి మహిళలను నిలబెట్టింది చంద్రబాబు సంస్కరణలే. ఇళ్లలో ఉండే మహిళల్ని రోడ్డెక్కిస్తారా అంటూ ఎన్ని విమర్శలు వెల్లువెత్తినా, ఎంతమంది చాందసవాదులు వ్యతిరేకించినా.. మహిళలు తమ కాళ్లపై తాము నిలబడినపుడే అసలైన స్వాతంత్ర్యమని పిలుపునిచ్చారు. కుటుంబం బాగుండాలంటే ఆ ఇంట్లోని స్త్రీ ఆర్థికంగా, రాజకీయంగా, విద్యాపరంగా పురోగతి చెందాల్సిందేనన్నారు.

## డ్వాక్రా సంఘాలతో ఆర్థిక పరిపుష్టి

మహిళలు ఆర్థిక స్వాతంత్ర్యం సాధించేలా డ్వాక్రా సంఘాలను ప్రోత్సహించారు చంద్రబాబు నాయుడు. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మహిళా సాధికారతతో ఇంటింటినీ, గ్రామగ్రామాన్నీ ఆర్థికంగా పరిపుష్టం చేసేందుకు ఆయన ఏర్పాటు చేయించిన 'డ్వాక్రా' సంఘాలు తెలుగునాట ఊరూరా ఓ విప్లవాన్ని తీసుకువచ్చాయి. పొదుపు ఉద్యమంలో మహిళలను ప్రధాన భాగస్వాములుగా తీర్చిదిద్ది నాడు 4.73 లక్షల స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేయించారు. ఈ గ్రూపుల్లో ఆనాడే 65.11 లక్షల మంది సభ్యులు ఉండేవారు. ఇది దేశవ్యాప్తంగా ఉన్న సభ్యుల్లో సగానికి సమానం. అంటే డ్వాక్రా సంఘాలు ఏ స్థాయిలో విజయవంతం అయ్యాయో చూడండి. వీరి కోసం మండల స్థాయిలో 350 మహిళా బ్యాంకులు పని చేసేవి.

పాతికేళ్ల క్రితం ప్రయోగాత్మకంగా ప్రారంభించబడిన డ్వాక్రా స్వయం సహాయక సంఘాలు ప్రస్తుతం రాష్ట్రంలో, దేశంలో మహోన్నతమైన ఆర్థిక, మానవ శక్తిగా మారింది. డ్వాక్రాలో కోటి మందికి పైగా సభ్యత్వంతో బలమైన ఆర్థిక వ్యవస్థకు పునాదులేసింది సీఎం చంద్రబాబు అనేది నిర్వివాదాంశం. మహిళల ఆర్థిక స్వాతంత్ర్యం, స్వావలంబన కోసం నెలకొల్పిన డ్వాక్రా సంఘాలు రెండున్నర దశాబ్దాలుగా లక్షల కుటుంబాలకు అండగా నిలిచాయి.

> 'లింగ వివక్షలేని సామాజిక న్యాయం' నినాదంతో 1997ను 'మహిళాభివృద్ధి ప్రత్యేక సంవత్సరం'గా ప్రకటించిన చంద్రబాబు నాయుడు పలు కార్యక్రమాలు చేపట్టారు. ప్రభుత్వ శాఖలన్నింటా అభివృద్ధి కోసం చేసే ఖర్చులో మూడవవంతు మహిళల కోసం ఖర్చు చేయాలన్న నిబంధన పెట్టారంటే మహిళాభ్యుదయం పట్ల చంద్రబాబుకు ఎంతటి నిబద్ధత అర్థం చేసుకోవచ్చు. విద్య, ఉపాధి రంగాలలో మహిళలకు 33.33 శాతం రిజర్వేషన్లు ఇచ్చారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో పనిచేస్తున్న ప్రతి పది మంది మహిళా టీచర్లలో ఆరుగురు చంద్రబాబు హయాంలో ఎంపికైనవారే.

## 1997.. "మహిళాభివృద్ధి ప్రత్యేక సంవత్సరం"

'లింగ వివక్షలేని సామాజిక న్యాయం' నినాదంతో 1997ను 'మహిళాభివృద్ధి ప్రత్యేక సంవత్సరం'గా ప్రకటించిన చంద్రబాబు నాయుడు పలు కార్యక్రమాలు చేపట్టారు. ప్రభుత్వ శాఖలన్నింటా అభివృద్ధి కోసం చేసే ఖర్చులో మూడవవంతు మహిళల కోసం ఖర్చు చేయాలన్న నిబంధన పెట్టారంటే మహిళాభ్యుదయం పట్ల చంద్రబాబుకు ఎంతటి నిబద్ధత అర్థం చేసుకోవచ్చు. విద్య, ఉపాధి రంగాలలో మహిళలకు 33.33 శాతం రిజర్వేషన్లు ఇచ్చారు. అదే సమయంలో డీఎస్సీ వంటి ప్రభుత్వ ఉద్యోగ నియామకాలను చేపట్టడంతో మహిళలకు విరివిగా ఉద్యోగాలు వచ్చాయి. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో పనిచేస్తున్న ప్రతి పది మంది మహిళా టీచర్లలో ఆరుగురు నాడు చంద్రబాబు హయాంలో ఎంపికైనవారే.

'దీపం' పథకాన్ని ప్రవేశ పెట్టి పేదింటి మహిళలకు ఆ రోజుల్లోనే 32,68,675 గ్యాస్ కనెక్షన్లు ఇచ్చారు చంద్రబాబు. నేడు దీపం–2 పథకంతో ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు ఇస్తున్నారు. డ్వాక్రా రుణమాఫీకి హామీ ఇచ్చిన చంద్రబాబు, తాను నవ్యాంధ్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టగానే హామీకి కార్యరూపం ఇచ్చారు. 'చేయూత' పేరుతో రూ.8,604.3 కోట్లతో 86,04,304 మంది మహిళా సభ్యులకు ఒక్కొక్కరికీ రూ.10 వేలు చొప్పున పెట్టుబడి సాయం కింద అందజేశారు. మళ్లీ రెండో విడత కింద 'పసుపు–కుంకుమ' పేరుతో రూ.9,794.20 కోట్లతో 97,94,202 మంది ఆడపడుచులకు మళ్లీ రూ.10 వేలు ఇచ్చారు. ఈ రకంగా ఒక్కో డ్వాక్రా సభ్యురాలికి మొత్తం రూ.20 వేల రూపాయలను అందించి మహిళల జీవితాల్లో ఆర్థిక వెలుగులు నింపారు చంద్రబాబు. ఆంధ్రప్రదేశ్ మహిళ సాధికారత సంస్థ ఏర్పాటు చేసి మహిళల అభివృద్ధికోసం 'స్త్రీనిధి' ఏర్పాటు చేశారు.

## మహిళల ఆరోగ్యానికి రక్షగా..

మాతాశిశు మరణాలను తగ్గించే దిశగా తల్లీబిడ్డల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చారు. 'అన్న అమృతహస్తం' ద్వారా గర్భిణులకు, బాలింతలకు పోషకాహారం అందించారు. గిరిజన ప్రాంతాల్లో పౌష్టికాహార బుట్టలను అందజేశారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రుల్లో స్కానింగ్ పరీక్షలను అందుబాటులోకి తెచ్చారు. 'తల్లీబిడ్డ చల్లగా' పథకంలో నగర ప్రాంతాల్లోని గర్భిణులకు రూ.5,500, గ్రామీణ ప్రాంతాల వారికి రూ.6000 ప్రత్యేకంగా అందించారు. ఏజెన్సీలు, మారుమూల గ్రామాల్లో ఉండే బాలింతలు ప్రసవానంతరం బిడ్డను తీసుకుని ఇళ్లకు వెళ్లాలంటే నానా యాతన పడేవారు. ఈ సమస్యను అధిగమించి వారిని క్షేమంగా ఇళ్లకు చేర్చేందుకు 'తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్' పేరిట వాహనాలను అందుబాటులో ఉంచారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో కాన్పు అనంతరం శిశువుల కోసం రూ.773 విలువైన ఎన్టీఆర్ బేబీ కిట్ అందించారు. మహిళల ఆరోగ్యానికి రక్షగా 35 ఏళ్లు దాటిన మహిళలకు మాస్టర్ హెల్త్ చెకప్ పేరిట 11 రకాల 'ఉచిత వైద్య పరీక్షలు' చేయించారు. 1997లో బాలికాశిశు సంరక్షణ పథకం ద్వారా ఆడపిల్ల పుడితే రూ.5వేలు బ్యాంకు అకౌంట్లో వేసి వారి వృద్ధికి నాంది పలికారు. మహిళల పేరుతో ఆస్తి ఉంటే భరోసాగా ఉంటుందని పేదల కోసం నిర్మించిన లక్షల కొద్దీ ఇళ్లను ఇంటి మహిళల పేరు మీద ఇచ్చారు.

## విద్య, ఉద్యోగాలలో మహిళలకు అండగా..

వివిధ శాఖల్లో పనిచేస్తున్న ప్రభుత్వ మహిళా ఉద్యోగులకు పిల్లల సంరక్షణ సెలవులను 60 రోజులకు పెంచడమే కాకుండా అదనంగా ఐదు రోజుల స్పెషల్ క్యాజువల్ లీవులను ఇచ్చింది చంద్రబాబు ప్రభుత్వ హయాంలోనే. మహిళల్లో విద్యావ్యాప్తికి సరైన రవాణా సౌకర్యం లేని ప్రాంతాలను గుర్తించి 'బడికొస్తా' పథకం ద్వారా చదువుకుంటున్న పేద బాలికలకు 5.63 లక్షల సైకిళ్లు పంపిణీ చేశారు. బాలికలకు 'కిశోరి వికాసం' కార్యక్రమం కింద ప్రత్యేక శిక్షణ ఇప్పించింది చంద్రబాబు ప్రభుత్వమే. సామూహిక సీమంతాలు, అన్న ప్రాసన వంటి కార్యక్రమాలను నిర్వహించి మాతా శిశు సంరక్షణపై అవగాహన కలిగించారు.

సంపద సృష్టిలో మహిళలను భాగస్వాములను చేసేందుకు చంద్రబాబు వారిని వివిధ వృత్తి వ్యాపారాలు, ఉద్యోగాలవైపు ప్రోత్సహించారు. 2,66,231 మంది మహిళలు వివిధ ఉత్పత్తుల తయారీలో భాగస్వాములయ్యారు. వీటిలో ప్రాచుర్యం కలిగిన 2,500 ఉత్పత్తులను ఆన్‌లైన్‌లో పెట్టి అమ్ముకునేందుకు అవకాశం కల్పించించారు. ఉన్నత విద్య, ఐటీలో సైతం గొప్ప అవకాశాలిచ్చారు.

పేద కుటుంబాలలోని ఆడపిల్లల వివాహానికి సాయంగా ఎస్టీలకు 'గిరిపుత్రిక కల్యాణ పథకం' కింద రూ.50వేలు... 'చంద్రన్న పెళ్ళికానుక' కింద ఎస్సీలకు రూ.40వేలు... బీసీలకు రూ.35వేలు... 'దుల్హన్' పథకం కింద ముస్లింలకు రూ.50వేల ఆర్థిక సాయాన్ని అందించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో బోధకుల వేతనాన్ని రూ.7,500 నుంచి రూ.10,500కు, ఆయాల వేతనాన్ని రూ.4,500 నుంచి రూ.6 వేలకు పెంచారు. ఆశా వర్కర్ల వేతనాన్ని రూ.3 వేలకు పెంచారు.

మహిళా సాధికారత కోసం భారతదేశంలోనే మొదటిసారిగా మహిళా పార్లమెంటు సదస్సు నిర్వహించిన ఘనత చంద్రబాబుదే. వంటింటికే పరిమితమైన మహిళలను ప్రగతి బాట పట్టించి.. దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక భాగస్వాములను చేయడమే కాకుండా... మహిళల ఆత్మగౌరవానికి, సంక్షేమానికి కూడా ఎనలేని ప్రాధాన్యత ఇచ్చిన నేత నారా చంద్రబాబు నాయుడు. రానున్న ఏడాదికాలంలో రాష్ట్ర వ్యాప్తంగా డ్వాక్రా, ఎస్‌హెచ్‌జీలకు రూ.65వేల కోట్ల రుణాలు ఇప్పించడం ద్వారా లక్షమంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారుచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పించారు. దార్శనికుడు చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రపంచ స్థాయిలో తెలుగు మహిళ మెరిసి మురవాలని ఆశిద్దాం.

- సౌజన్య, అనలిస్టు



# చంద్రోదయం

20-4-1950






నువ్వే మా ఆనందం
నువ్వే మా అభిమానం
నువ్వే మా ఉత్తేజం
నువ్వే మా ఉద్వేగం
నువ్వే మా ధైర్యం
నిన్ను చూస్తే గౌరవం
నువ్వే మా సంతోషం
నువ్వే మా అనుబంధం
నువ్వే.. మాకున్న గొప్ప ధనం
నువ్వే.. మేం ఎదురుచూసే సాయం
నువ్వే.. మా గమ్యం
నువ్వే.. మా ఉపశమనం
నువ్వే.. మా ఉపదేశం
నువ్వే.. మా నమ్మకానికి ప్రమాణం
నువ్వే.. మా ఉత్ప్రేరకం
నువ్వే మా గుండెల్లో నిండిన తెలుగుతేజం

హార్దిక జన్మదిన శుభాకాంక్షలతో
మీ...
**చైతన్య రథం టీమ్**